ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 210 పేజీలు : 10+4 వెల : 6.50

అభివృద్ధి పథాన దేశ ఆర్థిక వ్యవస్థ: ప్రధాని 5లో

తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగులకు పీఆర్సీ 7లో



సోమవారం ఢిల్లీలో ఎన్టీఆర్ రూ. 100 నాణెం విడుదల చేస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో పురందేశ్వరి, బాలకృష్ణ సహా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు

## నటన, రాజకీయాల్లో శిఖరాగ్రాన ఎన్టీఆర్

**నందమూరి రూ.100 నాణెం ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము**

**చంద్రబాబు, పురందేశ్వరి, బాలకృష్ణ సహా హాజరైన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు.. హాజరు కాని జూ॥ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్**


**విజయవాడ, ఆగస్టు28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లోను, చలనచిత్ర రంగంలోను దివంగత నందమూరి తారక రామారావు గురుతర బాధ్యతను నిర్వహించారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు. నిక్కచ్చితనంతో పదవి బాధ్యతలను నిర్వహించి, పేద, బలహీన వర్గాల సంక్షేమాన్ని కృషి చేసిన ఘనత ఎన్టీఆర్‌ది అన్నారు. జీవితకాలం ప్రజా సంక్షేమానికి కృషి ≫2

## ఇక చూపు.. సూర్యుడివైపు



**భానుడి పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1**

**సెప్టెంబరు 2న 'షార్' నుంచి ప్రయోగం**



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 28 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 సూపర్ సక్సెస్‌తో ప్రపంచ చరిత్ర సృష్టించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఆ వెంటనే సూర్య పరిశోధనల కోసం మరో ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. ఆదిత్య ఎల్1 పేరుతో నిర్మించిన 1500 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాన్ని శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 11.50 గంటలకు ఈ ప్రయోగం జరుగుతుందని ఇస్రో సోమవారం ప్రకటించింది. ఇందుకు సంబంధించి వీక్షకుల గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయోగాన్ని తిలకించడానికి ఆన్‌లైన్ దరఖాస్తులను షార్ అధికారులు ఆహ్వానించారు. జూలై 14న చంద్రయాన్-3 ప్రయోగం చేపట్టిన తర్వాత ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగింది. దీనితో మన అంతరిక్ష పరిశోధన సంస్థకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. చంద్రయాన్-3 ప్రయాణం జరుగుతుండగానే పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగించారు. మళ్లీ ఆ వెంటనే పిఎస్‌ఎల్‌వి సి-57ను ప్రయోగిస్తున్నారు. సూర్యుడిపై పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని ప్రయోగించడం ఇస్రోకి ఇది తొలిసారి. ఇక్కడి నుంచి ప్రయోగించే ఆదిత్య ఎల్1 భూమి నుంచి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో లాగ్రాంజ్ పాయింట్1 (ఎల్1) చుట్టూ ఒక హాలో కక్ష్యలో ఉండి సూర్య పరిశోధనలు చేయాల్సి ఉంది. ఎల్1 పాయింట్ చుట్టూ ఉన్న ఆదిత్య ఎల్1 సూర్యుడిని నిరంతరం పరిశోధిస్తుందని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. ఆ ప్రాంతమైతే ఉపగ్రహం ≫2

# వడివడిగా వడబోత

**గెలుపు గుర్రాల ఎంపిక కోసం పిసిసి కసరత్తు**

**119 సీట్లకు వెయ్యి మందిపైగా ఔత్సాహికులు**

**విధేయత, సర్వే ప్రామాణికతతో అభ్యర్థి నిర్ణయం**



**హైదరాబాద్,ఆగస్టు 28,ప్రభాతవార్త:** తెలంగాణ శాసన సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో నిలిపే గెలుపు గుర్రాల ఎంపిక కోసం కసరత్తు తీవ్రతరం చేసింది. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే ఔత్వాకుల నుంచి ఆగస్టు 25 వరకు దరఖాస్తుల స్వీకరణ జరిగింది. వెయ్యికి పైగా ఔత్సాహికులు 119 శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు దరఖాస్తులు చేసుకున్నారు. కాంగ్రెస్ శాసనసభ నియోజకవర్గం అభ్యర్థిని బరిలో నిలిపేందుకు జరిపే ఎంపిక ప్రక్రియకు 'పార్టీ విధేయత -ప్రజాభిప్రాయం' అనే తూకపురాళ్ళను కొలమానంగా ఉపయోగించనున్నది. ఎన్నికల కమిటి, స్క్రీనింగ్ కమిటి ర్యాండం సర్వే ద్వారా గెలిపొందే అభ్యర్థులను నియోజకవర్గంకు ముగ్గురిని ఎంపిక చేస్తారు. ఒక్కో నియోజకవర్గంకు సగటున 8.34 మంది చొప్పున దరఖాస్తులు చేసుకున్నారు. ఇల్లందులో 33 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి పొన్నం ప్రభాకర్ నిరాసక్తి చూపడం గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన చల్మడ లక్ష్మీనరసింహారావు వేములవాడ టికెట్టు బిఆర్‌ఎస్ లో పొందటంతో ఆ నియోజకవర్గంలో దరఖాస్తు చేసే వ్యక్తులే వుండరని భావించగా ఏకంగా 14 మంది యువ అభ్యర్థులు పుట్టుకొచ్చారు. అందులో ఎమ్మెస్సార్ మనుమడు రోహిత్‌రావు, కెసిఆర్ అన్న రంగారావు కూతురు రమ్య, కెసిఆర్ అన్న మనుమడు రితేష్ రావు, ఇటివలే టిపిసిసి ఆశిస్సులతో పార్టీలో చేరిన కొత్త ≫2

## కాంగ్రెస్ రాగానే 2 లక్షల రుణమాఫీ


**దళిత గిరిజనుల్లో వెలుగులకే చేవెళ్ల డిక్లరేషన్: రేవంత్**



**హైదరాబాద్, ఆగస్టు 28,ప్రభాత వార్త:** చెవెళ్ళ దళిత-గిరిజన డిక్లరేషన్ అమలు చేసి అణగారిన వర్గాల్లో గుణాత్మకమైన పొందేవిధంగా వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని టిపిపిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గాల నుంచి పలువురు బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఆయన నివాసంలో చేరినారు. రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలమూరు ప్రజలు జెండాలు ఎజెండాలు పక్కనబెట్టి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వంను ≫2

## పెద్ద గుంతను గుర్తించిన ప్రజ్ఞాన్

**రోవర్ దారి మళ్లించిన ఇస్రో**



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 28, ప్రభాతవార్త:** జాబిల్లి పై పరిశోధనలు చేస్తున్న మన ప్రజ్ఞాన్ రోవర్ ప్రమాదం నుండి తప్పించుకుంది. సోమవారం ఇస్రో ప్రకటన ప్రకారం ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. రోవర్ చందమామ దక్షిణ ధృవం పై పరిశోధనలు చేసే క్రమంలో నిదానంగా తిరుగుతోంది. అప్పుడు దాని ముందు నాలుగు మీటర్ల వెడల్పు ఉన్న బిలం ఉన్నట్లు గుర్తించింది. రోవర్లో అమర్చిన నావిగేషన్ ఈ బిలాన్ని గుర్తించడంతో ప్రజ్ఞాన్ మరో మార్గంలో ప్రయాణం ప్రారంభించింది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ వివరాలు ట్విట్టర్‌లో తెలియజేశారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం కొత్త మలుపు

**ఇడి అధికారిపై సిబిఐ కేసు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు28:** సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కొత్త మలుపు తిరిగింది. ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ ఖత్రీపై సిబిఐ కేసు నమోదు అయింది. నిందితుల జాబితాలోకి ఇప్పుడు ఓ ఈడీ అధికారి చేరడం ఆసక్తి కలిగిస్తోంది. ఈడీ ఫిర్యాదు నేపథ్యంలో క్లారిడ్జస్ హోటల్స్ గ్రూప్ ఎండీ విక్రమాదిత్య, ఎయిర్ ఇండియా ఉద్యోగి దీపక్ సాంగ్వాన్ పైనా కేసు నమోదైంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీష్ సిసోడియా తదితరులపై మనీలాండరింగ్ అంశాలపై ఈడీ దర్యాప్తు జరుపుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ ఖత్రీ, ఈడీలో క్లర్కుగా పనిచేస్తున్న నితీశ్ కోహార్ రూ.5 కోట్ల ముడుపులు స్వీకరించినట్లు ఆరోపణలుమ ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు అమన్ దీప్ సింగ్ ధాల్‌కు 'సాయం' చేసేందుకుగాను ఈ ముడుపులు అందినట్లు తెలుస్తోంది. దీపక్ సాంగ్వాన్, ప్రవీణ్‌వత్స్ అనే వ్యక్తులు ఈ వ్యవహారంలో మధ్యవర్తులుగా వ్యవహరించాలరని దర్యాప్తు సంస్థ పేర్కొంది. ఈడీ అధికారి పవన్ ఖత్రీ ద్వారా సాయం చేస్తామంటూ వీరు అమన్ దీప్ సింగ్ నుంచి రూ. 5కోట్లు తీసుకున్నారు. అయితే, మ అమన్‌దీప్ సింగ్ మార్చిలో అరెస్ట్ చేయడంతో తమ డబ్బును తిరిగి ఇచ్చేయాలంటూ అమన్ దీప్ తండ్రి డిమాండ్ ≫2

## 'పొత్తు' పొడిచిందా?



**కామ్రేడ్లతో ఇంకా అధికారికంగా చర్చలు జరగలేదన్న ఠాక్రే**

**పార్టీ అధిష్ఠానానిదే తుది నిర్ణయం**



**హైదరాబాద్, ఆగస్టు 28,ప్రభాతవార్త :** తనను కలవడానికి చాలా మంది వస్తారు కలుస్తారు కానీ వాళ్ళు ఏదో మాట్లాడితే తాను చేసేదే ముంది అంటూ తెలంగాణ ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే అసహనం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో మాట్లాడుతూ కమ్యూనిస్టులతో చర్చలు అదే విధంగా ఆర్ కృష్ణయ్యతో భేటి కావడం వంటి అంశాలు టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్కకి చెప్పే వెళ్లినట్లు మానిక్‌రావ్‌ఠాక్రే వివరణ ఇచ్చుకున్నారు. మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ తెలంగాణలో లెఫ్ట్‌పార్టీలతో ఇంకా చర్చలు అధికారికంగా జరగలేదని మానిక్‌రావ్ ఠాక్రే వెల్లడించారు. లెఫ్ట్ పార్టీలతో పొత్తు చర్చలు సిఎల్‌పి లీడర్, పిసిసి ప్రసిడెంట్ సమక్షంలో జరుగుతాయని ఆయన వెల్లడించారు. పొత్తుల గురించి అదిష్ఠానందే ఫైనల్ అని ఆయన అన్నారు. సిపిఐతో అనధికారికంగా సమావేశం జరిగిందని ఇంకా ప్రాథమిక చర్చలే అనిఆయన వివరణ ఇచ్చుకున్నారు. ఇండియా కూటమిలో ఉన్నపార్టీలతో మాట్లాడటం సర్వసాధరణమని ఠాక్రే వ్యాఖ్యానించారు. సిపిఐతో అనధికార సమావేశం జరిగిందని పొత్తులు గురించి కానీ, సీట్లు గురించి కానీ చర్చజరగలేదు. రాష్ట్రంలో పార్టీకి ఉపయోగపడే విషయాలు పిసిసి ప్రసిడెంట్ ఆధ్వర్యంలోనే కార్యాచరణవుంటుందని ఆయన ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. తాను ప్రత్యక్షంగా చర్చలు జరుపనని ఆయన అన్నారు. తనను ప్రత్యక్షంగా చర్చలు జరుపమని హై కమాండ్ చెపపలేదన్నారు. కాంగ్రెస్‌కుమద్దతుపలకడానికి చాలా పార్టీలు పార్టీలు ముందుకు వస్తున్నాయి తనను కలవడానికి చాలా మంది వస్తువుంటారు అందులో కృష్ణమాదిగ, ఆర్.కృష్ణయ్య ఇతర సంఘాల నేతలు కూడా వచ్చారన్నారు. వాళ్ళు ఏదేదో మాట్లాడితే నేనేంచేయాలి. తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పొత్తుల అంశం హాట్ టాపిక్‌గా మారింది. బిఆర్ఎస్ వామపక్ష పార్టీలు కలిసి ఎన్నికల బరిలో దిగుతాయని అంతా భావించినప్పటికి చివరినిమిషంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఏకపక్షంగా అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఎంగిలి మెతుకు ఏరుకొని తినడానికి ఎక్కడైతేనేం అన్న రీతిలో కాంగ్రెస్ పార్టీతో పొత్తుకు లెఫ్ ప్రయత్నం ప్రారంభించింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో ని పెద్దలలతో లెఫ్ట్ పార్టీనేతలు చర్చలు కూడా జరిపారు. తాజాగా ఇదే విషయంపై కాంగ్రెస్‌లో ఉన్నతస్థాయిలో ఉన్నవారిలో వైరుధ్యాలు పొడసూపడవల్లనో మరే ఇతర కారణంగానో కానీ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మానిక్‌రావ్‌ఠాక్రే ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. మరోమూడు డిక్లరేషన్‌లు ప్రకటించల్సి వుంది. ఓబిసి, మహిళా, మైనార్టీ డిక్లరేషన్‌లు ప్రకటించాల్సి వుందని ఆయనతెలిపారు. ప్రతి లోకసభ నియోజకవర్గంకు రెండు సీట్లు బిసిలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. షర్మిల పార్టీ విలీనం తన పరిధిలో లేని అంశం అని ఆయన అన్నారు.

## సీటు సీటుకో మేనిఫెస్టో!

**రాజకీయ పక్షాలపై పెరుగుతున్న ఒత్తిడి**

**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అదే మార్గం!**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు28:** రాజకీయ పార్టీల ముందు ఈ ఎన్నికల్లో యువజన సంఘాలు, ఎన్జీవోలు, విద్యావంతులు కామన్ మేనిఫెస్టోతో పాటు నియోజకవర్గ మేనిఫెస్టోమ కూడా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. మ ప్రభుత్వ మొస్తే రాష్ట్ర వ్యాప్తంగా చేసే విధానాలకు సంబంధించిన ఎన్నికల ప్రణాళికతో పాటు నియోజకవర్గాల వారీగా ఏం చేస్తారనే నియోజకవర్గ ఎన్నికల ప్రణాళిక ప్రకటించాలన డిమాండ్ ఇప్పుడు బలంగా వినబడుతోంది. కామన్ మేనిఫెస్టోతో బాధలు తీరడం లేదని, వెనుకబడ్డ ప్రాంతాలు, వెనుకపడేయబడ్డ ప్రాంతాలు ఇంకా వెనుకబాటులోనే మగ్గుతున్నాయని ప్రజలలో ఆందోళన వ్యక్తమవుతోంది. బలవంతమైన ఎమ్మెల్యేలున్న చోటే అభివృద్ధి అవుతుండగా, ప్రధానంగా రిజర్వుడు నియోజకవర్గాలు అభివృద్ధికి దూరంగానే ఉంటున్నాయి. కొన్ని నియోజకవర్గాలకేమ అభివృద్ధి పరిమితం అవుతోంది. మ ఏ నియోజకవర్గానికి ఏం చేస్తారో రాజకీయ పార్టీలుమ నియోజకవర్గ మేనిఫెస్టో విడుదల చేయాలని డిమాండ్ తాజాగా పెరిగింది. నియోజకవర్గ మేనిఫెస్టో లేకపోవడం వల్ల ఎమ్మెల్యేలు ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు పంచి పరిమితమవుతుండగా...ప్రజలకు నష్టం జరుగుతోంది. నాయకుల్లో జవాబుదారీతనంమ లోపిస్తోంది. ఏ రాజకీయ పార్టీ అయినా నియోజకవర్గ మేనిఫెస్టో ప్రకటించాలని దీని ద్వారా ప్రజలకు, నియోజకవర్గానికి మేలు జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గెలిచిన అభ్యర్థిని కూడా అభివృద్ధి విషయంలో ప్రశ్నించే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉండగా, అభివృద్ధి అంటే కొన్ని నియోజకవర్గాలే రోల్ మోడల్‌గా ఉంటున్నాయి. ఇప్పటికే పెద్ద పెద్ద చరిత్ర కలిగిన నియోజకవర్గాలు కూడా అభివృద్ధి విషయంలో వెనుకబడి ఉన్నాయి. నియోజకవర్గ మేనిఫెస్టో ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వాలు ఫోకస్ చేయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. రాజకీయ పక్షాలు ముందు ఓటర్లు చేస్తున్న డిమాండ్లను తప్పకుండా పరిశీలించి, వాటి అమలుకు ప్రణాళికను ఖరారు చేయాల్సి ఉంటుంది.

## తిరుమల నడక మార్గంలో మరో చిరుత 'బందీ'

7లో

## దిశ కేసులో కీలక పరిణామం

**వీఆర్ఎస్ కోరిన విచారణాధికారి**

7లో

# రేవంత్ కోసమే మహేందర్‌కు ఛాన్స్?

**మంత్రి పదవి ఇవ్వడం వెనుక మతలబు!**

**2018లో రేవంత్‌రెడ్డికి చెక్**

**ఆయన అసెంబ్లీకి రాకుండా చేసేందుకు పకడ్బందీ వ్యూహం**



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ముల్లును ముల్లుతోనే తీయాలనే పాత సిద్ధాంతాన్ని బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ బాగా ఒంట బట్టించుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త ఎత్తుగడలతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఆయన ఇటీవల తీసుకున్న కొన్ని నిర్ణయాలు రాజకీయవర్గాల అంచనాలను తలకిందులు చేశారు. తాండూరు టిక్కెట్ కోసం ప్రయత్నం చేసిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి ఏకంగా మంత్రి పదవి కట్టబెట్టారు. నాలుగున్నరేళ్లుగా ఆయన టిక్కెట్‌పై అనేక ప్రకటనలు చేసినా పట్టించుకోని సీఎం ఇటీవల యుటర్న్ తీసుకోవడం రాజకీయవర్గాలను, ఇటు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వంటి ఉద్దండులను పక్కనబెట్టిన కేసీఆర్ ఇక్కడ మాత్రం మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి కట్టబెట్టారు. 2018లో కాంగ్రెస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి చేతిలో ఓటమి చెందిన తర్వాత రెండు దఫాలుగా స్థానిక సంస్థల కోటా మండలికి ఎన్నికైనారు. అదే సమయంలో రోహిత్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. 2023 ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తేనే చేరుతామనే షరతులతో రోహిత్ బీఆర్ఎస్‌లో చేరినా మహేందర్‌రెడ్డి మాత్రం అడుగడుగునా అడ్డు పడ్డారు. టిక్కెట్ తనకే వస్తుందని, ఈసారి పోటీ ఖాయమని అనేకసార్లు ప్రకటనలు చేశారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరేందుకు లైన్‌క్లియర్ అయిన తరుణంలో అనూహ్యంగా కేసీఆర్ ఆయనను పిలిచి కేబినేట్ మంత్రి పదవి కట్టబెట్టారు. దీని వెనక మతలబు ఉందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణలో వాయిస్ ఉన్న లీడర్లు వేళ్లపైనే లెక్కబెట్టవచ్చు. అందులో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఒకరు. అసెంబ్లీలో రేవంత్ ఉంటే ≫2



'బ్రైట్ స్టార్-23'లో పాల్గొనేందుకు సోమవారం కైరో చేరుకున్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బృందం

## బిజెపి చీఫ్ నడ్డాతో చంద్రబాబు చర్చలు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ తాజా రాజకీయ పరిణామాల భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుల నడుమ ఆసక్తికర చర్చ జరిగింది.సోమవారం తెలుగుదేశం వ్యవస్థాపకుడు దివంగత ఎన్టీఆర్ రూ.100ల నాణాన్ని ద్రౌపది ముర్మ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా హాజరైన జెపీ నడ్డాకు చంద్రబాబు,ఆయన తోడల్లుడు ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావులు ఇరువైపుల ఒకే వరుసలో కూర్చున్నారు. చంద్రబాబు పక్కగా వైకాంగ్రెస్‌పార్టీ తిరుగుబాటు ఎంపీ కనుమూరి రామకృష్ణంరాజు,రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రలు కూర్చుకున్నారు.

ఈ క్రమంలో జెపీ నడ్డా,చంద్రబాబుల నడుమ దాదాపు 10 నిమిషాలుపైగా మాటామంతి కొనసాగింది,వారి సంభాషణ మొదట ఉభయకుశలోపరిగా సాగినప్పటికి,తరువాత రాష్ట్రం రాజకీయ పరిణామాలపై కీలకం సాగినట్లు సమాచారం.ఏపీలో జగన్ పాలనా వైఫలా ్యలను జెపీ నడ్డాకు చంద్రబాబు వివరించినట్లు సమాచారం. ఓటర్ల తొలిగింపు అక్రమాలను చంద్రబాబు నడ్డా దృష్టికి చంద్రబాబు తీసుకుని వచ్చినట్లు సమాచారం.ఇదే కార్యక్రమంలో మరో పర్యాయం బీజేపీ రాష్ట్ర నేత దగ్గుపాటి పురంద్రేశ్వరి,సీఎం రమేష్,ఇతర నాయకుల నడుమ చంద్రబాబు.జెపీ నడ్డా నడుమ రాష్ట్ర రాజకీయాలపైన చర్చ జరిగింది.రాష్ట్రంలో టీడీపీ, బిజెపి పొత్తు అంశాలపై ప్రస్తావన వచ్చిందంటున్నారు.సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఎదుర్కొనేందుకు విపక్షాల పొత్తు అవశ్యకత గురించి చంద్రబాబు నడ్డాతో ప్రస్తావించారంటున్నారు.

పొత్తు అంశంపై జెపీ నడ్డా స్పష్టతను ఇవ్వకున్నా,చంద్రబాబు ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పినట్లు సమాచారం.వచ్చే ఎన్నికల్లో టీడీపీతో కలిసి బిజెపి కలిసి పోటీ అంశానికి సంబంధించి రాజకీయంగా పలు ఊహాగానాలు వస్తున్నాయి.నేపథ్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు నందమూరి పురంద్రేశ్వరి సమక్షంలోనే ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాతో చంద్రబాబు మాట్లాడటం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

## ఎపి స్కూళ్లలో మొబైల్ ఫోన్ల వాడకంపై నిషేధం

### ప్రభుత్వ ఆదేశాలు జారీ

విజయవాడ, ఆగస్టు 28, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లోని మొబైల్ ఫోన్ల వాడకంపై ఏపీ విద్యాశాఖ నిషేదం విధించింది. పాఠశాలలకు విద్యార్థులు మొబైల్(సెల్) ఫోన్లు తీసుకుని రావడంపై పూర్తి నిషేదం అమలు చేస్తూ మెమోను ప్రభుత్వం జారీ చేసింది. ఉపాధ్యాయులు సైతం తరగతి గదుల్లోకి ఫోన్లు తీసుకురాకుండా ఆంక్షలు అమలులోకి తీసుకుని వచ్చింది. ఉపాధ్యాయులు తరగతి గదులకు వెళ్ళే ముందు ప్రధానోపాధ్యాయుడికి తమ మొబైల్స్‌ను అప్పగించాలని సూచించింది. యునెస్కో విడుదల చేసిన గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్టు ఆధారంగా బోధనకు ఎటువంటి ఆటంకం రాకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఉపాధ్యాయ సంఘాలు,ఇతర వర్గాలతో చర్చించిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాఠశాల విద్యాశాక ప్రకటించింది. నిబంధనలు ఉల్లంఘించిన ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.పాఠశాల ప్రధానోపాధ్యాయలు,పై అధికారులు ఈ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని ఆదేశాలు జారీ చేసింది.పాఠశాలలకు విద్యార్దులు సెల్‌ఫోన్లు తీసుకుని వస్తే వాటిని స్వాధీనం చేసుకుని,వారి తల్లిదండ్రులకు సమాచారం అందిస్తారు. తరువాత క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.

## ఎపిలో గ్రూప్-1,2 పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పలు ప్రభుత్వ విభాగాల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1. గ్రూప్-2 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసేందుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 597 పోస్టులను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీ(ఏపీపీఎస్‌సీ)కి అనుమతి ఇస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

మొత్తంగా 89 గ్రూప్-1పోస్టులు, 508 గ్రూప్-2 పోస్టులను భర్తీ చేయనున్నారు.గ్రూప్-1 కేటగిరిలో డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీ కేటగిరి 611, అసిస్టెంట కమీషనర్(ఎస్టీ),అసిస్టెంట ట్రెజరీ ఆఫీసర్ పోస్టులతో సహా పలు ఉద్యోగాలను గ్రూప్-2 కేటగిరి కింద డిప్యూటీ తహసీల్దారు(గ్రేడ్11) అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్,మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ 111, సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్11తో పాటు మరి కొన్ని ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీకి అనుమతి మంజూరు చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి,దీంతో ఈ పోస్టులను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్: విడుదల చేసింది.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:28/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 494375
2nd Prize Rs.7000/- 27175
3rd Prize Rs.3500/-
04684 08810 24043 54552 57573
61511 66716 80996 92949 94590
4th Prize Rs.200/-
0768 0901 1927 5607 6020 7297 7783
8284 9297 9653
5th Prize Rs.100/-
2268 2486 3675 4470 5512 6534 7045
7401 8901 9157
6th Prize Rs.50/-
0091 1673 2663 4067 5421 7470 8729
0114 1700 2729 4084 5482 7482 8792
0190 1765 2796 4160 5505 7606 8859
0247 1875 2818 4199 5521 7751 8866
0254 1934 2897 4290 5614 7850 9207
0294 2064 3117 4313 5665 7884 9374
0442 2107 3215 4551 5713 8013 9388
0709 2259 3254 4669 6226 8224 9624
1108 2273 3391 4698 6500 8285 9655
1199 2292 3476 4812 6532 8446 9997
1268 2365 3494 5127 6755 8475
1326 2392 3758 5139 6808 8496
1465 2394 3943 5238 6815 8681
1485 2493 3946 5260 7124 8689
1644 2639 3983 5273 7335 8700

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 936628
2nd Prize Rs.7000/- 04187
3rd Prize Rs.3500/-
04139 05825 29349 33661 58131
73135 79935 86907 92755 98166
4th Prize Rs.200/-
0240 0329 2693 2799 3353 4776 5317
6067 6145 6949
5th Prize Rs.100/-
0404 1980 2391 2414 5384 5921 7122
8634 9437 9853
6th Prize Rs.50/-
0188 2048 3780 5609 6825 7852 9358
0286 2169 3809 5754 7042 7877 9373
0391 2192 4069 5774 7129 7902 9469
0538 2195 4496 5888 7167 8039 9515
0601 2349 4531 6003 7263 8111 9658
0664 2437 4706 6072 7350 8189 9704
0888 2607 4749 6163 7404 8239 9804
0889 2661 4901 6178 7413 8391 9840
0930 2828 4913 6179 7460 8472 9846
1123 2936 5140 6258 7499 8536 9869
1252 3149 5177 6663 7529 8583
1289 3362 5267 6700 7642 8801
1752 3462 5538 6736 7710 9180
1959 3596 5553 6744 7744 9201
2046 3653 5585 6820 7763 9353

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:28/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 225400
2nd Prize Rs.7000/- 18792
3rd Prize Rs.3500/-
12310 38695 46571 50996 52016
60772 61560 65290 79432 85963
4th Prize Rs.200/-
0438 1884 3049 3314 4439 4735 6826
7921 8137 8947
5th Prize Rs.100/-
0380 1705 2377 2381 3097 4115 4624
5762 6984 9313
6th Prize Rs.50/-
0042 1026 2960 4038 6055 7328 9036
0213 1038 2977 4169 6487 7335 9209
0222 1268 3001 4174 6493 7380 9242
0249 1273 3150 4337 6519 7632 9301
0317 1285 3204 4432 6550 7882 9340
0320 1334 3213 4567 6640 7891 9472
0366 1598 3386 4680 6923 7970 9545
0373 1671 3410 4931 6938 8196 9595
0414 1939 3419 5072 7141 8308 9798
0448 2041 3565 5241 7172 8652 9819
0492 2228 3616 5280 7183 8768
0677 2619 3641 5379 7267 8790
0716 2743 3740 5669 7303 8808
0845 2748 3744 5823 7316 8930
1017 2891 3981 5949 7321 9034

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 617237
2nd Prize Rs.7000/- 46013
3rd Prize Rs.3500/-
26387 39095 44703 46089 57437
61188 66422 91026 92379 92635
4th Prize Rs.200/-
0253 0412 1031 2495 3538 3833 5070
5531 7216 8132
5th Prize Rs.100/-
0753 1014 3253 3358 5496 7062 7134
9220 9488 9766
6th Prize Rs.50/-
0023 1849 2801 4029 5678 7102 8825
0200 1959 2804 4046 5769 7500 8856
0260 1997 2828 4433 5862 7692 8976
0306 2083 2907 4478 5958 7808 9005
0353 2253 3037 4570 6060 7931 9231
0354 2257 3098 4618 6100 7945 9296
0653 2272 3123 4644 6215 7946 9324
0754 2362 3194 4736 6426 8047 9425
0844 2430 3201 4770 6477 8062 9581
1168 2469 3325 4864 6496 8134 9625
1172 2479 3336 5026 6517 8300
1199 2515 3398 5118 6588 8433
1598 2604 3441 5379 6626 8450
1630 2655 3532 5393 6657 8478
1776 2773 3756 5571 6668 8559

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:28/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 728103
2nd Prize Rs.7000/- 28559
3rd Prize Rs.3500/-
01372 36795 37537 43490 50581
56187 65614 76551 81528 91730
4th Prize Rs.200/-
1248 2705 4996 5181 6050 6600 7158
8357 8881 9676
5th Prize Rs.100/-
0266 0758 4449 4458 5925 6175 7280
7299 7775 8222
6th Prize Rs.50/-
0014 1452 3392 4600 6388 7940 9562
0032 1619 3566 4612 6410 8344 9698
0106 1928 3755 4670 6489 8437 9703
0130 1960 3808 4946 6745 8480 9752
0174 1976 3857 5040 6987 8609 9805
0423 2070 3962 5059 7075 8636 9832
0631 2092 4061 5118 7085 8714 9869
0663 2165 4118 5156 7127 8757 9897
0733 2379 4259 5369 7148 8804 9945
0840 2788 4299 5387 7163 8948 9969
0892 2823 4305 5397 7273 9123
0960 2827 4418 5619 7308 9172
1169 2868 4438 5727 7579 9327
1215 3010 4477 5902 7899 9344
1449 3269 4511 6169 7939 9451

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 859574
2nd Prize Rs.7000/- 72764
3rd Prize Rs.3500/-
05152 08594 19072 19358 22060
32995 61123 77056 80949 91455
4th Prize Rs.200/-
4204 4437 4763 4805 5362 5849 6585
6689 9696 9877
5th Prize Rs.100/-
0615 1144 2138 3098 3185 3323 5182
6473 7299 9780
6th Prize Rs.50/-
0039 1430 2420 3667 5339 7055 9174
0112 1439 2551 3751 5438 7138 9197
0248 1474 2568 3793 5570 7489 9235
0249 1506 2597 3794 5802 7732 9382
0299 1591 2615 3893 5822 7734 9392
0364 1683 2841 4040 5832 7750 9561
0429 1754 2992 4087 5854 7771 9564
0553 1850 3142 4228 5939 7953 9643
0633 1864 3182 4300 6066 8006 9694
0933 1872 3239 4336 6070 8054 9844
1020 1885 3375 4444 6211 8199
1247 2105 3417 4540 6333 8325
1330 2218 3465 4628 6430 8451
1337 2230 3600 4773 6736 8474
1346 2264 3634 4838 6900 8726

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:28/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 642147
2nd Prize Rs.7000/- 20780
3rd Prize Rs.3500/-
00753 12327 13755 15090 23912
26338 43348 49517 68306 80084
4th Prize Rs.200/-
0020 0034 3463 4241 4373 5596 5865
7033 7776 8858
5th Prize Rs.100/-
1243 4034 4314 4507 4908 5317 5481
6768 7012 9605
6th Prize Rs.50/-
0003 2342 3339 4602 6683 8041 9794
0173 2450 3402 4957 6724 8379 9822
0276 2528 3423 5175 6790 8643 9824
0294 2535 3429 5736 6841 8925 9830
0323 2712 3514 5755 6912 9045 9872
0616 2824 3579 5795 6930 9056 9880
0651 2828 3752 5893 6989 9082 9937
0677 2866 3834 6038 7154 9297 9952
0743 2882 4123 6084 7408 9302 9957
0787 2941 4216 6111 7453 9327 9958
1374 3022 4226 6136 7609 9522
1515 3122 4367 6369 7615 9539
1605 3174 4458 6383 7664 9612
1950 3236 4466 6422 7877 9665
2048 3338 4513 6649 7882 9731

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 583925
2nd Prize Rs.7000/- 53928
3rd Prize Rs.3500/-
13273 20566 42816 66717 68067
74296 85024 87080 88157 93779
4th Prize Rs.200/-
0484 1104 1105 1849 3225 7162 7772
8126 9141 9359
5th Prize Rs.100/-
0251 0503 2226 3471 4798 7084 7383
7741 7936 8123
6th Prize Rs.50/-
0110 0657 2049 3744 5367 7303 9157
0113 0675 2326 3874 5476 7320 9380
0157 0830 2458 4169 5666 7346 9443
0171 0841 2460 4404 5845 7350 9543
0249 0852 2703 4557 5906 7757 9580
0266 0984 2983 4660 6615 8000 9596
0295 1246 3145 4747 6711 8102 9601
0305 1293 3147 4808 6785 8310 9606
0318 1303 3212 4932 6787 8401 9833
0385 1453 3222 5000 6808 8565 9983
0452 1651 3283 5048 7003 8659
0470 1731 3525 5095 7081 8687
0504 1851 3582 5135 7111 8691
0505 1907 3704 5147 7226 8911
0599 2023 3732 5225 7279 9128

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:28/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 136842
2nd Prize Rs.7000/- 27218
3rd Prize Rs.3500/-
03622 25555 55545 59305 59379
61702 68404 78706 79574 81218
4th Prize Rs.200/-
1106 1545 1889 2029 2388 2501 5571
5956 6125 9135
5th Prize Rs.100/-
0247 2285 2400 2612 3605 3974 4224
7935 8064 8333
6th Prize Rs.50/-
0142 2288 3252 4612 6386 7750 9226
0237 2300 3387 4857 6502 8083 9360
0342 2340 3429 5021 6532 8090 9398
0538 2377 3489 5188 6652 8172 9440
0565 2497 3620 5276 6832 8173 9594
0742 2561 3751 5389 6937 8240 9756
1082 2687 3829 5729 6945 8261 9784
1289 2820 3856 5864 7093 8514 9829
1311 2939 3899 6002 7247 8614 9892
1539 2967 3914 6170 7270 8623 9897
1852 2974 3944 6236 7290 8667
1888 3010 4043 6237 7339 8687
1915 3057 4072 6249 7346 8874
2129 3071 4420 6285 7514 9119
2201 3235 4454 6332 7663 9183

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 763341
2nd Prize Rs.7000/- 78134
3rd Prize Rs.3500/-
02667 19217 45105 49201 63439
65742 68467 69788 86119 91755
4th Prize Rs.200/-
1276 1425 1532 2962 2984 3588 5301
7655 7679 8540
5th Prize Rs.100/-
2020 2285 3070 4294 4803 5061 5546
6234 6373 8634
6th Prize Rs.50/-
0082 1322 2448 3723 5796 6833 8641
0097 1371 2573 3746 5934 7237 8656
0178 1548 2623 3966 5980 7342 9134
0215 1554 2630 4009 6015 7364 9172
0236 1727 2759 4547 6019 7452 9221
0440 1782 2761 4817 6051 7597 9276
0466 1947 3290 5166 6069 7607 9430
0529 1964 3309 5249 6143 7678 9556
0596 1980 3398 5299 6211 7791 9599
0667 2065 3430 5333 6281 7792 9922
0875 2077 3441 5367 6354 8112
0884 2095 3519 5526 6445 8119
1054 2119 3605 5572 6509 8258
1251 2181 3620 5657 6604 8292
1282 2369 3721 5752 6772 8546

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:28/08/23

DAY - SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 638327
2nd Prize Rs.7000/- 62500
3rd Prize Rs.3500/-
16339 27411 38849 49514 51319
62912 73134 73743 84415 95326
4th Prize Rs.200/-
0744 4293 5027 5090 6127 6401 8028
8473 8587 8831
5th Prize Rs.100/-
0633 1846 1911 2898 3737 6286 7288
7781 9424 9909
6th Prize Rs.50/-
0047 1277 2517 3693 5758 6964 8681
0105 1517 2535 3903 5768 7017 9014
0167 1532 2578 3938 5934 7029 9200
0281 1548 2660 3996 5943 7071 9213
0283 1659 2678 3997 6109 7322 9326
0293 1711 2719 4042 6305 7557 9489
0376 1795 2766 4254 6318 7679 9504
0402 1979 2915 4469 6426 7734 9563
0509 1983 2940 4670 6493 7743 9568
0532 2021 2949 4737 6525 8158 9888
0547 2074 3097 4784 6558 8208
0754 2132 3347 4978 6614 8244
1058 2138 3455 5029 6634 8259
1069 2187 3608 5330 6723 8391
1083 2395 3671 5662 6788 8458

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 494886
2nd Prize Rs.7000/- 59484
3rd Prize Rs.3500/-
15154 15315 15716 26126 37123
48433 59813 61974 72839 83300
4th Prize Rs.200/-
0240 0773 1633 4436 5956 6695 6740
8046 8108 9975
5th Prize Rs.100/-
1073 1644 3469 3546 3595 4152 4157
6306 6625 9427
6th Prize Rs.50/-
0020 1547 3841 5430 6519 7987 9221
0057 1765 4321 5438 6560 8028 9362
0093 1794 4331 5541 6652 8084 9522
0220 1897 4377 5544 6761 8122 9537
0716 2284 4392 5637 7005 8221 9587
0763 2413 4647 5767 7022 8240 9620
0899 2491 4705 6056 7057 8337 9665
1269 2536 4740 6165 7346 8346 9715
1278 2780 4764 6221 7433 8633 9751
1289 2820 4776 6238 7634 8643 9894
1304 2897 4901 6287 7760 8677
1378 3317 5038 6290 7784 8922
1437 3459 5129 6298 7847 8924
1451 3525 5270 6335 7921 9024
1464 3687 5320 6436 7963 9065

## కాంగ్రెస్ రాగానే 2 లక్షల రుణమాఫీ

>> బొందపెట్టి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామని ఆయన తెలిపారు. పాలమూరులో 14కు 14 సీట్లు గెలిపించే బాధ్యత జిల్లా ప్రజలుగా మీరు తీసుకుంటే రాష్ట్రంలో 100 సీట్లు గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని రేవంత్ ప్రకటించారు. గ్రామగ్రామన తిరగండి ప్రతి ఇంటి తలుపును తట్టండి, బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించండి అని ఆయన కోరారు. తిరుగబడుదాం తరిమికొడుదాం అనేనినాదంతో ప్రజలను చైన్యపరచండి అనిఆయన పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్నీటిని పూర్తి చేస్తామని తెలిపారు. వృద్ధులకు,వితంతువులకు, బీడికార్మికులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు కల్లుగీతకార్మికులకు,చేనేత కార్మికులకు ఏయిడ్స్, ఫైలేరియా డయాలసిస్ పేషంట్లకు నెలకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని తెలిపారు. రైతులకు రెండు లక్షల రూపాయలు ఋణమాఫి చేస్తామని మరోసారి హామి ఇచ్చారు. ఐదువందలకు సిలెండర్, ఐదులక్షల మొత్తం వైద్యఖర్చులు వెచ్చించేలా ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తామని ఆయన తెలిపారు.

**కెసిఆర్ ఖేల్ ఖతం... బిఆర్ఎస్ దుకాణం బంద్ : రేవంత్ కౌంటర్ ట్రీట్‌తో కెటిర్‌కు ట్యాగ్**

యావత్ తెలంగాణ గుండెచప్పుడు ఒక్కటేనని "ఎకెసిఆర్ ఖేల్ ఖతం బిఆర్ఎస్ దుకాణం బంద్" అని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన డిక్లరేషన్ పై కెటిఆర్ చేసిన ట్వీట్ నేపథ్యంపై రేవంత్‌రెడ్డి స్పందించారు. మా డిక్లరేషన్ దళిత గిరిజనల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు తీసుకొస్తుంది. మా డిక్లరేషన్ దళితుడిని సిఎం చేయాలని మోసం చేయడం కాదు. ప్రతి కుటుంబానికి ముడు ఎకరాల భూమి ఇస్తామని మోసం చేయడం కాదు. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ పెంచుతామననే మోసపూరిత వాగ్ధానం కాదు అని ఆయన తెలిపారు. రైతకు బందిపోట్ల వలే బేడిలు వేసే రాక్షసవిధానం కాదని దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం కాదని వివరించారు. మా డిక్లరేషన్ మరియమ్మ లాకప్ డెత్ కాదని వర్గీకరణచేయకుండా ఎస్సీలనుమోసం చేయడం కాదని ఆమన పేర్కొన్నారు. మా డిక్లరేషన్ కుటుంబంలో ముగ్గురికి ముగ్గురు మంత్రి పదవి తీసుకొని మాదిగకు అవకాశం కల్పించకపోవడం కాదు.మా డిక్లరేషన్ దళితబంధులో 30శాతం కమీషన్లకు కక్కుర్తిపడే రాబందులాంటిది కాదు అందుకే యావత్ తెలంగాణ గుండెచప్పుడు ఒక్కటేనని ఆయన కౌంటర్ ట్రీట్ చేశారు.

## వడివడిగా వడబోత

>> జయపాల్‌రెడ్డి వంటి వారు దరఖాస్తు చేసుకున్నారు. ఇలాంటి సందర్భంలో సంస్థాగతంగా ఆర్థికంగా బలమైన బిఆర్ఎస్‌ను ఎదుర్కొనడానికి ధీటైన అభ్యర్థిని నిర్ణయించడం కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీకి కత్తిమీద సాముగా మారింది. అయితే ఇప్పటికే ప్రతినియోజకవర్గం నుంచి ముగ్గురేసి సభ్యులను ఎంపిక చేయడానికి ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారు. అభ్యర్థుల బలం బలహీనతలు క్రోడికరించి ర్యాంకులవారిగా ఎలక్షన్ కమిటీ, స్క్రీనింగ్ కమిటి సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి అభ్యర్థులను నిర్ధారించడానికి నివేదిస్తారు. అక్కడ ఫైనల్ చేస్తారు. అక్కడ కూడా అభ్యర్థుల ఎంపిక జఠిలంగా వుంటే సిడబ్ల్యుసి నివేదించి పార్టీ హైకమాండ్ తుది నిర్ణయం తీసుకుంటుంది, ఉత్తర తెలంగాణలో కరీంనగర్ వంటి అసెంబ్లీ స్థానంలో సరైన అభ్యర్థి కోసం ఇంకా వేట చేస్తూనే వున్నారు. మాజీ ఎమ్మెల్సీ టి.సంతోష్ కుమార్ ఇటీవలే బిఆర్ఎస్‌కురాజీనామా చేశారు. సంతోష్ అభ్యర్థిత్వం అక్కడి సిటింగ్ ఎమ్మెల్యే మంత్రి కమలాకర్‌ను ఢీకొట్టడానికి సరైన నిర్ణయంగా స్థానికులు భావిస్తున్నారు. ఇలాంటి పారాచూట్ లాండర్స్‌కు అవకాశం ఇస్తే పార్టీలో ఏళ్ళకు ఏళ్ళు నిబద్ధతతో పనిచేసిన వారి మనోభావాలు దెబ్బతినే అవకాశం వుంటుంది. అభ్యర్థి ఎంపిక కోసం ఉపయోగించే 'విధేయత' అనే తూకపురాయి కొలమానం డొల్లతనం బహిర్గతమవుతుంది. దరఖాస్తు కోసం ఇప్పటికే ఎస్‌సి ఎస్టీల నుంచి 25 వేల రూపాయలు ఇతరుల నుంచి 50వేల రూపాయలు తిరిగి చెల్లించబడని ఫీజును వసూలు చేశారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి గడవులో గా దరఖాస్తు చేయని వారికి టికెట్లు ఇస్తే కాంగ్రెస్‌లో అసంతృప్తి పెరిగే అవకాశం వుంది. సున్నితమైన అంశాలను పరిష్కరిస్తూప్రతి నియోజకవర్గంకు ముగ్గురు పేర్లను ఖరారు చేయడం ఇపుడు టిపిసిసి ముందు వున్న సవాల్. ఇక ముగ్గురిలో ఒక్కరిని ఎంపిక చేయడం కూడా కష్టమే అవుతుంది. ఏదీ ఏమైనా గాంధీభవన్ వైపు ప్రజల దృష్టి కేంద్రీకృతమైంది.

## ఢిల్లీ లిక్కర్ స్కాం కొత్త మలుపు

>> చేశారు.దీంతో ఈడీ అధికారి ఖత్రీ సమక్షంలో కోటీ రూపాయలను వత్స్ తిరిగిచ్చేశారు. మిగతా మొత్తంలో ఈడీ అధికారుల ఖర్చులు మినహాయించి సమానంగా పంచుకోవాలని ప్రణాళిక వేశారు. తనపై ఆరోపణలు రాగానే అమన్ దీప్... విక్రమాదిత్యను సాయం కోరాడని,విక్రమాదిత్య... ప్రవీన్ వత్స్‌ను ఆశ్రయించాడని ఈడీ తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఫిర్యాదు నేపథ్యంలో సిబిఐ ఖత్రీ, సాంగ్వాన్ వత్స్,విక్రమాదిత్య సింగ్,అమన్‌దీప్ సింగ్ ధాల్, బీపీ సింగ్ అనే వ్యక్తులపై అవినీతి కేసు నమోదు చేసింది. ఈ కేసుల మూలన పడిందనుకున్న సమయంలో ఒక్కసారిగా ఈడీ అధికారులు లంచం తీసుకున్నట్లు సిబిఐ తేల్చడం అనూహ్య పరిణామమే. దీంతో కేసు వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చినట్లయింది.



ఢిల్లీలో ఎన్టీఆర్ రూ. 100 నాణెం విడుదల కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్మ, నడ్డా, చంద్రబాబు తదితరులు

## శిఖరాగ్రాన ఎన్టీఆర్

>> చేసిన నందమూరి తారకరావు పేరిట రూ.100 నాణాన్ని ఆవిష్కరించడం సముచితమన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావుకు అరుదైన గౌరవం దక్కింది. ఆయన శత జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్రప్రభుత్వం ఆయన చిత్రంతో రూ.100నాణాన్ని ముద్రించింది.సోమవారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఈ నాణాన్ని విడుదల చేసారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ మాట్లాడుతూ భారతీయ చలనచిత్ర చరిత్రలో నందమూరి తారక రామారావు ఎంతో ప్రత్యేకమన్నారు.రాజకీయాల్లోను ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు.కృష్ణుడు, రాముడు వంటి పాత్రల్లో ఎన్టీఆర్ నటన అద్భుతమని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన ఎంతో కృషి చేసారన్నారు. ఎన్టీఆర్ నటన అద్భుతమని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన ఎంతో కృషి చేసారన్నారు.ఎన్టీఆర్ విలక్షణ వ్యక్తిత్వాన్ని ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరన్నారు.భారతీయ రాజకీయరంగంలో పలు సంస్కరణలు ఎన్టీఆర్ తీసుకుని రావడంతో పాటు పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చారన్నారు.ఆయన ఒక చారిత్రక పురుషుడన్నారు.ఆయన పేరిట ఏర్పాటు చేసిన నాణెంను తాను విడుదల చేయడం,గర్వంగాను,సంతోషంగాను ఉందన్నారు.ఇదే కార్యక్రమంలో ఎన్టీఆర్ కుమార్తె, భారతీయ జనతాపార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంద్రేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే తెలియని వారు ఉంటారన్నారు. మహిళాలకు ఆస్తిలో హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దన్నారు.అన్ని తరాలకు ఆదర్శ హీరో అన్నారు.సినీ,రాజకీయరంగాల్లో ఆయన తనదైన ముద్రవేసారన్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ కుమార్తె ,మాజీ కేంద్రమంత్రి.దగ్గుపాటి పురంద్రేశ్వరి,బిజెపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా,టీడీపీ ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, నందమూరి బాలకృష్ణతో పాటు ఆయన కుమార్తె నారా బ్రహ్మణి,ఎన్టీఆర్‌కుమార్తె పెద్ద కుమార్తె గారపాటి లోకేశ్వరి,చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి,ఎన్టీఆర్ కుమారులు నందమూరి మోహన్‌కృష్ణ,నందమూరి రామకృష్ణ మనవలు,మనవరాళ్ళు, వైకాంగ్రెస్ తిరుబాటు ఎంపీ కె.రామకృష్ణరాజు,బిజెపి ఏంపీ సీఎం రమేష్.టీటీపీ ఎంపీలు గల్లా జయదేవ్, కేశినేని శ్రీనివాస్(నాని), కింజరపు రామ్మోహన్ నాయుడు,కనకమేడల రవీంద్రకుమార్,మాజీ ఎంపీ సుజనా చౌదరి.కంభంపాటి రామ్మోహనరావు,అశ్వినిదత్,బిజెపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ మనవడు, చలనచిత్ర కథానాయకుడు నందమూరి తారక రామారావు(జూనియర్ ఎన్టీఆర్)కు ఆహ్వానం ఉన్నా,కారణాంతరాల వలన ఆయన హాజరు కాలేదు,ఆయన అన్న మరో తెలుగు హీరో నందమూరి కల్యాణ్‌రామ్ ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎన్టీఆర్ మనవడు నారాలోకేష్ తమ తాతగారి పేరిట రూ.100 నాణం విడుదల కావడం గర్వకారణంగా ఉందని ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ రూ.100 నాణం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రానికి వచ్చిన ఎన్టీఆర్ బంధువులందరితో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆప్యాయంగా పలకరించారు.నందమూరి బాలకృష్ణ,దగ్గుబాటి వెంకటేశ్వరరావులు ఆమెతో ప్రత్యేకంగా తమను పరిచయం చేసుకుంటూ మాట్లాడారు,చంద్రబాబు మనవడు దేవాన్ష్‌తో సహా ఎన్టీఆర్ కుటుంబానికి చెందిన చిన్నపిల్లలతో ద్రౌపది ముర్మా సరదాగా గడిపారు.మొత్తమ్మీద ఎన్టీఆర్ రూ.100ల నాణేం విడుదల కార్యక్రమం ఉత్సహంగా సాగింది.

**ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: చంద్రబాబు**

నందమూరి తారకరావు పేరిట రూ.100 నాణాన్ని ఆవిష్కరిచడం ఒక చారిత్రత్మక ఘట్టమని ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ఎన్టీఆర్ పేరిట రూ.100 నాణాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆవిష్కరణ కార్యక్రమంపై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడన్నారు.పేదల పక్షాన నిలిచిన ఆయనకు భారత రత్న ఇచ్చి గౌరవించాలని ఆయన కోరారు.భవిష్యత్తులో ఇందు కోసం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేసారు.

## వారం - వర్జ్యం

29-8-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
త్రయోదశి మ.12-31; శ్రవణం రా.11-20
శేష వర్జ్యం 06-08
తిరిగి వర్జ్యం తె.03-03 ల 4-32
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. సహనంతో వ్యవహరించండి.

**వృషభం:** ముఖ్యమైన పనులు పూర్తి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఉద్యోగులకు శుభ యోగం.

**సింహం:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి.

**కన్య:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం. సంయమనం పాటించండి.

**తుల:** ఆర్థిక లాభాలుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు యథాతథం.

**మకరం:** రుణాలు తీరుస్తారు. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. గృహ లాభం.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు అవకాశం. రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## సూర్యుడివైపు

>> క్షేమంగా ఉంటుందని, గ్రహణాల వంటివి అడ్డుగా రావని నమ్ముతున్నారు. సౌర కార్యక్రమాలు, అంతరిక్ష వాతావరణంపై సూర్య కిరణాల ప్రభావం వంటివి గమనించడం ద్వారా అంతరిక్ష పరిశోధకులకు ఆదిత్య ఎల్1 ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. చంద్రయాన్-3 లాగానే ఆదిత్య ఎల్1 ప్రయోగం కూడా విజయవంతం కావాలని, సుదీర్ఘ దూరం అంతరిక్షంలో ఈ ఉపగ్రహం ప్రయాణించి శాస్త్రవేత్తలు నిర్దేశించిన కక్ష్యకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మహేందర్‌కు ఛాన్స్?

>> అధికారంలో ఉన్న పార్టీలకు మింగుడు పడని విధంగా ఉంటారు. 2018లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కొడంగల్‌పై ఫోకస్ పెట్టి రేవంత్‌ను ఓడించారు. ఈసారి కూడా ఆయనను చెక్ పెట్టాలనే ఉద్దేశ్యంతో మహేందర్‌రెడ్డిని రంగంలోకి దించారని భావిస్తున్నారు. కొడంగల్ సిట్టింగ్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి స్వయానా తమ్ముడైనందున మహేందర్‌రెడ్డి ఛాలెంజ్‌గా తీసుకుని గెలుపు కోసం పని చేస్తారని భావించి బీఆర్ఎస్ అధినేత పావులు కదిపారని అనుకుంటున్నారు. కాంగ్రెస్‌లో కొందరు సీనియర్లు బీఆర్ఎస్‌కు కోవర్టులుగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. రేవంత్‌ను నిలువరిస్తే చాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మరుసటిరోజే మహేందర్‌రెడ్డి తాండూరుకు కాకుండా కొడంగల్‌లో పర్యటించడం గమనార్హం. అయితే, ఈసారి ఫలితాలు ఏకపక్షంగా ఉండకపోవచ్చని రాజకీయవర్గాలు భావిస్తున్నారు. గతంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, మరో ఐదుసార్లు ఓటమిచెందిన సీనియర్ నేత గురునాథ్‌రెడ్డి ఇటీవల తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కొడంగల్ పట్టణం, మండలం, దౌల్తాబాద్‌లో గట్టి అనుచరులు ఉన్నారు. రేవంత్‌రెడ్డికి కోస్గి, మద్దూర్‌లో ఇటీవల సంఖ్యాబలం పెరుగుతున్నదని చెబుతున్నారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి స్థానికంగా ఉంటూ వివిధ అభివృద్ధి పనులు చేస్తున్నా కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి రేసులో ఉన్న రేవంత్‌రెడ్డి పట్ల ఓటర్లు ఆసక్తి కనబరుస్తున్నా గెలిచేందుకు చమటోడ్చక తప్పదని అంటున్నారు. ఇలా ఉండగా మహేందర్‌రెడ్డిని నమ్ముకున్న లీడర్ల పరిస్థితి అయోమయంగా మారింది. పరిగిలో బుయ్యని మనోహర్‌రెడ్డి, చేవెళ్లలో రత్నం, మహేశ్వరంలో తీగల కృష్ణారెడ్డికి టిక్కెట్లు ఇవ్వాలని ఇన్నాళ్లు పట్టుబట్టిన మహేందర్‌రెడ్డి తనకు మంత్రి పదవి వచ్చిన తర్వాత వారి గురించి ఆలోచించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఏదేమైనా రాజకీయ క్రీడలో సొంత ఎత్తుగడలతో ముందుకు సాగితేనే అనుకూల ఫలితాలు వస్తాయని చెప్పకతప్పదు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చేవన్నీ ఉత్తుత్తి డిక్లరేషన్లే

## హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన పిసిసి ప్రధాన కార్యదర్శి అభిలాష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు28:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చేవన్నీ ఉత్తుత్తి డిక్లరేషన్లు... కర్ణాటకలో ఇచ్చిన హామీలు ఒక్కటి అమలు చేయలేదని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ఆక్షేపించారు. దళితులపై కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తుందని ధ్వజమెత్తారు. సోమవారంనాడు తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్‌లో చేరిన పీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావుకు మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి అభిలాష్‌రావు అనుచరులు, శ్రేణులు భారీగా తరలివచ్చారు. గత రెండు ఎన్నికల్లో కూడా మ్యానిఫెస్టోలో చెప్పినవి,చెప్పనివి అన్నీ ప్రభుత్వం చేసిందని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో రైతుబంధు,రైతుబీమా, రుణమాఫీ సహా వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లి అడిగినా బిఆర్ఎస్ సర్కార్, కెసిఆర్ హాట్రిక్ కొట్టబోతున్నారని జోస్యం చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన అభిలాష్‌రావు... కాంగ్రెస్‌లో పనిచేసినా ఇప్పుడు బిఆర్ఎస్‌లో చేరుగుతున్నారని, భవిష్యత్తులో ఆయనకు పార్టీ ఉన్నత స్థానం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఒక్క పాలమూరు ఉమ్మడి జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయని,కల్వకుర్తికి వంద పడకల ఆసుపత్రి వచ్చిందంటే సిఎం కెసిఆర్ వల్లేనని స్పష్టం చేశారు. త్వరలో పాలమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభం కాబోతోందని ప్రకటించారు. ఈసారి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14సీట్లు బిఆర్ఎస్ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు జిల్లా అభివృద్ధి చెందిందని అన్నారు. మరోవైపు తెలంగాణలో ఒక ఎకరాఅమ్మితే ఆంధ్రప్రదేశ్‌లో వంద ఎకరాలు వస్తాయని టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు వ్యాఖ్యలను గుర్తుచేశారు. కెసిఆర్ సర్కార్ అన్నదాతకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గువ్వలబాలరాజు, పర్యాటక సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, క్రీడా సంస్థ చైర్మన్ ఆంజనేయ వెంకటేశ్వర్‌రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. గిరిజనుల వెనుకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టీ, బిఆర్అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని, జగ్జీవన్ రామ్ ప్రధానికాకుండా అడ్డుకున్నదని తెలిపారు. కాంగ్రెస్ ఎస్సీలపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడితే అది మొసలి ప్రేమ అవుతుందని, కెసిఆర్ ప్రభుత్వం గిరిజనుల కోసం తండాలను పంచాయతీలుగా మార్చిందని, వారికి 10 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని తెలిపారు. తెలంగాణ తరహా పథకాలు దేశానికి మార్గదర్శకంగా ఉన్నాయని, కెసిఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.



సోమవారం మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన అభిలాష్ రావు

## సిఐడికి చిక్కిన చీటింగ్ దంపతులు

### సహకార బ్యాంకును కొల్లగొట్టి 18 యేళ్లుగా పరార్



సిఐడికి చిక్కిన దంపతులు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని కుకట్‌పల్లి కేంద్రంగా పనిచేసిన కన్యకా పరమేశ్వరి సహకార బ్యాంకును కొల్లగొట్టిన కేసులో బ్యాంకు డైరెక్టర్లు గా వుండి, నిందితులుగా తేలి 18 ఏళ్లుగా పరారీలో వున్న 420 దంపతులను సిఐడి అధికారులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ సోమవారం మీడియాకు వెల్లడించారు. కన్యకా పరమేశ్వరి బ్యాంకును బ్యాంకు చైర్మన్ సహా డైరెక్టర్లు కలిసి కొల్లగొట్టిన ఘటన 2005లో వెలుగు చూసింది. అప్పట్లో బ్యాంకు, డైరెక్టర్లు కలిసి 2.86 కోట్ల రూపాయలను లూటీ చేయడంతో డిపాజిటర్లు పోలీసులను ఆశ్రయించగా దీనిపై మొదట స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా ఆ తరువాత ఆర్థిక నేరాల విభాగానికి బదిలీ చేశారు. దీని తరువాత బ్యాంకు చైర్మన్ సహా కొందరు డైరెక్టర్లు అరెస్టయ్యారు. అదే సమయంలో అప్పటి నుంచి పరారీలో వున్న డైరెక్టర్లుగా వున్న ఎ15 నిందితుడు కాకర్లపూడి కృష్ణ వర్మ (ఇప్పుడు అతని వయస్సు 65 సం వత్సరాలు) అతని భార్య కాకర్లపూడి పద్మ అలియాస్ రూప (ఇప్పుడు ఆమె వయస్సు 50 ఏళ్లు)లను ఎపిలోని విశాఖపట్నంలో ఆచూకీ కనిపెట్టి అరెస్టు చేశారు. వీరిద్దరు గత ఏళ్లుగా ఎవరికీ తెలియకుండా తప్పించుకు తిరుగుతున్నారు. వీరిని పట్టుకునేందుకు సిఐడి డిఎస్‌పి గంగాధర్ నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృం దం ఏర్పాటు చేయ గా ఈ బృందం బ్యాంకును లూటీ చేసిన దంపతులను అరెస్టు చేసి, సోమవారం నాడు హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించిం ది. కాగా ఈ కేసులో నిందితు రాలుగా వున్న రూప బ్యాంకులో లావాదేవీలన్నీ పద్మ పేరుతో నిర్వహించినట్లు తేలింది. కన్యకా పరమేశ్వరి బ్యాంకును లూటీ చేసిన వారంతా సమీప బంధువులుగా తేలింది. కాగా ఈ కేసులో నిందితుల ఆస్తులను సిఐడి ఇప్పటికే జప్తు చేసింది. 18 ఏళ్లుగా పరారీలో వున్న నేరగాళ్లను అరెస్టు చేసిన సిఐడి బృందాన్ని ఆ విభాగం చీఫ్ మహేష్ భగవత్ అభినందించారు.

## గ్రూప్-4 ప్రాథమిక కీ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు28:** టిఎస్‌పిఎస్సీ నిర్వహించిన గ్రూప్4 పరీక్ష ప్రాథమిక కీపై ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు కమిషన్ తెలిపింది. అలాగే పరీక్షకు సంబంధించిన ఓఎంఆర్ షీట్ల డిజిటల్ కాపీలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు టిఎస్‌పిఎస్సీ తెలిపింది. సెప్టెంబర్ 27 వరకు అవి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

## రైతులను నిండా ముంచుతున్న పంటతెగుళ్లు

### దెబ్బతింటున్న వరి, పత్తి

### దిగుబడిపై తీవ్ర ప్రభావం

### ఆందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణలో పంటలకు తెగుళ్లు సోకి రైతులను నిండా ముంచుతున్నాయి. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా వివిధ పంటలపై పురుగులు దాడి చేస్తున్నాయి. పంట పొలాలు తెగుళ్ల బారిని పడడంతో ఎన్ని మందులు వాటినా ఫలితం కనిపించక భారీగా పంట దెబ్బతింది. దీంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా ప్రయోజనం లేకపోగా రైతులు మరింత అప్పుల పాలు కావాల్సి వచ్చింది. ప్రధానంగా వరి, పత్తి, మిర్చి, వేరుశెనగ, కంది, శెనగ, మొక్కజొన్న, మినుము, పెసర తదితర పంటలతోపాటు, కూరగాయల తోటలపై పురుగుల దాడి ఉధృతంగా ఉందని రైతాంగం ఆందోళన చెందుతోంది. పర్యవసానంగా పూత, కాత దెబ్బతిని దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, సిరిసిల్లా, నల్లగొండ, జగిత్యాల, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో వరి చేలపై తెల్లని మచ్చలు ఏర్పడుతున్నాయి. చివరికి ఇవి పసుపు రంగులోకి మారి ఎండిపోతున్నాయి. తెగులు అధికంగా ఉన్న మరికొన్ని చోట్ల ఆకు మొత్తం బూడిద రంగులోకి మారి ఎండిపోతున్నట్లు రైతులు వాపోతున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని దాదాపు అధిక జిల్లాలోలన పత్తి పంటపై ఎర్ర బొమ్మిడి తెగులు దాడి చేస్తున్నాయి. ఇందువల్ల పూత,కాయలు రాలిపోతున్నాయని రైతాంగం కన్నీటి పర్యాంతవుతోంది. రాష్ట్రంలోని గద్వాల జిల్లాలో శెనగతోటలపై ఎండు తెగులు, పచ్చపురుగు వ్యాపించాయి. అలాగే వనపర్తి, గద్వాల తదితర జిల్లాల్లో వేరుశెనగ పంటకు ఆకుమచ్చ తెగులు, ఇతర ప్రాంతాల్లో పొగాకు లద్దె పురుగు ఎక్కువగా ఉన్నాయి. వరంగల్, నిర్మల్, ఖమ్మం, కరీంనగర్, హన్మకొండ వంటి జిల్లాల్లో మొక్కజొన్న పైరు కత్తెర పురుగుకు గురైంది. ఇది కంకులు, ఆకులను పూర్తిగా తినివేస్తుండడంతో రైతులకు మింగుడు పడడం లేదు. మంచిర్యాల, ఖమ్మం, వికారాబాద్, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో కంది పంటపై శనపగపచ్చ పురుగు, మరుకా మచ్చల పురుగు, కాయ ఈగ వంటి తెగుళ్ల వ్యాపించాయి. వీటి వల్ల మొక్కలో మొగ్గ, పూత, పిందెల మీద గుడ్లు పెడుతుండగా, వీటి నుండి వచ్చిన లార్వా వాటిని తినడంతో పంట మొత్తం నష్టం అవుతున్నట్లున రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో మిరప సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. రాష్ట్రలోని ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, గద్వాల, భూపాలపల్లి, కొత్తగూడెం, తదిర జిల్లాల్లో మిర్చి పంటను సాగు చేశారు. అయితే పలు ప్రాంతాల్లోన ఎండు తెగులు కూడా సోకింది. ఫలితంగా వేరు కుళ్లడం, కొమ్మలు ఎండిపోవడంతో మిర్చి తోటలు దెబ్బతిన్నాయి. అంతలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా తామర పురుగు పంటపై దాడి చేసింది. అదేవిధంగా కూరగాయల తోటలకు తెగుళ్ల బెడద అధికంగా ఉంది. చిక్కుడుకాయల్లో పురుగులు చేరి గింజలనుతినేస్తున్నాయి. వంగ, టమోటాలపై తెగుళ్లు వ్యాపించి మచ్చలు పడుతున్నాయని అంటున్నారు. వంగ తోటల్లో కొమ్మ, కాయతొలుచు పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంది. ఇక బత్తాయి తోటలపై నల్లిపురుగు సోకి పూతర కాత రాలుతున్నాయని దీంతో ఈ సారి దిగుబడి తగ్గి నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

## తెలంగాణ శాసనసభ ఎన్నికల అభ్యర్థుల ఎంపికకు టిడిపి కమిటీ

### అధినేత చంద్రబాబు ప్రకటన

**అమరావతి, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో రాబోవు రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అధ్యర్థుల ఎంపిక ప్రక్రియను తెలుగు దేశం పార్టీ ప్రారంభించింది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కోసం ప్రత్యేకంగా ఏడుగురు సభ్యు లతో ఒక కమిటీని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నియమించారు. తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి, కంభంపాటి రామమోహన్‌రావు, అరవింద కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు, పార్టీ సీనియర్ నేతలు నర్సి వరెడ్డి, కాశీనాథ్‌లతో కమిటీ ఏర్పాటు చేసినట్టు జాతీయ అధ్యక్షుడు ఒక ప్రకటన చేశారు. ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపే వారి నుంచి దరఖాస్తులు స్వీకరణ, పరిశీలన తర్వాత ఈ కమిటీ జాతీయ అధ్యక్షుడికి నివేదిక ఇవ్వనుంది.. దాని ఆధారంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రకటన జరగనుందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

## సాయిచంద్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ

# రూ.కోటి ఆర్థిక సాయం

### సిఎం ఆదేశాలతో చెక్కును అందజేసిన

### మంత్రి సబితా ఇంద్రారెడ్డి



సాయిచంద్ సతీమణి రజనికి రూ.కోటి చెక్కును అందజేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 28 ప్రభాతవార్త:** ఇటీవల హఠాన్మరణం చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ ప్రజా గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరపున రూ.కోటి ఆర్థిక సాయం అందించారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సోమవారం సాయంత్రం హైదరాబాద్ నగర శివార్లలోని గుర్రంగూడలో సాయిచంద్ నివాసానికి వచ్చి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దాసోజు శ్రవణ్‌లతో కలిసి కోటి రూపాయల చెక్కును సాయిచంద్ సతీమణి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్‌పర్సన్ రజని, కుమారుడు, కుమార్తెకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం ఆదేశాల మేరకు రూ.కోటి చెకు క్కను సాయిచంద్ కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు. మరో యాభై లక్షలను సాయిచంద్ తల్లిదండ్రులు, సోదరికి అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె చప్పుడుగా సాయిచంద్ పేరు చిరస్థాయిగా ఉంటుందని ఆమె అన్నారు. సాయిచంద్ కుటుంబానికి భరోసా కల్పించి అండగా ఉంటానని ఇచ్చిన మాట నిలుపుకున్న కెసిఆర్‌కు సబితారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బీహార్‌కు చెందిన బాలుడు హత్య

**మైలార్‌దేవ్‌పల్లి,ఆగస్టు 28 ప్రభాతవార్త :** బీహార్‌కు చెందిన మైనర్ బాలుడిని గొంతు కోసం హత్య చేసిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది.ఇన్ స్పెక్టర్ పి.మధు కథనం ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన సంజయ్ పాశా ్వన్ కొంత కాలం క్రితం భార్య,కుమారుడు రాజా పాశ్వాన్‌తో కలిసి కాటేదన్‌లోని హౌసింగ్ బోర్డు ప్రాంతానికి వచ్చాడు.కాగా రాజా పాశా ్వన్ స్క్రాబ్ దుకాణంలో పని చేస్తునా ్నడు.శనివారం సాయంత్రం రాజా పాశ్వాన్ సమీపంలో ఉన్న దుకాణానికి వెళ్లాడు.తిరిగి రాజా పాశ్వాన్ ఇంటికి రాకపోవటంతో కుటుంబ సభ్యులు అతని కోసం గాలించిన ఫలితం లేక పోయింది.ఆదివారం ఉదయం హౌసంగ్ బోర్డు కాలనీలోని నిర్మానుష్య ప్రదేశంలో హత్యకు గురై రాజా పాశ్వాన్ కనిపించాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని హత్యకు గురైన రాజా పాశ్వాన్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పలి ్ల పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-70

### మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 70 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,033కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,580 మంది కోలుకోగా 1524 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,929కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,639కి చేరగా,80,21,902 మంది వరకు కోలుకున్నారు.1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,211కి చేరింది.అందులో 68,34,249 మంది కోలుకున్నారు.71,949మంది మరణించారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఎన్నిక వివాదం... హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు28:** తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఎన్నికపై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఓట్ల లెక్కింపులో అకవక తవకలు జరిగాయంటూ 2019లో హైకోర్టులో అద్దంకి దయాకర్ పిటీషన్ దాఖలు చేశారు. వీవీ ప్యాట్‌లు లెక్కించాలని పిటీషన్ ద్వారా కోర్టురు కోరారు. అయితే,అద్దంకి దయాకర్ పిటీషన్‌ను తిరస్కరించాలన్న గాదరి కిషోర్ అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది.గాదరి కిషోర్ దాఖలు చేసిన పిటీషన్‌ను ధర్మాసనం కొట్టి వేసింది. పిటీషన్‌పై తదుపరి విచారణను సెప్టెంబర్ 4కి వాయిదా వేసింది. డిప్యూ టీ స్పీకర్ పద్మారావు ఎన్నికపైనా హైకోర్టులో విచారణ జరిగింది. సికింద్రాబాద్ నుంచి 2018లో కాసాని జ్ఞానేశ్వర్‌పై పద్మారావు గెలిచారు. ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయంటూ 2019లో హైకోర్టులో కాసాని పిటీషన్ దాఖలు చేశారు.వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది.

## గత తొమ్మిది సంవత్సరాల మోడీ పాలనను గడపగడపకు చేరేలా అవగాహన కల్పించాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త:** గత తొమ్మిది సంవత్సరాలలో నరేంద్రమోడి ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు, అభివృద్ధిలో పాత్రను గడపగడపకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రస్థాయి కమిటీ నేతలకు సూచించారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ప్రభుత్వం ఇచ్చిన నిధులు, చేపట్టిన ప్రాజెక్టులు, చేసిన అభివృద్ధిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో బిజెపి నియమించిన రాష్ట్రస్థాయి కమిటీ సమావేశం రాష్ట్ర కార్యాలయంలో సీనియర్ నేత మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు ఇంద్రసేనారెడ్డితో పాటు సీనియర్ నేత చంద్రవదన్‌లు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిద జిల్లాలకు చెందిన ప్రతినిధులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రభుత్వం అవలంబిస్తున్న అసంబద్ధ విధానాలు, వైఫల్యాలను ఎండగట్టేలా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని సూచించారు. సెప్టెంబరు 17వ తేదిలోగా ప్రతి జిల్లా కేంద్రంలో డాక్టర్లు, ఇంజనీర్లు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని మార్గనిర్దేశనం చేశారు. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారం గురించి విశ్లేషించాలన్నారు. జిల్లా స్థాయి సమావేశాల్లో వివిధ రంగాల ప్రముఖులు, కుల సంఘాలు, వృత్తి సంఘాలు, డాక్టర్లు, ఇంజనీర్లు, రిటైర్డ్ అధికారులను భాగస్వామ్యం చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలన్నారు. కేంద్రంపై రాష్ట్రప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కరపత్రాల ద్వారా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు వివరించాలన్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాల పురోగతిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ముఖ్య మంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్సులో వివిధ శాఖల కార్యదర్శులు హాజరు అయ్యారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలు, తెలంగాణాకు హరితహారం, దశాబ్ది సంపద వనాలు, గొర్రెల పంపిణీ, బిసి, మైనార్టీలకు రూ.లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గృహ లక్ష్మి, దళిత బంధు, భూ పట్టాల పంపిణీ, సామాజిక భద్రతా ఫించన్లు, కారుణ్య నియామకాలు, నోటరీ భూముల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై కలెక్టర్లో సమీక్షించారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఇటీవల చేపట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో లక్ష్యానికి మించి మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్లను అభినందించారు. రాష్ట్రంలో తెలంగాణాకు హరితహారం కింద నిర్ధారించిన లక్ష్యాన్ని, దశాబ్ది సంపద వనాల కింద నిర్ధారిత లక్ష్యాలను పూర్తిచేయాల న్నారు. హరితహారం కింద చేపట్టాల్సి న ప్లాంటేషన్‌ను సెప్టెంబరు రెండవ వారంలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. నోటరీ స్థలాలను క్రమబద్ధీరణ కోసం సిఎం ఆదేశించిన జిఓ.84ను విడుదల చేయడం జరిగిందని, ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణ కోసం విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి, వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన విచా రించి క్రమబద్ధీకరణ చేయాలని ఆదేశించారు. జిఓనెంబరు.59 కింద ఇప్పటికీ నోటీసులు అందుకున్న వారి నుంచి రెగ్యులరైజేషన్‌కు నిర్ణయించిన మొత్తాన్ని జమ చేసేలా చర్యలుచేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలో కారుణ్య నియామకాలను వెంటనే పూర్తిచేయాలన్నారు. ఈసమావేశంలో పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవిందకుమార్, పశుసంవర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అదర్‌సిన్హా, పిసిసిఎఫ్ ఆర్ఎం.డోబ్రియాల్, యువజన సర్వీసుల శాఖ ముఖ్యకార్యదర్శి శైలజారామయ్యర్, రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి వెంకటేశం, రహదారులు, భవనాల శాక కార్యదర్శి శ్రీనివాసరాజు, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్‌బొజన, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్ రోస్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతిబుద్ధ ప్రకాష్, మున్సిపల్ శాఖ డైరక్టర్ పమేలా సత్పత్తి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ హనుమంతరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులు.. హాల్ టికెట్లు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు28:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులకు సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు జరగనున్న కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు టిఎస్‌పిఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. వేర్వేరు సబ్జెక్టు పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు... ప్రతి సబ్జెక్టు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని వెల్లడించారు. వీరు సబ్జెక్టు పరీక్షతో పాటు ఆ రోజు జరిగే జనరల్ స్టడీస్ పరీక్ష తప్పనిసరిగా రాయాలని స్పష్టం చేశారు. ఉదాహరణకు ఒక అభ్యర్థి మెకానికల్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ సబ్జెక్టులకు దరఖాస్తులు చేస్తే... ఆయా సబ్జెక్టుల పరీక్షలు జరిగే రెండు రోజులు జనరల్ స్టడీస్ పేపర్1 పరీక్ష తప్పనిసరిగా రాయాల్సి ఉంటుంది. మాక్ టెస్ట్‌ను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు కమిషన్ వెల్లడించింది.

## ప్రీతి మృతికి కారణమైన వ్యక్తిపై ఏం చర్యలు తీసుకున్నారు?

### పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయండి: ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు28:** వరంగల్‌కు చెందిన పీజీ విద్యార్థిని ప్రీతి మృతిపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎస్టీ ఉద్యోగుల సంఘం సంక్షేమ అధ్యక్షుడు మల్లయ్య రాసిన లేఖను హైకోర్టుకు ప్రజా ప్రయోజన పిటీషన్‌గా పరిగణలోకి తీసుకుంది. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేఖలో కోరారు.సిబిఐతో దర్యాప్తు చేయించాలని, సుప్రీంకోర్టు లేదాహైకోర్టు న్యాయమూర్తితో పర్యవేక్షించేలా చూడాలని మల్లయ్య లేఖలో కోరారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ప్రీతి మృతికి కారణమైన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని పేర్కొంది. సంఘటన జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తునకు సంబంధించిన పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో ర్యాగింగ్ నివారణకు సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను ఏ మేరకు అమలు చేస్తున్నారో చెప్పాలని పేర్కొంటూ తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**AT : TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**

**O. A. No. 319 of 2023**

Between:
HDFC Bank Ltd., ... Applicant
And
Mr. VN NARENDRA KUMAR .... Defendant/s

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **VN NARENDRA KUMAR, S/o. SHANKARVADHANI,** FLAT NO 201, VENKATADRI TOWERS, DOLLAR HILLS, PRAGATHI NAGAR, KUKATPALLY, HYDERABAD-500072
**Also at : VN NARENDRA KUMAR, C/o. PIRNAV SOFTWARE SOLUTIONS PVT LTD,** 8-3-320/1/8/S1, GROUND FLOOR, SRI SAI DWARAKAMAI APARTMENTS, SAI SARADHI NAGAR, YELLAREDDY GUDA, AMEERPET, HYDERABAD-500072
**Also at : VN NARENDRA KUMAR,** PNO-38 F NO-106 SRI VASTA NILAYAM, PRASANTHI GOLDEN HILLS, PRAGATHI NAGAR, KUKATPALLY, HYDERABAD-500081
**Also at : VN NARENDRA KUMAR, C/o.REACT MEDIA PVT LIMITED,** BEGUMPET, PRASANTH NAGAR, HYDERABAD-500016
**Also at : VN NARENDRA KUMAR,** 5TH FLOOR, PLOT NO 97, AYYAPPA SOCIETY, HYDERABAD-500082
**Also at : VN NARENDRA KUMAR, S/O K S NATARAJA SARMA,** 105254A/4 DODDA, PURAM STREET, TIRUPATI-517501. ....Defendant/s

Please take the summons in the above **O.A. No. 319/2023** filed by the applicant for recovery of money of **Rs.4192868.84/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **29-09-2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **29-09-2023** at **10.30** a.m. at **Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **18th of August, 2023.**

**(By order of the Court)**
**Signature of the Officer**
**Authorised to issue Summons**



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 735 of 2022**

BETWEEN
HDFC Bank Ltd., ...Applicant
AND
M/s. Devi Rice Traders & Another ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **M/s. Devi Rice Traders,** Rep. by its Managing Partner - Maheswaram Devendra, H. No. 8-3-168/M/11/3, Kalyan Nagar, Phase III, Mothi Nagar, Hyderabad, Telangana - 500045.
2. **Maheswaram Devendra,** S/o. Bhima Raj Maheswaram, H. No. 13-1-198/A/504, Sai Krupa Aprts, BSP Colony, Mothi Nagar, Near Royal Function Hall, Hyderabad, Telangana - 5000018.
3. **M. Naveen Prasad,** H. No. 8-3-168/M/11/3, Kalyan Nagar, Phase III, Mothi Nagar, Hyderabad, Telangnaa - 500045.

Please take the summons in the above **O. A. No. 735/2022** filed by the Applicant for Recovery of money of **Rs. 26,08,586.99/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA Telugu Daily"** and posted the matter to **03-10-2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **03.10.2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence
Given under my hand and seal of this Tribunal on this the **25th Day of August, 2023.**
(By order of the Tribunal)
**Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad**



తెలంగాణ ప్రభుత్వం
**వికారాబాద్ మునిసిపల్ కౌన్సిల్:: వికారాబాద్ జిల్లా**
Email:vikarabadmunicipality@gmail.com Fax: 08416253429
Phone: 08416252128, 08416200079

నం.MCV/E/88/2023 **కొటేషన్ ప్రకటన** తేది: 28.08.2023

క్రింది ఐటమ్‌లకు స్థానిక అధీకృత ఏజన్సీలు/సరఫరాదారులు/తయారీదారులు/ కాంట్రాక్టరుల నుండి సీల్డు కొటేషన్‌లు కోరబడుతున్నవి. క్ర.సం.1. కాంక్రీట్ (1:3:6) మరియు నామినల్ స్టీల్‌తో, పోల్‌సైజ్ (7'x4"x4") కొలతలతో చేయబడిన RCC పోల్స్, పోల్ యొక్క ధర, రవాణా, లోడింగ్, అన్‌లోడింగ్, వాటిని స్థానంలో స్థాపన వగైరాలతో సహా, సరఫరా, అందచేత మరియు ఫిక్సింగ్. యూనిట్‌లు : లేవు. 2. 5 అడుగుల ఎత్తు, 12 గేజ్ (2.6mm) 3"x3" ఓపెనింగ్స్‌తో ఐరన్ డైమండ్ మెష్, మెటీరియల్ ధర, రవాణా, లోడింగ్, అన్‌లోడింగ్ వాటి స్థానంలో స్థాపన వగైరాలతో సహా సరఫరా, అందచేత మరియు ఫిక్సింగ్. యూనిట్: Rmt. రెండింటి పరిమాణం :1. సీల్డు కొటేషన్‌లు మీరు 31-08-2023 వరకు దాఖలు చేయవచ్చును.

సం/- మునిసిపల్ కమిషనర్, వికారాబాద్ మునిసిపాలిటీ.

DIPR.No.5908-PP/CL/Advt/1/2023-24 తేది: 28.08.2023



hmda
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్.

**HMDA చట్టం, 2008 యొక్క 15(3) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన**
**(G.O.Ms.No.139, MA & UD విభాగం, తేది: 01.08.2023)**

G.O.Ms.No.288 MA & UD తేది 03.04.2008, సదరు సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1)చే అవసరమైన ప్రకారం, ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్ MDP-2021లో ఆమోదింపబడిన భూమి వినియోగానికి ఉద్దేశించబడిన దానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2008 (2008 యొక్క చట్టం సం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్ సెక్షన్ (1)చే సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, ప్రభుత్వం ఇందుమూలంగా క్రింద పేర్కొన్న ముసాయిదా మార్పు చేస్తోంది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ గ్రామం, యొక్క సర్వే నం.లు 121/AA, 121/AA/A/2 & 121/A యొక్క బహిరంగ భూమి మరియు ప్లాట్ నం.74 & 75లోని స్థలం, 6287.81 చ.మీటర్లు విస్తీర్ణం G.O.Ms.No.288 MA, తేది: 03.04.2008 ప్రకారం జారీ చేయబడిన ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్ 2021 అనుసరించి కన్సర్వేషన్ జోన్‌గా ఏదైతే ప్రస్తుతం ప్రత్యేకించబడిందో అది ఇప్పుడు నివాసిత వినియోగ జోన్‌గా ఉద్దేశించబడింది. పై సంబంధిత వివరాలు వెబ్‌సైట్‌లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో అందుబాటులో ఉన్నాయి.

DIPR.No.5878-PP/CL/Advt/1/2023-24, తేది: 28.08.2023 సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ తరఫున, HMDA

వార్త


అణ్వస్త్రాలు కాదు,
అన్న వస్త్రాలు ముఖ్యం.
- సాధి

-శ్రీశ్రీ

# జాడలేని వర్షాలు,కష్టాల్లో కర్షకులు

అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ప్రకృతి అన్నదాతలపై పగబట్టి వ్యవహరిస్తున్నది. ఈసారి కూడాకరవు రక్కసి తెలుగు రాష్ట్రాల్లో కొలువుతీరే పరిస్థితులు కన్పిస్తున్నాయి. తొలకరిలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు విత్తిన మెట్టపంటలు ఆ తర్వాత ఒక్కసారిగా కుంభవృష్టి కురియడంతో చాలా పంటలు దెబ్బతిన్నాయి. జులైలో ప్రతాపం చూపెట్టిన వరుణదేవుడు ఆగస్టులో పూర్తిగా కన్పించకుండాపోయేసరికి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మబ్బులు చూసి ముంతలో నీరు పారబోసుకున్నట్లుగా తయారైందని రైతులు వాపోతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా, లక్షలాది కోట్ల రూపాయలు పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వెచ్చిస్తున్నా ఆ ఫలాలు ఇంకా చేరవలసిన వారికి చేరడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి రైతులను నష్టాల ఊబి నుండి బయటపడేసేందుకు వెచ్చిస్తున్న వేలాది కోట్ల రూపాయల ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో, ఎవరిలో ఉన్నదో, సామాన్యులకు అర్థం కావడం లేదు.వ్యవసాయరంగం నానాటికీ నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఒకపక్క ప్రకృతి సహాయ నిరాకరణ, మరోపక్క తోటిమనిషి చేస్తున్న దగా,దోపిడీతో దేశవ్యాప్తంగా రైతులు కుదేలైపోతున్నారు. ఈ ఆలస్యంగానైనా వర్షాలు కురియడంతో వానాకాలం పంటలకు ఇబ్బంది ఉండదని రైతులు ఎంతో ఆనందించారు. రెట్టింపు ఉత్సాహంతో సాగుకు నడుంకట్టారు. జులైలో ఒక్కసారిగా ఊహించిన దానికంటే కుంభవృష్టి కురవడం కొన్ని ప్రాంతాల్లో వాగులు, వంకలతోపాటు నదులు పొంగిపొర్లడంతో పంటలకు కొంత దెబ్బతగిలింది. తెలుగురాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది.ఆ ఆటుపోట్లను తట్టుకొని పంటలను కొంతమేరకు కాపాడుకున్నా, మరికొన్ని ప్రాంతాల్లో మళ్లీ విత్తనాలు విత్తినా ఆగస్టులో గతంలో ఎన్నడూ లేని విధంగా వరుణదేవుడు ముఖం చాటేయడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. గత శతాబ్దకాలంలో తొలిసారిగా ఆగస్టులో తెలుగు రాష్ట్రాల్లో సాధారణ సగటు వర్షపాతంతో పోలిస్తే ముప్పైఐదు శాతానికి మించి లోటు ఏర్పడినట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. గతంలో 1899 ఆగస్టు నెలలో జాతీయ స్థాయిలో అత్యధిక లోటు నలభైశాతం కాగా, ఈయేడాది మరోసారి అదే పరిస్థితి పునరావృతం అయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వాస్తవంగా చూసినా నైరుతీరుతుపవనాలు ఈయేడాది ఆలస్యంగా దేశంలోకి ప్రవేశించడంతో జూన్ నెలలో కూడా వర్షపాతం లోటు నమోదైనా జులైలో అధికవర్షాలు కురవడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. కానీ ఆగస్టులో పరిస్థితి మరింత వికటించింది. వర్షాల జాడే లేకుండాపోయింది. ఆగస్టులో సాధారణ వర్షపాతం217.4 మిల్లీమీటర్లు కాగా ఈ యేడాది 170 మిల్లీమీటర్లు చేరుకొనే అవకాశం కన్పించడం లేదు. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆకాశంవైపు వానల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎందుకో ఏమోకానీ విత్తే దగ్గర నుంచి విక్రయించే దాకా రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. జులైలో కురిసిన వర్షాలు రైతులను అతలాకుతలం చేస్తే ఆగస్టులో కన్పించని వర్షాలతో ముఖ్యంగా మెట్టపంటలు భారీగా దెబ్బతిన్నాయి.అటు ప్రకృతి, ఇటు తోటిమనిషి చేస్తున్న దగాతో రైతులు కోలుకోలేకపోతున్నారు. అలాని పాలకులు వ్యవసాయానికి ఏమి చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు రైతుసంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అయితే మరో అడుగు ముందుకువేసి వ్యవసాయానికి అగ్రపీఠం వేసిందనే చెప్పొచ్చు.గతంలో ఎన్నడూలేని విధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు లాంటి పథకాలను ప్రవేశపెట్టింది. వాస్తవంగా ఇది రైతులకు కొంతలోకొంత ఊరటనిస్తున్నది.రైతులకు చేయూతనిచ్చేందుకు ఎన్నో పథకాలు ఆయా రాష్ట్రాలు ప్రవేశపెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పుకుంటూనేఉన్నది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఐదేళ్ల క్రితం ప్రకటించారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా కన్పిస్తున్నాయి. రెట్టింపు సంగతి దేవుడెరుగు. ధరలు పెంచడంతో పెట్టుబడి పెరిగిపోయింది. ఎన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితులు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. రోజురోజుకు రైతు కుంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది? మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు? పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి అపార నష్టం కలిగినప్పుడు ప్రభుత్వాలు ఇస్తున్న సహాయసహకారాలు ఏమేరకు రైతులకు అందుతున్నాయి? తదితర విషయాల జోలికి వెళ్తున్నట్లు కన్పించడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రైతులకు రుణసదుపాయం కల్పించడంలో అన్ని వ్యవస్థలు విఫలమవుతున్నాయి. చేసిన అప్పులు, వడ్డీలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని గతంలో కేంద్ర వ్యవసాయశాఖ నిర్వహించిన సామాజిక, ఆర్థిక అధ్యయనాల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూసాయి. ఈసారి పరిస్థితులు మరింత వికటించనున్నట్లు సంకేతాలు కన్పిస్తున్నాయి. దేశంలో ప్రస్తుత పరిస్థితులను బట్టి దాదాపు 289 జిల్లాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని అధికార వర్గాలే అంచనావేస్తున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించి,అన్నదాతలను ఆదుకొనేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

ప్రాచీన మూఢవిశ్వాసాలను అంటిపెట్టుకోక, నవ్య సత్యాల కోసం సంసిద్ధుడవై ఉండు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### దుష్టులతో ప్రమాదం

ఉప్పుకప్పురంబు ఒక్క పోలిక ఉండు అని వేమన చక్కని పోలికతో పద్యం చెప్పారు. మంచివారు, దుష్టులు చూడటానికి ఒక్క మాదిరిగానే ఉంటారు. అయితే దుష్టుడెవరో, మంచివాడెవరో తెలుసుకోవడం మాత్రం కష్టం. ఎందుకంటే దుష్టులకు మనవల్ల సహాయం కలసివచ్చినప్పుడు వినయవిధేయతలను ప్రదర్శిస్తూ కాళ్లవేళ్ల పడతారు. వాళ్ల అవసరం తీరిన వెంటనే నిటారుగా నిలిచి అహంభావాన్ని వెల్లడిస్తారు. చేసిన ఉపకారాన్ని విస్మరిస్తారు.సహాయం చేసిన వారిపట్ల కృతజ్ఞత చూపకపోగా, అపకారం చేయడానికి కూడా వెనుకాడరు. కావున ఇతరులకు సహాయం చేసేటప్పుడు తొలుత వారి స్వభావాన్ని బాగాపరిశీలించి సహాయం చేయాలి. లేకుంటే పాముకు పాలు పోసి, దాని విషాన్ని పెంచినట్లు అవుతుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### తెలుగు వెలుగు

యేటా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మక పురస్కారమయిన జాతీయ అవార్డు ఈసారి మొట్టమొదటిసారిగా రెండ కెలకు చేరుకోవడం తెలుగువారికెంతో గర్వకారణం. నిజానికి పాన్ ఇండియా మూవీస్ ఎదుగుదలకు టాలీవుడ్ పాత్ర ఎంతో కీలకం అంటే అతిశయోక్తికాదు. ఈ 69వ నేషనల్ పురస్కారం ఉత్తమ నటుడు ఐకాన్‌స్టార్ అల్లుఅర్జున్‌కి రావడం ప్రతి గుండె పరవశిస్తుంది. ఇన్నాళ్లు అందని ద్రాక్షగా వున్న ఉత్తమ నటుడు వెలితికి చరమగీతం పాడారు.భారతదేశం ప్రకటించిన జాతీయ అవార్డులు పొందిన అందరికీ ప్రత్యేక అభినందనలు.

-ఆర్. వెంకటేష్ చరణ్, బెంగళూరు

### ఆకలి, పేదరికంలేని దేశం సాధ్యమేనా?

అన్నదాతల ఆత్మహత్యలు,విద్యార్థుల ఆత్మహత్యలుఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఏ దినపత్రికన చూసినా వారిద్దరి బలవన్మరణాలు లేని రోజు కనిపించడంలేదు. అయినా పాలకులకు చిత్తశుద్ధితో ఆత్మహత్యలను అరికట్టే ప్రణాళిక లేదు. ఎంతసేపూమళ్లీ అధికారంలోకి ఎలా వస్తామనే యావ తప్ప మేము ఎంత మంది అన్నార్థుల బాధలు తీర్చామన్న ధ్యాస లేకుండా ఎన్నికల్లో కోట్ల రూపాయలు వృధాగా ఖర్చు చేస్తున్నారు. అడిగే నాధులెవ్వరు లేరు. ఎన్నికలే ఒక వ్యాపారం అయినవి. కావున పెట్టిన ఖర్చులకు పదింతలు దండుకోవడానికి నానా యాతన పడుతున్నారు తప్ప సామాన్యుల ఉన్నతికి ప్రణాళికల గురించి ఇసుమంత కూడా ఆలోచించడం లేదు. కొత్త తరం నవ్యనూతన ప్రజాపక్ష రాజకీయాలకు నాంది పలకాలి. రాజనీతిజ్ఞులే రాజ్యమేలాలి.

-గడీల సుధాకరరెడ్డి, హైదరాబాద్

### ధరలు సక్రమంగా ముద్రించాలి

నేడు కొందరు ఉత్పత్తిదారులు తమ సరుకును మార్కెట్‌లోకి విడుదల చేసే ముందు వాటి ప్యాకింగులపై ధరలు, గడువు తేదీలను సక్రమంగా ముద్రించడం లేదు.ముఖ్యమైన ఈ సమాచారాన్ని కొందరు కావాలనే చీమ తలకాయ అంత సూక్ష్మరూపంలో కళ్లకు కనిపించని విధంగా ముద్రిస్తూ తెలియని విషయాలను మాత్రం తాటికాయ సైజులో ముద్రిస్తారు. మరికొందరు ధరల కాలమ్ వదిలిపెట్టి, వెనుకవైపు చూడమంటారు. అక్కడ ఎమ్బాసింగ్ పద్ధతిలో అదే రంగులో కలిసిపోయే విధంగా ముద్రిస్తారు. దీని వలన ఒక్కోసారి కొనుగోలు దారులు సరిగా చూసుకోకుండా, స్థానిక విక్రేతల నుండి పాత స్టాకును తీసుకోవటమో, వాటికి అధిక ధరలు చెల్లించటమో జరుగుతుంది.కనుక ప్రభుత్వం వాటి ధరలు, సరుకు గడువు తేదీలను వినియోగదారులకు కనిపించే కనీస సైజులో ముద్రించాలి..

-టి. సాంబశివరావు, నరసరావుపేట

### అభ్యర్థుల సెలక్షన్లు?

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో 119 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం దాదాపుగా ప్రతి నియోజకవర్గంలో నుండి జాతీయ స్థాయి రాజకీయ పార్టీలు, రాష్ట్రస్థాయి ప్రాంతీయ పార్టీలు అన్ని విధాలుగా ఆర్థిక, సామాజిక,రాజకీయ కోణంలో క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థుల ఎంపిక కోసం సిద్ధం అవుతున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు ఆయా నియోజకవర్గాల్లోకార్యకర్తలసలహాలు,సూచనలు, అనుభవాలను ఆలోచించి, అభ్యర్థుల ఎంపిక కోసం సిద్ధం అయ్యాయి. రాష్ట్రంలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ అధ్యక్షులు 119 అసెంబ్లీ స్థానాలలో దాదాపుగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు, కొత్తవారితో కలిపి 105 నుండి 115 మంది పేర్లు ప్రకటించడం జరిగింది. పార్టీ ప్రకటించిన అభ్యర్థులు ప్రచారం కోసం కూడా సిద్ధం అవుతున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### బెల్టు షాపులు?

రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మరీ ముఖ్యంగా మండల కేంద్రాల్లో బెల్టుషాపుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఈ మధ్యనే ప్రతి వైన్‌షాపులకు రెండు లక్షల రూపాయలను టెండర్ వేసి పొందడం జరిగింది. బెల్ట్‌షాపుల వలన వైన్స్‌షాపులు గిరాకీ తగ్గుతుంది. బెల్టు షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చి ఎక్కడ బెల్టుషాపులు తెరవకుండా ఉండే విధంగా ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ చేసి బెల్ట్‌షాపులను రద్దు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మన తెలుగు భాషను మనమే రక్షించుకోవాలి

**అంతర్జాతీయ భాషగా ఉద్యోగావకాశాలకు వీలుగా మారిన ఆంగ్లభాషను నేర్చుకుంటూనే తెలుగు ప్రాభవాన్ని కొనసాగించాలి. బెంగాలీ, తమిళ, మరాఠీ, మలయాళ భాషలు తమ అస్తిత్వాన్ని కొనసాగిస్తున్నాయి. ఎన్ని మార్పులొచ్చినా, ఆంగ్ల ఆధిక్యత కొనసాగుతున్నా ఈ భాషలు తమ ఉనికిని, వైభవాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నాయి. ఆంగ్లమే శరణ్యమని, ఆంగ్లబోధనతో ఇతర భాషలకు చెదలు పట్టించిన మెకాలే విధానాన్ని వంటబట్టించుకుని, మన మాతృభాష తెలుగును విస్మరించడం మనం కూర్చున్నకొమ్మను మనమే నరుక్కోవడం వంటిది. ఇకనైనా మేల్కొనాలి. తెలుగు ఘనతను చాటిచెప్పాలి. తెలుగు వైభవాన్ని పునరావృతం చేయాలి.**



సుంకవల్లి సత్తిరాజు

స్పష్టమైన, అర్థవంతమైన సులభమైన భావ ప్రకటనల మూలం 'భాష'. భాషలకు లిపి ప్రాణం. భాషకు అక్షరం ఆధారం. లిపి లేని భాషలు నోటి మాటలకే పరిమితం. ఇవి కేవలం కొద్ది శాతం మందికి మాత్రమే పరిమితం. భాషలకు లిపి తోడైతే విస్తృతమైన ప్రాచుర్యం పొందగలవు. మన ఆచార వ్యవహారాలు, మన సంస్కృతీ సాంప్రదాయాలు బాహ్యప్రపంచానికి తెలియాలంటే మన భావాలను, ఆలోచనలను, గత చరిత్రను గ్రంథస్తం చేయాలి. గ్రంథాల రూపంలో నిక్షిప్తం కాబడ్డ అక్షరాల సముదాయం జ్ఞానంలా రూపాంతరం చెంది, పాఠకులకు దగ్గరై, మన చరిత్ర వివిధ మాధ్యమాల ద్వారా ప్రపంచానికి చేరువవుతుంది. అందుకే భాషలు మన చరిత్రకు ప్రతీకలు. ప్రపంచంలో ఏడువేలకుపైగా భాషలున్నాయి. ప్రపంచంలో రమారమి బిలియన్నర మంది ప్రజలు ఆంగ్లం మాట్లాడతారు. మాండరిన్ చైనీస్‌ను సుమారు బిలియన్ మంది ప్రజలు మాట్లాడతారు. స్పానిష్‌ను 548 మిలియన్ల మంది, ఫ్రెంచ్‌ను సుమారు 270 మిలియన్ల మందికిపైగా మాట్లాడతారు. బెంగాలీ, రష్యన్, పోర్చుగల్ వంటి భాషలు తర్వాత స్థానంలో ఉన్నాయి. మరాఠీ భాషను 9.9 కోట్ల మంది, తెలుగు భాషను 9.5 కోట్ల మందికి పైగా ప్రజలు మాట్లాడతారు. సుమారు 200 దేశాల్లో కోట్లాది మంది ప్రజలు వేలాది భాషలు మాట్లాడతారు.100 కోట్ల మందికి పైగా మాట్లాడే మాండరిన్ భాష సింగపూర్, చైనా దేశాల అధికార భాష. భారతదేశంలో అత్యధికులు మాట్లాడే భాషగా, జాతీయ భాషగా హిందీ పరిగణించబడుతున్నది. మన పొరుగు దేశాల్లో కూడా హిందీ మాట్లాడేవారున్నారు. స్పానిష్ భాషను ప్రపంచంలో 20 దేశాల్లో 50 కోట్ల మందికిపైగా ప్రజలు మాట్లాడతారు. ప్రపంచంలో మాండరిన్ చైనీస్, స్పానిష్, ఇంగ్లీష్, హిందీ, పోర్చుగీసు, బెంగాలీ, రష్యన్, జపనీస్ వంటి భాషలను అత్యధికంగా మాట్లాడుతున్నట్లు తాజా గణాంకాలు సూచిస్తున్నాయి. దేవభాషగా పిలవబడుతున్న సంస్కృతి ప్రపంచంలో ఒక పురాతన భాష. సంస్కృతం మాట్లాడేవారి సంఖ్య 25వేల కంటే తక్కువ. ఇది భారత జనాభాలో కేవలం ఒక శాతం మాత్రమే. కర్ణాటకలోని మత్తూరు గ్రామంలో ఈనాటికీ అందరూ సంస్కృతం మాట్లాడతారు. మత్తూరు గ్రామం భారతదేశంలో సంస్కృతం మాట్లాడే ఏకైక గ్రామంగా పేరొందింది.భాషల చరిత్రను క్లుప్తంగా వివరించడం సాధ్యంకాదు. మన ఆలోచనలను ఇతరులకు వ్యక్తపరచడానికి వినియోగించే ఒక అర్థవంతమైన మాధ్యమం భాష. భారతదేశంలో మనుగడలో ఉన్న సుమారు 200 భాషలను రెండు విధాలుగా వర్గీకరించడం జరిగింది. ఆర్యభాషలు, ద్రవిడ భాషలు. ఉత్తరభారతదేశంలోని భాషలను ఆర్యభాషలుగా, దక్షిణ భారత దేశంలోని భాషలను ద్రవిడ భాషలుగా పిలుస్తారు. భాషలకు లిపి కనిపెట్టిన తర్వాత వాటి ప్రాధాన్యత పెరిగింది. భావ వ్యక్తీకరణకు సైగలు, వివిధ రకాల సంకేతాలు వినియోగపడేవి. అయితే వీటి వలన ఏర్పడిన అసౌకర్యాన్ని అధిగమించడానికి వివిధ రకాల భాషలు వాడుకలోకి వచ్చి, వాటికి లిపి కనిపెట్టడం జరిగింది. ప్రపంచంలో ఎన్నోభాషలున్నాయి. వీటిలో కొన్ని మాత్రమే ప్రాచుర్యం పొందాయి. మన భారతదేశం విభిన్న భాషలకు నిలయం. భాషావైవిధ్యం గల భారతీయ సమాజంలో కొన్ని రాష్ట్రాల్లోని భాషలు వాటికున్న ప్రాచీన చారిత్రక నేపథ్యం ఆధారంగా ప్రాచీన హోదా సంపాదించాయి. అందులో తెలుగు భాష ఒకటి. తెలుగు భాషకు ప్రాచీన హోదా దక్కడంలో ఆలస్యమైనా తుదకు ఆమైలురాయిని కూడా అధిగమించి, అనుకున్న లక్ష్యం సాధించడంలో సఫలీకృతమైనది. తెలుగు ప్రజలు వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ వేర్వేరు యాసల్లో భాషను వినియోగిస్తున్నప్పటికీ, భావాన్ని వ్యక్తీకరిస్తున్నప్పటికీ వారంతా తెలుగు భాష మాట్లాడే ప్రజలే. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒక్కటే. తెలుగు భాషకున్న వైభవం చరిత్ర చాటి చెబుతున్నది. త్రిలింగ అనే పదం నుంచి 'తెలుగు' ఏర్పడిందని పరిశోధకుల అంచనా. కొన్ని ప్రాచీన




గ్రంథాల్లో తెలుగు పదాలు ఉన్నట్లు అంచనా. క్రీస్తుశకం ఆరవ శతాబ్దం నుండే తెలుగు మనుగడలో ఉందని కొందరు, 11 వ శతాబ్దంలో తెలుగు ముద్రితమైనదని మరికొందరు తెలుగు భాష 2400 సంవత్సరాల కిందటే అస్థిత్వంలో ఉందని ఇంకొందరు చెబుతారు. ఏదిఏమైనప్పటికీ తెలుగుభాషకు అత్యంత ప్రాచీన చరిత్ర, వైభవం ఉన్నమాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అధికార భాషగా చెలామణి అవుతూ, హిందీ, బెంగాలీ వంటి భాషల సరసన ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో మాట్లాడే భాషగా తెలుగు భాష వాసికెక్కింది. యానాంలోకూడా తెలుగు అధికార భాషగా ఉంది. ఇతర రాష్ట్రాల్లో కూడా అల్పసంఖ్యాక భాషగా తెలుగు తన ఉనికిని చాటుతున్నది. విద్య,ఉపాధి అవకాశాలకోసం ఇరు తెలుగు రాష్ట్రాల నుండి అనేక మంది యువత వలసబాట పట్టడంతో అమెరికాలో తెలుగుభాష విస్తృతంగా, వేగంగా వ్యాప్తి చెందుతున్నది. ఇతర దేశాల్లోని తెలుగువారు తెలుగును గౌరవిస్తుంటే, తెలుగునేలపై తెలుగు అపహాస్యానికి గురవుతున్నది. తెలుగు మాట్లాడటం నేరమన్న భావన ప్రబలడం హాస్యాస్పదం. తెలుగుభాష పరిరక్షణ ప్రతి తెలుగువాడి బాధ్యత. తెలుగుదనాన్ని ఆస్వాదించకుండా కేవలం ఆంగ్లాన్ని నెత్తినెట్టుకొని ఆరాధించడం భావదారిద్ర్యం అనక తప్పదు.భారతదేశం గుర్తించిన ఆరు ప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. కన్నడ, ఒడియా, మలయాళం, సంస్కృతం వంటి భాషలతోపాటు తెలుగు అత్యంత ప్రాచీన భాషగా గుర్తించబడింది. ఇప్పటికే ప్రపంచంలో వేలాది భాషలు అంతరించిపోయాయి. భారతదేశంలో కూడా పలు భాషలు అంతరించడానికి సిద్ధంగా ఉన్నాయి. రాబోవు కొద్దికాలంలో మన దేశంలో హిందీ, మలయాళం, తమిళం, బెంగాలీ వంటి కొద్ది భాషలు మాత్రమే మిగులుతాయి. తెలుగు భాష కేవలం మాట్లాడుకోవడానికే తప్ప మరేఇతర అవసరాలకు పనికిరాకుండా పోవడానికి మనం మన భాషపట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే కారణమవుతున్న సంగతిని విస్మరించరాదు. మనదేశంలోనే కాకుండా ప్రపంచంలోని పలుదేశాల్లో మాతృభాషలు అంతరించిపోతున్నాయి. తెలుగు భాష గ్రాంథిక భాషా ప్రకంపనలతో చిన్నాభిన్నమైపోతుందనే ఆవేదనతో గతంలోనే పలువురు భాషాభిమానులు వ్యావహారిక భాషా వ్యాప్తికి విశేష కృషి చేశారు.అటువంటి వారిలో ముఖ్యుడు బహుభాషా కోవిదుడు, వక్త, విద్యావేత్త,ఉపాధ్యాయులు,సంఘసంస్కర్త, వ్యావహారిక భాషోద్యమానికి మూలస్తంభమైన గిడుగు వేంకట రామ్మూర్తి. తెలుగుభాష చాలా ప్రాచీనమైనదైనప్పటికీ తెలుగులో పురాణైతిహాసాలు, పాఠ్యాంశాలు గ్రాంథిక భాషలో లిఖించడం వలన అవి సామాన్య జనవాహినికి చదవడానికి కష్టసాధ్యంగా ఉండేవి. కవివర్యులకు, రచయితలకు మాత్రమే గ్రాంథిక భాష సౌలభ్యంగా ఉండేది. ఇలాంటి అర్థం కాని సంస్కృత పదాలతో, పద్యాలతో కొరకరాని కొయ్యగా మారి తెలుగు జనాలకు దూరమవుతున్న తెలుగును సామాన్యులకు, విద్యార్థులకు అర్థవంతమైన పద్ధతిలో వ్యావహారిక శైలిలో రూపొందించి, తెలుగుభాషను తెలుగు హృదయాలకు చేరువ చేయాలన్న తపనతో విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి తెలుగు భాషాభిమానాలకు అత్యంత ప్రీతిపాత్రుడు. గిడుగు వేంకట రామ్మూర్తి తెలుగుభాషకు చేసిన అనితర సాధ్యమైన,అనిర్వచనీయమైన సేవలకుగుర్తింపుగా ఆయన జయంతి ఆగస్టు 29వ తేదీని 'తెలుగుభాషాదినోత్సవం'గా జరుపుకోవడం గిడుగు వారికి చంద్రునికో నూలుపోగులా మనమిచ్చే చిరుసత్కారం. తెలుగు కోసం, తెలుగు భాషా వికాసం కోసం పరితపించిన భాషాప్రియుల ఆవేదనను నేటి యువత అర్థం చేసుకోవాలి. తెలుగుదనంలోని గొప్పదనాన్ని తెలుసుకోవాలి. అష్టావధాన, శతావధాన, సహస్రావధాన ప్రక్రియలు ఇతర భాషల్లో కానరాని విశిష్టతలు. ఇవి పండిత, పామరులను రంజింప చేసే అద్భుతమైన తెలుగుభాషా ప్రక్రియలు. ఇంతటి మహత్తరమైన తెలుగుభాషా శిఖరం పరభాషా వ్యామోహంతో శిధిలమై, కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. తెలుగుభాష పట్ల చూపుతున్న నిర్లక్ష్యం, నిర్లిప్తత తెలుగుజాతి వారసత్వ సంపదను క్షీణింపచేస్తున్నది. ఆంగ్లభాషను అభ్యసించడంలో తప్పులేదు. అంతర్జాతీయ భాషగా ఉద్యోగావకాశాలకు వీలుగా మారిన ఆంగ్లభాషను నేర్చుకుంటూనే తెలుగు ప్రాభవాన్ని కొనసాగించాలి. బెంగాలీ, తమిళ, మరాఠీ, మలయాళ భాషలు తమ అస్థిత్వాన్ని కొనసాగిస్తున్నాయి. ఎన్ని మార్పులొచ్చినా, ఆంగ్ల ఆధిక్యత కొనసాగుతున్నా ఈ భాషలు తమ ఉనికిని, వైభవాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నాయి. ఆంగ్లమే శరణ్యమని, ఆంగ్లబోధనతో ఇతర భాషలకు చెదలు పట్టించిన మెకాలే విధానాన్ని వంట బట్టించుకుని, మన మాతృభాష తెలుగును విస్మరించడం మనం కూర్చున్నకొమ్మను మనమే నరుక్కోవడం వంటిది. ఇకనైనా మేల్కొనాలి. తెలుగు ఘనతను చాటిచెప్పాలి. తెలుగు వైభవాన్ని పునరావృతం చేయాలి. ●

# అపహాస్యం అవుతున్న ఉత్తరకొరియా

**కనుమ ఎల్లారెడ్డి**

ఇటీవల కాలంలో ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహం ప్రయోగం చేస్తుండటం, అవి విఫలం కావడం తెలిసిందే. ఈ ప్రయోగాలు ఎందుకు చేస్తుంది అంటే కేవలం దక్షిణ కొరియాను భయభ్రాంతులను చేయడానికి ఈ నిఘా ఉపగ్రహాల ప్రయోగం జరిగి ఉండొచ్చు.ఉత్తర కొరియా ఈ విధంగా భయానికి గురిచేయడానికి కారణం అమెరికా, జపాన్, దక్షిణ కొరియా మొదలగుదేశాలు వాషింగ్టన్‌లో సమావేశం కావడం ఉత్తర కొరియా జీర్ణించుకోలేకపోతున్నది అనే విషయం స్పష్టం. ఈ దేశాలకు అమెరికా అండ ఉండటం కూడా ఉత్తర కొరియా మండిపడుతోంది. అందు నిమిత్తమే తన బలాన్ని చూపించుకోవాలనే మిషతో ఉపగ్రహాల ప్రయోగం చేస్తుందనేది స్పష్టం. ఈ నిఘా ఉపగ్రహాల వలన దక్షిణ కొరియాను ఇబ్బందులపాలుచేయడమే. ముఖ్యంగా అమెరికా, జపాన్, దేశాలు ఉత్తర కొరియా చేసే ప్రయోగాలను అంతగా లెక్కపెట్టవు. ఉత్తర కొరియా చేస్తున్న నిఘా ప్రయోగాలు ఐక్యరాజ్యసమితి తీర్మానాలను ఉల్లంఘిస్తోందని జపాన్ ప్రధాని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని అమెరికా కూడా ఖండించింది. ఉత్తర కొరియా అనవసరంగా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతుందని దేశాల మధ్య ఏవైనా సమస్యలు ఉంటే స్నేహపూర్వకంగా, దౌత్యమార్గాల్లో చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించింది. వాషింగ్టన్‌లో సమావేశం నిర్వహిస్తున్న తరుణంలోనే ఉత్తర కొరియా నిఘా ప్రయోగం చేయడం దాని స్వభావాన్ని తెలుపుతోంది. ఇది భయపెట్టే సంఘటన తప్పా మరేమికాదని ఆయా దేశాలు వ్యాఖ్యానించాయి. ఉత్తర కొరియా మొదటి ప్రయోగం విఫలమైన తరుణంలో,రెండోసారి కూడా విఫలమైంది.ఈ విషయం ఉత్తర కొరియా అంతరిక్ష కేంద్రం వెల్లడి చేసింది. రాబోయే అక్టోబర్ మాసంలో మూడవసారి ప్రయోగానికి సంసిద్ధమైనట్లు భోగట్ట. ఇలావరుస విఫల ప్రయోగాలతో ఉత్తర కొరియా రాకెట్లు విఫలం కావడం ఆ దేశానికే అంతుపట్టడం లేదు. సహజంగా శత్రుదేశమైనదక్షిణ కొరియా, ఉత్తర కొరియా పట్ల తీవ్ర నిరసన తెలియచేసింది. ఆ దేశ నిరసన వల్లే మా ప్రయోగాలు క్షీణించాయని ఉత్తరకొరియా భావిస్తోంది. నిఘా ఉపగ్రహం గతవారం విఫలమైంది. ఉత్తర కొరియా చేపట్టిన రాకెట్లు సాంకేతిక లోపం కారణంగా విఫలమైందని ఆ దేశ కె.సి.ఎన్.ఏ వార్తా సంస్థ తెలియచేసింది. ఉత్తర కొరియా చేపడుతున్న అణు,రాకెట్ ప్రయోగాలు జపాన్ కాని, అమెరికాను కాని, దక్షిణ కొరియాను కానీ ఏమి చేయలేవని ఆ దేశం తన ప్రాబల్యం, బలం చూపాలనే ధోరణి కనిపిస్తుందనేది స్పష్టంగా తెలుస్తోంది. ఎంత చేసినా ఉత్తర కొరియా, దక్షిణ కొరియాపై దాడి చేయాలని ఆ దేశాన్ని అస్థిరపరచాలని అక్కడ అభివృద్ధి జరగకూడదని తలంపుతోనే ఉంది. దక్షిణ కొరియాకు అండగా అమెరికా ఉండటం, మరోవైపు జపాన్ సైతం అండగా ఉండటంతో ఉత్తర కొరియా వెనక్కి తగ్గినట్లు కనిపిస్తూనే, తమ బలం అపారమని నిఘా ఉపగ్రహాల ప్రయోగం చేస్తుందనేది తెలుస్తోంది. ఏతావాత ఉత్తర కొరియా ఆసియా ఖండంలో తన ప్రాబల్యం చూపాలనే ధోరణిలో కనపడుతోంది. ఈ దిశలోనే అటు చైనాకు దగ్గర కావడం, ఇటు రష్యాకు స్నేహ హస్తం అందించడం చేస్తోంది.రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వలన ఎంతో నష్టం జరిగింది, జరుగుతున్నది. ఇది అన్ని దేశాలకు తెలిసిన సత్యం. ఇది చూసి కూడా దేశాలపై ఉపగ్రహ, అణుప్రయోగాలు చేయడం ఉత్తరకొరియాకు తగదు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో మూడోదేశం తలదూరిస్తే మాత్రం పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయి. ఏరికోరి యుద్ధం తెచ్చుకోవడం, అణుప్రయోగాలు చేయడం, ఉత్తర కొరియాకు తగదు. ఈ దిశలో ఉత్తర కొరియా చేపట్టిన ప్రయోగాలు విఫలమైనవి. కనుక ఏ ప్రమాదం లేదు.ఒకవేళ అవి విజయవంతం అయి ఉంటే ఉత్తర కొరియాకు అడ్డూఅదుపు ఉండేదికాదు. అది పేట్రేగిపోయి ఉండొచ్చు.నిఘా ఉపగ్రహం విఫలం అయినందుకు ఉత్తర కొరియా తగిన కారణాలు అన్వేషిస్తుంది. ఏమైనా ఉత్తర కొరియా నిఘా ప్రయోగాలు విఫలం కావడం విశ్వంలో అది అపహాస్యం లేదా అభాసుపాలు కావడం జరుగుతోంది. ఇంతటితో ఉత్తర కొరియా ప్రయోగాలు ఆపితే సరిలేకపోతే పరిస్థితులు భయానకంగా ఉంటాయి. ఉత్తర కొరియా ఇక ముందు ఇటువంటివి చేయకుండా ఏదైనా సమస్య ఉంటే దేశాల మధ్య సఖ్యతతో పరిష్కరించుకోవాలని, అణుప్రయోగాలు, ఉపగ్రహ నిఘాలు దాదాపు నిలుపుదల చేస్తుందని ఆశిద్దాం. ●

# పాఠశాలల్లో క్రీడలకు కొరవడుతున్న ప్రాధాన్యత

**అంకం నరేష్**

ఆకుపచ్చ మైదానాల నుంచి చిన్నారులను మెడబట్టి మార్కుల మాయాలోకంలోకి గుంజుకుపోతున్న సమకాలీన భారతంలో క్రీడలకు పూర్తిగా మంగళం పాడేసిన పాఠశాలలెన్నో ఉన్నాయి. వారానికి కనీసం రెండు పిరియడ్లు చిన్నారులకు వ్యాయామ విద్య నేర్పించాలన్న నిబంధన అత్యధిక బడుల్లో ఆచరణకు నోచుకోవడం లేదు. బట్టీ చదువులతో ర్యాంకులు తెచ్చుకునే తాపత్రయంలో ప్రైవేట్ విద్యాసంస్థలు పిల్లలను శారీరకంగా, మానసికంగా బలిష్టంగా తీర్చిదిద్దే వ్యాయామ విద్యకు కాలనిర్ణయపట్టికలో చోటు కల్పించడం లేదు. విద్యార్థులకు క్రీడలను ప్రాథమిక హక్కుగా గుర్తించాలంటూ 2018లో సుప్రీంకోర్టులో వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం నేటికీ కార్యరూపం దాల్చలేదు. అలాగే దశాబ్దం క్రితం జాతీయ వ్యాయామ విద్య వినోద ప్రణాళిక రూపుదిద్దుకున్నా అది దస్త్రాల్లోనే మిగిలిపోతున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి రోజున ప్రతి యేడాది క్రీడల దినోత్సవం జరుపుకుంటున్నాం. అన్నింట్లో గెలవడం ఆనందకరమే కానీ ఓటమి నుంచి నేర్చుకోవడం అంతకంటే అవసరం అన్న ఆయన స్ఫూర్తి మాటలు క్రీడాకారులందరికీ ఆచరణీయం. వ్యాయామ విద్యతో భావితరాన్ని బలోపేతం చేయాలని 1948లో తారాచంద్ కమిటీ సృష్టీకరించింది. తదానంతరం కుంజ్రు, సిడి దేశముఖ కమిటీలు దీన్ని సమర్థించాయి. ఆటలకు దూరమవుతున్న బాల్యం పోనుపోను మానసికంగా శారీరకంగా దుర్బలమవుతున్నది. ముఖ్యంగా ప్రభుత్వ బడుల్లో ఆటస్థలాలు, క్రీడా పరికరాలు, శిక్షకులు లేక కునారిల్లుతున్నాయి. అడ్డూఅదుపు లేకుండా సాగుతున్న పట్టణీకరణ పాఠశాల క్రీడా మైదానాలను మింగేస్తున్నది. దేశంలోని దాదాపుగా 40 శాతం పాఠశాలల్లో ఆటస్థలమే లేదు. పాఠశాల స్థాయిలో క్రీడలకు మార్కులు లేకపోవడం వల్ల వాటి పట్ల తల్లిదండ్రులు గాని విద్యార్థులు గాని ఆసక్తి చూపడం లేదు. శిక్షణ ఇచ్చే వ్యాయామ ఉపాధ్యాయుల కొరత వేధిస్తుంది. చాలా రాష్ట్రాల్లో ఐదో తరగతిలోపు ప్రాథమిక పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు లేవు. చాలా ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కావడం లేదు. కొన్ని రాష్ట్రాలలో క్రీడాభివృద్ధి సంస్థలు, ఆయా క్రీడా సంఘాలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారడం వల్ల ఆట గురించి ఏమాత్రం అవగాహన లేనివారు బంధుప్రీతి, పక్షపాతంతో దేశంలోని క్రీడలను పాతాళంలోకి తొక్కియ్యడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. 2019లో ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని



ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో వ్యాయామం, క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించింది. మూడేళ్లు గడిచినా ఆ ఉద్యమ స్ఫూర్తిని రాష్ట్రాలు అందిపుచ్చుకోలేదు. విద్యార్థులకు క్రీడలను ప్రాథమిక హక్కుగా గుర్తించాలంటూ న్యాయవాద విద్యార్థి క్రీడ పరిశోధకుడు కనిష్క పాండే 2018లో సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యందాఖలు చేశారు. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం సీనియర్ న్యాయవాది అయిన గోపాల్‌శంకర్ నారాయణను కోర్టు సహాయకుడిగా నియమించింది. ఆయన విద్యా, క్రీడలు తదితర రంగాల ప్రముఖులతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలతో సమగ్ర నివేదికను రూపొందించారు. కేవలం క్రీడలు అనే పదానికి పరిమితం చేయకుండా మొత్తంగా వ్యాయామ విద్యనే ప్రాథమిక హక్కుగా గుర్తించాలని ఎక్కువ మంది అభిప్రాయపడినట్లు తన నివేదికలో వివరించారు. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు ఆటలు తప్పనిసరి చేయాలని, ప్రతిపాఠశాలలో క్రీడలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, క్రీడలను ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో రోజుకు 90నిమిషాల పాటు పిల్లలతో తప్పనిసరిగా ఆటలాడించాలని వ్యాయామ అక్షరాస్యత వృద్ధికి జాతీయస్థాయిలో ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన తదితర సిఫార్సులతో ఈయన తన నివేదికను సమర్పించారు. అలాగే వ్యాయామ విద్యను విద్యావిధానంలో భాగంగా మార్చేందుకు నేషనల్ ఫిజికల్ లిటరేసి మిషన్‌ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. కానీ నేటివరకు అతని సిఫార్సులను అమలు కావడం లేదు. చదువులంటే కేవలం పుస్తకాలతో కుస్తీపట్టడంకాదు.బాలలసంపూర్ణ ఎదుగుదలకు బాటలు పరుచును.ఆటలు ఆడటం ద్వారా బృంద స్ఫూర్తి, సహనం, చురుకుదనం,ఏకాగ్రత, పోరాటపటిమ, క్రమశిక్షణ, కొత్తగా లోచించడం వంటి లక్షణాలను పెంపొందించును. మన ప్రాచీన విద్యావిధానంలో వ్యాయామ,యుద్ధవిద్యలకుప్రముఖ స్థానం ఉండేది.విలువిద్య, వేట, కత్తిసాము, గుర్రపుస్వారి,వంటివి బాల్యం నుంచే పాఠాల్లో భాగమయ్యేవి. యోగ నేర్చుకోవడం విద్యార్థుల ప్రణాళికలో ఉండేది. ఫలితంగా పిల్లల్లో శరీరక దారుఢ్యంతోపాటు మానసిక దృఢత్వం అలవాడేవి. ప్రస్తుత విద్యావిధానంలో అవన్నీ భాగంకావాలి. నూతనంగా తయారు చేస్తున్న జాతీయ పాఠ్యప్రణాళిక చట్రంలో క్రీడలకు చోటు కల్పించి పక్కాగా అమలయ్యేలా చూడాలి. గోపాల్ శంకర్ నారాయణ నివేదిక సూచనలను దేశమంతటా అమలుపరచాలి. తెలంగాణలోని పాఠశాలల్లో వ్యాయామ విద్యను తప్పనిసరి చేస్తామన్న రాష్ట్రప్రభుత్వం ఆ దిశగా నూతన క్రీడావిధానాన్ని రూపొందించి అమలుపరచాలి. రోజుకుకనీసం గంటవ్యాయామం చిన్నారులకు చాలామేలు చేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తున్నది. ఆ మేరకు పాఠశాలల్లో క్రీడా వసతుల కల్పన, పీఈటీల నియామకం జరగాలి. ●

# తైవాన్ అధ్యక్ష రేసులో ఫాక్స్‌కాన్ వ్యవస్థాపకుడు



**తైపి, ఆగస్టు 28:** తైవాన్‌లో వచ్చే యేడాది అధ్యక్ష ఎన్నికలు జరగున్నాయి. ప్రముఖ బిలియనీర్, ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఫాక్స్‌కాన్ వ్యవస్థాపకుడు టెర్రీ గౌ అధ్యక్ష పదవి కోసం బరిలోకి దిగుతున్నారు. ఈ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన ప్రస్తుత అధికార డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీపై విమర్శలు గుప్పించారు.

'అధికార పార్టీ విధానాలు తైవాన్‌ను చైనాతో యుద్ధం ముప్పులోకి నెట్టేశాయి' అని దుయ్యబట్టారు. కాగా కొన్నేళ్లుగా అధ్యక్ష పదవి కోసం కలలుకంటున్న టెర్రీ గౌ, 2019 ఫాక్స్‌కాన్ చీఫ్ బాధ్యతల నుంచి దిగిపోయారు. అదే యేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రతిపక్ష కువోమింగ్‌తాంగ్ పార్టీలో చేరారు. అయితే ఆ పార్టీ తరపున అభ్యర్థిగా నామినేట్ కాకపోవడంతో అప్పుడు తన ప్రయత్నాలను విరమించుకున్నారు. ఆ యేడాది జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ అభ్యర్థి అయిన త్సాయి ఇంగ్ వెన్ అధ్యక్షురాలిగా విజయం సాధించారు.

తాజాగా మరోసారి కువోమింగ్‌తాంగ్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేసేందుకు ముందుకొచ్చారు. అయితే ఈ సారి కూడా టెర్రీ గౌను కాకుండా న్యూ తైపీ సిటీ మేయర్ హు యు ఇయ్‌ను ఎంపిక చేస్తూ ఈ యేడాది మే నెలలో ప్రకటన చేసింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన టెర్రీ గత మూడు నెలలుగా ప్రజల మద్దతు కూడగట్టుకునేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు.

ఈక్రమంలోనే అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు సోమవారం ప్రకటించారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ ఆపిల్‌కు ఫాక్స్‌కాన్ ప్రధాన ముడిసరుకు సరఫరాదారుగా ఉంది. చైనాలో ఈ కంపెనీకి అనేక ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇక తైవాన్‌ను చైనా తమ భూభాగంగానే పేర్కొంటున్న విషయం విదితమే. ఇక్కడి ప్రధాన ప్రతిపక్షమైన కువోయింగ్‌తాంగ్ పార్టీకి చైనాతో మంచి అనుబంధం ఉంది. మరోవైపు శాశ్వత స్వతంత్ర్య దేశంగా ప్రకటించుకునేందుకు ప్రయత్నిస్తున్న తైవాన్, 2024 జనవరిలో అధ్యక్ష ఎన్నికలకు సిద్ధమవుతోంది.

# అభివృద్ధి పథాన భారత్ ఆర్థిక వ్యవస్థ

## ఆ మూడు రంగాల్లోనే అధిక ఉపాధి అవకాశాలు

## రాష్ట్రీయ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** భారత ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిలో వృద్ధి బాటలో నడుస్తోందని, దాని వల్ల దేశంలోని నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రధాని మోడీ తెలిపారు. రాష్ట్రీయ రోజ్‌గార్ మేళాలో భాగంగా సోమవారం 51 వేల మంది యువతకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు అందజేసింది. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని మోడీ.. భవిష్యత్‌లో ఆటో మొబైల్, ఫార్మా, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందాతాయని, వాటిలో ఎక్కువ మంది యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్రం కృషి చేస్తోందని తెలిపారు. ఈ దశాబ్దంలోనే దేశంలోని ప్రతి సామాన్యుడికి లబ్ధి చేకూరేలా.. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ప్రధాని మోడీ అన్నారు.

**అన్ని రంగాలు అభివృద్ధి చెందాలి..**

'ఆహారం నుంచి ఫార్మా వరకు, అంతరిక్షం నుంచి స్టార్టప్‌ల వరకు ప్రతి రంగం అభివృద్ధి చెందాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం దేశీయ ఫార్మా రంగం విలువ రూ. 4 లక్షల కోట్లుగా ఉంది. 2030 కల్లా ఇది రూ. 10 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. అలాగే, 2030 నాటికి దేశీయ పర్యాటక రంగం సైతం రూ. 20 లక్షల కోట్ల విలువతో 13 నుంచి 14 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తుందని కేంద్రం అంచనా వేసింది. అంటే, రాబోయే పదేళ్లలో ఫార్మా, పర్యాటక రంగాల్లోనే ఎంతో మంది యువతకు ఉద్యోగా వకాశాలు రాబోతున్నాయి. వీటితోపాటు ఆటో మొబైల్ రంగంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్థాయని ప్రధాని మోడీ వెల్లడించారు.



# అబయ డ్రెస్‌పై ఫ్రాన్స్ నిషేధం

## ప్రకటించిన ఫ్రాన్స్ విద్యా మంత్రి

**ప్యారీస్, ఆగస్టు 28:** స్కూళ్లలో అబయ డ్రెస్‌ను నిషేధించాలని ఫ్రాన్స్ ప్రభుత్వం నిర్ణయించింది. ముస్లిం అమ్మాయిలు ధరించే ఈ డ్రెస్ దేశ లౌకిక చట్టాలను ఉల్లంఘించేదిగా ఉందని విద్యాశాఖ మంత్రి గాబ్రియెల్ అటల్ పేర్కొన్నారు. ఇకపై స్కూళ్లలో అబయను ధరించడం కుదరదని ఆయన స్పష్టం చేశారు. సెప్టెంబరు 4 నుంచి విద్యా సంస్థలు తెరచుకోనున్న నేపథ్యంలో జాతీయ స్థాయిలో స్కూళ్ల యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఫ్రాన్స్ స్కూళ్లలో ఇస్లామిక్ హెడ్‌స్కాఫ్ ధరించడంపై ఎప్పటి నుంచో నిషేధం ఉంది. ఇప్పుడు అబయ డ్రెస్‌ను కూడా నిషేధించనుంది. ప్రభుత్వ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అబయ డ్రెస్ ధరించకుండా నిషేధించడమంటే పౌర హక్కులను ఉల్లంఘించడమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. అయితే మంత్రి మాత్రం ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. సెక్యులరిజం అంటే పాఠశాల ద్వారా విముక్తి పొందే స్వేచ్ఛ అని పేర్కొన్నారు. అంతేకానీ, తరగతి గదిలోని విద్యార్థులను చూసి వారి మతాన్ని గుర్తించడం కాదని తేల్చి చెప్పారు. కాగా అబయ డ్రెస్‌అనేది శరీరాన్ని కాలి వేళ్ల వరకు కనిపించకుండా ధరించే డ్రెస్. విద్యార్థులు తమ మతాన్ని ప్రదర్శించేలా ఎలాంటి దుస్తులు ధరించకుండా మార్చి 2004లోనే ప్రభుత్వం నిషేధించింది. ఇందులో శిలువలు, యుదు కిప్పాస్‌లు, ఇస్లామిక్ హెడ్‌స్కార్ఫ్‌లు ఉన్నాయి. దీంతో ముస్లిం అమ్మాయిలు ఇస్లామిక్ హెడ్‌స్కార్ఫ్‌లకు బదులుగా పొడవైన బ్యాగీ వస్త్రం (అబయ)ను ధరించడం మొదలుపెట్టారు. ఇప్పుడు దానిని కూడా నిషేధించనున్నట్లు ఫ్రాన్స్ ప్రకటించింది.

## మిత్రులు సహకరిస్తే యుద్ధ సమయంలోనే

# ఉక్రెయిన్‌లో ఎన్నికలు: జెలెన్‌స్కీ



**కీవ్, ఆగస్టు 28:** ఉక్రెయన్‌లో ఎన్నికల నిర్వహణపై ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందించారు. పశ్చిమ దేశాల మిత్రులు సహకరిస్తే యుద్ధ సమయంలో కూడా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఇటీవల అమెరికా రిపబ్లికన్ పార్టీ నాయకుడు లిండ్సె గ్రాహం విలేకర్లతో మాట్లాడుతూ, 'జెలెన్‌స్కీ మీకు ఎన్ని ఆయుధాలు కావాలంటే అన్ని పంపిస్తాం. ఈ పోరాటం కొనసాగించండి. మీ ఓటమిని మేము తట్టుకోలేం.

కానీ మీకో విషయం చెప్పాలను కుంటున్నాను. ఉక్రెయిన్‌లో వచ్చే యేడాది ఎన్నికలు జరగడం మాకు అవసరం. యుద్ధ సమయంలో మీ దేశ ప్రజలు స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికల్లో పాల్గొనడాన్ని మేము చూడాలనుకొంటున్నాం' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధి జెలెన్‌స్కీని ప్రశ్నించగా, మిత్ర దేశాలు ఖర్చును పంచుకొని, చట్ట సభ్యులు ఆమోదిస్తే యుద్ధ సమయంలో ప్రతిఒక్కరు ఎన్నికల్లో పాల్గొంటారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉక్రెయిన్‌లో మార్షల్ లా అమల్లో ఉండడంతో ఎన్నికలు నిర్వహణ సాధ్యం కావడంలేదు. ప్రస్తుత ప్రభుత్వం అక్టోబర్‌లో ఎన్నికలు నిర్వహించాలి. కానీ మార్షల్ చట్టం నవంబరు 15 వరకు అమల్లో ఉండడంతో ఈ ఎన్నికలు వచ్చే యేడాది మార్చి వరకు వాయిదా పడ్డాయి. తాజాగా జెలెన్‌స్కీ దానిపై మాట్లాడుతూ, 'మా చట్ట సభ సభ్యులంతా అంగీకరించినంత కాలం నాకు సంతోషమే. శాంతి సమయంలో ఎన్నికల నిర్వహణకు 135 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాం. ఇప్పుడు ఎంతవుతుందో నాకు తెలియదు. అందుకే అమెరికా, ఐరోపా సమాఖ్య దేశాలు ఆర్థిక సాయం చేయాలని కోరుతున్నాను. నేను ఆయుధాల సొమ్మును తీసి ఎన్నికలకు ఖర్చు పెట్టలేను.

ఈ విషయం చట్టం నిర్దేశించింది. అంతేకాకుండా ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలకులను సరిహద్దుల్లోని గోతుల్లోకి పంపించి పరిశీలించే ఏర్పాట్లు చేద్దామని లిండ్సేకు చెప్పాను. పరిస్థితి ఇది..నేను ఎన్నికలకు సిద్ధమే' అని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు.



## విద్యార్థుల బలవన్మరణాలతో

# శిక్షణ కేంద్రాల్లో పరీక్షలు నిలిపివేత

## రాజస్థాన్ 'కోటా' యంత్రాంగం కీలక నిర్ణయం

**జైపూర్, ఆగస్టు 28:** పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. తాజాగా ఆదివారం మరో ఇద్దరు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు నెలలపాటు కోటాలోని శిక్షణా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి టెస్టులు నిర్వహించకూడదని ఆదేశాలు జారీచేసింది. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు సెప్టెంబరు, అక్టోబరులో విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. మరోవైపు విద్యార్థుల బలవన్మరణాలను ఆపేందుకు కోటాలోని వసతి గృహాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భవనాల చుట్టూ ఇనుప వలలు, గదుల లోపల స్ప్రింగ్ కాయిల్ ఫ్యాన్లు అమర్చుతున్నారు. జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి వసతి గృహాల యజమానులు ఈ చర్యలు తీసుకొంటున్నారు. భవనాల పైఅంతస్తు నుంచి దూకినా గాయపడకుండా కింద ఆవరణల్లోనూ వలలు కడుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం తాను కోచింగ్ తీసుకుంటున్న భవనం ఆరో అంతస్తు నుంచి మహారాష్ట్రకు చెందిన అవిష్కర్ శంభాజీ కస్లే (17) అనే విద్యార్థి దూకేయగా, సాయంత్రం బీహార్‌కు చెందిన ఆదర్శ్ రాజ్ (18) అనే మరో విద్యార్థి అద్దె గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. వీరి మృతితో ఈ యేడాది ఇప్పటివరకూ కోటాలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల సంఖ్య 22కు పెరిగింది. ఈ ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. గంటల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వచ్చే నెలలో రూ.70కి

# చేరనున్న ఉల్లి

## ధరల నియంత్రణకు 5 లక్షల టన్నుల బఫర్ స్టాక్‌కు కేంద్రం నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో సెప్టెంబరు నెలలో కిలో 70 రూపాయలకు చేరే అవకాశం ఉందని క్రెడిట్ రేటింగ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (క్రిసిల్) అంచనా వేసింది. దేశంలో ఉల్లిపండించే ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటను తక్కువగా వేయడంకూడా ఒకకారణమని విశ్లేషించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లి ధరలను స్థిరీకరించే చర్యలకు ఉపక్రమించింది. ఉల్లి ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేసేదిశగాప్రత్యమ్నాయ ఏర్పాట్లుచేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే కేంద్రం ఉల్లి బఫర్ స్టాకు ఉంచుతోంది.

సుమారు 3లక్షల టన్నుల మేర ఉల్లి బఫర్ స్టాకు నిల్వలు అందుబాటులో ఉండేలా చూస్తోంది. వీటికితోడు తాజాగా అదనంగా మరో 2 లక్షల టన్నులు కొని నిల్వ చేయాలని నేషనల్ కోపరేటివ్ కన్జ్యూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌సీసీఎఫ్ఐఎల్)ను ఆదేశించింది. దీంతో తక్షణం రంగలోకి దిగిన ఎన్‌సీసీఎఫ్ఐఎల్ ఉల్లి ధరల పెరుగుదల అదుపు లేనట్లయితే బఫర్ నిల్వలను మార్కెట్లోకి విడుదల చేయాలనే యోచిస్తోంది.



## అణు జలాల విడుదల..

# చైనా నుంచి బెదరింపులు!

**టోక్యో, ఆగస్టు 28:** జపాన్ అణు జలాలను పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేయడం మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలో తమకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ జపాన్ చీఫ్ కేబినెట్ సెక్రటరీ హిరోకాజు మట్సునో తెలిపారు. ఈ ఫోన్ కాల్స్ కచ్చితంగా చైనా నుంచే వస్తున్నాయని ఆరోపించారు. స్థానిక కథనం ప్రకారం, 2011లో ఫుకుషిమా అణు కేంద్రం సునామీ కారణంగా దెబ్బతిన్న నాటి నుంచి ఈ నీటిని భారీ ట్యాంకుల్లో నిల్వ చేశారు. కానీ ఇప్పుడు నిల్వకు చోటు సరిపోని పరిస్థితిని చేరుకొంది. ఇక్కడ మొత్తం 1.34 మిలియన్ టన్నుల అణు జలాలు ఉన్నాయి. వీటిల్లో ముందుగా 200 నుంచి 210 క్యూబిక్ మీటర్ల నీటిని శుద్ధి చేసి సముద్రంలోకి వదిలేసింది. ఏదైనా అసాధారణ ఫలితాలు కనిపిస్తే తక్షణమే నీటి విడుదలను నిలిపివేసి దర్యాప్తు చేపడతామని ఇటీవల టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) వెల్లడించింది. వీటిని వివిధదశల్లో శుద్ధిచేసి రానున్న కొన్నేళ్లపాటు సముద్రంలోకి విడుదల చేయ నున్న విషయం విదితమే. అణు జలాల విడుదలపై చైనా, దక్షిణ కొరియా తదితర దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రస్తుతం చైనా నుంచి తమకు బెదిరింపు ఫోన్లు వస్తున్నాయని హిరోకాజు మట్సునో వెల్లడించారు. చైనా బెదిరింపులకు పాల్పడడం ఎంతో విచారకరమని అన్నారు. ఆయన చేసిన ఆరోపణలపై చైనా విదేశాంగమంత్రిత్వ శాఖ స్పందించలేదు.

# ఒకే కాన్పులో నలుగురు శిశువులు



**జైపూర్, ఆగస్టు 28:** రాజస్థాన్‌లోని టోంక్‌లో ఒక గర్భిణి ఒకేసారి నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. ఈ ఉదంతం వజీర్‌పురా గ్రామంలో చోటుచేసుకుంది. ఆ మహిళ పెళ్లయిన నాలుగేళ్లకు గర్భం దాల్చింది. ఆమె ఒకే కాన్పులో ఏకంగా నలుగురు శిశువులకు జన్మనివ్వడంతో ఆ దంపతుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. గర్భిణికి చికిత్స నందించిన డాక్టర్ షాలినీ అగర్వాల్ మాట్లాడుతూ, ఆదివారం సాయంత్రం ఆ మహిళను ఆసుపత్రికి తీసుకువచ్చారని, అర్ధరాత్రి దాటాక ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయన్నారు. తర్వాత ఆమెకు డెలివరీ చేశామన్నారు. సోమవారం ఉదయం 5:51 నిముషాలకు తొలి శిశువు జన్మించిందని, తర్వాత ఒక్కొక్కరుగా నాలుగు నిముషాల్లో ముగ్గురు శిశువులు జన్మించారని తెలిపారు. ఆ నలుగురు శిశువుల్లో ఇద్దరు మగశిశువులు, ఇద్దరు ఆడ శిశువులని, వారంతా ఆరోగ్యంగానే ఉన్నారని తెలిపారు. ఆ మహిళ గర్భం ధరించిన రెండవ నెలలోనే ఆమె కడుపులో నాలుగు పిండాలు ఉన్నట్లు గుర్తించామని డాక్టర్ షాలిని తెలిపారు. నాలుగవ నెలలో గర్భస్రావం అయ్యే పరిస్థితి ఉండడంతో ప్రత్యేక చికిత్స అందించామన్నారు. దీంతో ఆమెకు గర్భం నిలిచిందని, ఇప్పుడు డెలివరీ చేయగలిగామని డాక్టర్ షాలిని తెలిపారు. మెడికల్ సైన్స్‌లో కవల పిల్లలు, ముగ్గురు పిల్లలు జన్మించడం అనేది జరుగుతుంటుంది. కానీ నలుగురు శిశువులు జన్మించడం అనేది అరుదుగా జరుగుతుంది. 10వేల ప్రసవాలలో ఒక గర్భిణి విషయంలోనే ఇలా జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.



# హిజాబ్ ధరించకుంటే పార్క్‌లోకి నో ఎంట్రీ..

**కాబుల్, ఆగస్టు 28:** ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం కైవసం చేసుకున్న తర్వాత మహిళలపై కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. కొద్ది నెలల క్రితం మహిళలను మాధ్యమిక విద్యదతోపాటు, యూనివర్శిటీలో చదువులకు దూరం చేస్తూ ఆదేశాలు జారీచేశారు. ఆ తర్వాత దూర ప్రయాణాలు, బ్యూటీ సెలూన్లపై నిషేధం విధించారు. తాజాగా హిజాబ్ ధరించని మహిళలను బమియాన్‌లోని బంద్-ఇ-అమిర్ జాతీయ పార్కు సహా దేశంలోని ఇతర జాతీయ పార్కుల్లోకి అనుమతించకూడదని నిర్ణయించారు. ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తాలిబన్ ప్రభుత్వం వైస్ అండ్ వర్చ్యు మినిస్ట్రీ (ఇస్లామిక్ చట్టాల అమలు శాఖ) మంత్రి మహ్మద్ ఖలీద్ హనాఫీ సిబ్బందికి సూచించారు. హిజాబ్ సరిగా ధరించని మహిళలను జాతీయ పార్కులోకి అనుమతించకూడదని సిబ్బందికి సూచించారు. అవసరమైతే వారిని అడ్డుకునేందుకు బలప్రయోగం చేయాలని ఆదేశించినట్లు తాలిబన్ అధికార ప్రతినిధి మహ్మద్ సాధిఖ్ అఖిఫ్ వెల్లడించారు. ఈ ఆదేశాలపై ఆఫ్ఘాన్‌లో మహిళల స్వేచ్ఛ కోసం పోరాడుతున్న హ్యూమన్ రైట్ వాచ్ సంస్థ ప్రతినిధి హీథర్ బార్ ఆందోళన వ్యక్తం చేశారు. 'తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత మహిళలను విద్య, ఉద్యోగం, క్రీడలు నుంచి దూరం చేశారకు. ఇప్పుడు ప్రకృతి, పార్కుల నుంచి దూరం చేయాలని భావిస్తున్నారు. ఇది ప్రణాళికా బద్ధంగా మహిళల స్వేచ్ఛను హరించడమే' అని హీథర్ ఆరోపించారు.

## అక్రమ బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో పేలుడు ఘటనపై

# ఎన్ఐఎతో దర్యాప్తు చేయించాలి

**ఘటనకు బాధ్యత వహిస్తూ సిఎం మమతాబెనర్జీ రాజీనామా చేయాలి: బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి**

**కోల్‌కతా, ఆగస్టు 28:** పశ్చిమబెంగాల్‌లో ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో సంభవించిన పేలుడుకు సంబంధించి ఎన్ఐఎతో దర్యాప్తు చేయించాలని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి సోమవారం డిమాండ్ చేశారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఈ టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు కారణంగా తొమ్మిదిమంది మృత్యువాత పడిన విషయం విదితమే. ఈ పేలుడు ఘటనకు సంబంధించి నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం అసెంబ్లీ నుంచి బిజెపి ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. తొమ్మిది మంది కార్మికుల మృతికి కారణమైన పేలుడు ఘటనపై ఘటనా స్థలం వద్ద ఉన్న సాక్ష్యాలను ధ్వంసం చేయకముందే తక్షణమే ప్రభుత్వం దర్యాప్తును ఎన్ఐఎకు అప్పగించాలని సువేందు అధికారి అన్నారు. అసెంబ్లీ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అక్రమంగా నిర్వహిస్తున్న టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై తాము కలకత్తా హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం కూడా దాఖలు చేశామని అన్నారు. పేలుడుపదార్థాల చట్టంలోని సెక్షన్లను ఆరోపణలకు వర్తింపజేయకపోతే ఈ కేసుపై దర్యాప్తును ఎన్ఐఎకు అప్పగించేందుకు కేంద్రం ప్రభుత్వం సుమోటోగా వ్యవహరించలేకపోతుందని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి అన్నారు. అసెంబ్లీలో ఈ పేలుడు ఘటనపై చర్చించాలని డిమాండ్ చేస్తూ వాయిదా తీర్మానం ఇవ్వాలని బిజెపి కోరినప్పటికీ స్పీకర్ బిమన్ బందోపాధ్యాయ అందుకు అంగీకరించలేదని, కేవలం పార్టీ ప్రకటన చేయడానికే స్పీకర్ అనుమతించారు.

బిజెపి సభ్యులు వాకౌట్ చేసేముందు ఈ పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు పది నిమిషాలపాటు నినాదాలు చేశారు. దాంతో బిజెపి చీఫ్‌విప్ మనోజ్‌టిగ్గా, శంకర్ ఘోష్‌సహా పార్టీ ఎమ్మెల్యేలంతా సభలో తీవ్రనిరసన వ్యక్తం చేశారు. అనంతరం సభాకార్యకలాపాల పత్రాలను చించేసి బిజెపి ఎమ్మెల్యేలంగా సభ నుంచి వాకౌట్ చేశారు. టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో పేలుడు జరిగి తొమ్మిది మంది మృత్యువాత పడినా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మౌనం దాల్చారని సువేందు అధికారి అన్నారు. ఈ పేలుడు ఘటనకు బాధ్యత వహిస్తూ సిఎం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో చోటుచేసుకున్న పేలుడు తీవ్రత చాలా తీవ్రమైనదని, పేలుడు దాటికి దాని చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు చెందిన కాంక్రీట్ పైకప్పులు సైతం బాగా దెబ్బతిన్నాయని సువేందు అధికారి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌డిఎక్స్ పేలుడు పదార్థాల వల్లనే ఇంత ఘోరమైన పేలుడు జరిగిందని ఆయన పేర్కొన్నారు. టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో సంభవించిన తీవ్రమైన పేలుడు కారణంగా సమీపంలోని నివాసాల్లో దాదాపు 50కి పైగా పాక్షికంగా కూలిపోయానని అన్నారు.

పేలుడు దాటికి మృతి చెందిన వారి శరీరభాగాలు సైతం అనేక భవనాల పైకప్పులపై కనిపించాయన్నారు. అయితే ఈ పేలుడు ఘటనలో అక్రమంగా టపాకాయలను తయారుచేస్తున్న ఫ్యాక్టరీ యజమాని, అతడి కుమారుడు కూడా మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటి వరకు ఒకరిని అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలో అక్రమంగా టపాకాయల తయారీ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నట్లు అందరికీ తెలిసిందేనని, అయినప్పటికీ స్థానిక పోలీసులు ఎటువంటి చర్య తీసుకోలేదని బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి అన్నారు. అయితే ఇటువంటిదే ఇగ్రాలో పేలుడు సంభవించినప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసి ఇటువంటి పునరావృతం కాకుండా చూస్తామని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ హామీ ఇచ్చారని బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. గత మే నెలలో పుర్బా మేడినిపూర్ జిల్లా ఇగ్రాలో అక్రమంగా నిర్వహిస్తున్న టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి 12 మంది మృత్యువాత పడిన సంగతి విదితమే. ఈ పేలుడులో మరణించిన వారంతా టిఎంసి పార్టీకి చెందిన వారేనని సువేందు అధికారి పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్ ప్రతినిధితో మాట్లాడారని..

# లిబియా మంత్రిపై వేటు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** తాము గుర్తించని దేశానికి చెందిన ప్రతినిధితో మామూలుగా మాట్లాడినందుకే అరబ్ దేశానికి చెందిన ఓ మహిళా మంత్రి పదవిని కోల్పోయింది. అంతేకాకుండా దేశవ్యాప్తంగా అల్లర్లు కూడా చెలరేగాయి. ఈ ఘటన లిబియాలో చోటు చేసుకొంది. గత వారం లిబియా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి నజ్లా అల్ మంగోష్ ఇజ్రాయెల్ మంత్రి ఎలి కొహెన్‌ను రోమ్‌లో అనధికారికంగా కలిశారు. ఆమె రోమ్ పర్యటనలో ఈ ఘటన జరిగింది. ప్రస్తుతానికి చాలా అరబ్ దేశాల మాదిరిగా లిబియా కూడా ఇజ్రాయెల్‌ను గుర్తించలేదు. ఈ మీటింగ్ అనంతరం ఇజ్రాయెల్ ఓప్రకటన విడుదల చేసింది. ఇరు పక్షాల సహకారం, మానవీయ అంశాల్లో ఇజ్రాయెల్ సాయం, వ్యవసాయం, నీటి నిర్వహణ వంటి అంశాలపై చర్చలు జరిగాయని వెల్లడించింది. దీంతోపాటు లిబియాలో యూదులకు సంబంధించిన సాంస్కృతిక వారసత్వ సంపదను కాపాడే అంశాన్నికూడా నజ్లా వద్ద బలంగా లేవనెత్తినట్లు ఇజ్రాయెల్ మంత్రి వెల్లడించారు. ఈ సమావేశం ఇటలీ విదేశాంగ మంత్రి సమక్షంలో జరిగింది. ఇజ్రాయెల్ ప్రకటనతో లిబియా రాజధాని ట్రిపోలీసహా పలునగరాల్లో ఆందోళనలు చెలరేగాయి. దీంతో పరిస్థితి అంచనా వేసిన లిబియా నేషనల్ యూనిటీ ప్రభుత్వ ప్రధాని అబ్దుల్ హమీద్ వెంటనే తన మంత్రి నజ్లాను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. మరో మంత్రిని ఆ శాఖకు అధిపతిగా నియమించారు. నజ్లాపై దర్యాప్తు ప్రారంభించామని వెల్లడించారు. ఈ ఘటన అనంతరం విదేశీ వ్యవహారాలశాఖ కూడా వివరణ ఇచ్చుకొంది. నజ్లా ఇజ్రాయెల్ మంత్రి లేదా ప్రతినిధులతో అధికారికంగా భేటీ కాలేదని పేర్కొంది. నేషనల్ యూనిటీ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగానే పనిచేసినట్లు వెల్లడించింది. 'రోమ్‌లో జరిగింది ఓఅనధికారిక మీటింగ్ మాత్రమే. దానికి ఎటువంటి ముందస్తు ప్లానింగ్ లేదు. కేవలం అనుకోని సాధారణ మీటింగ్' అని నజ్లా కూడా వెల్లడించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. పార్లమెంట్ స్పీకర్ కార్యాలయం ఈ ఘటనపై స్పందించింది. విదేశీ వ్యవహారాల మంత్రి పెద్ద ద్రోహానికి పాల్పడ్డారని ఆరోపించింది.




బషీర్‌బాగ్‌లో విద్యుత్ అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న వామపక్షాల నేతలు

# విద్యుత్ చార్జీలు అడ్డగోలుగా పెంచితే ఉద్యమిస్తాం:వామపక్షాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 28 ప్రభాతవార్త:** అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచి విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తే విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో మరో ఉద్యమాన్ని చేపడతామని వామపక్ష పార్టీలు హెచ్చరించాయి. విద్యుత్ ఉద్యమం 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం బషీర్‌బాగ్‌లోని విద్యుత్ అమర వీరుల స్థూపం వద్ద అమరులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డిలకు ఘనంగా నివాళులు అర్పించిన సందర్భంగా వామ పక్ష పార్టీనేతలు ప్రసంగించారు. సిపిఎం జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఇ.టి.నర్సింహ్మా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జి.నర్సింగ్‌రావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు చలపతిరావు, వి.సంధ్య, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ నాయకుడు గుర్రం విజయ్‌కుమార్, ఎంసిపిఐ -యూ కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ ప్రజాఫంథా నాయకులు అన్వేష్, ఎస్ఎల్ పద్మ, ఎస్‌యుసిఐ (సి) నాయకుడు సిహెచ్ మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి ప్రసాద్, ఆర్ఎస్పీ రాష్ట్ర నాయకుడు జానికిరాములు తదితరులు నివాళులు అర్పించారు. రాఘవులు మాట్లాడుతూ సరళీకరణలో భాగంగానాడు చంద్రబాబు ప్రభుత్వం భారీగా విద్యుత్ చార్జీలు పెంచిందని, ప్రైవేటుసంస్థలకు లాభాలు చేకూర్చేవిధంగా చేసిందని దీన్ని వ్యతిరేకించి వామపక్షాలు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. వేలాది మంది చలో అసెంబ్లీ నిర్వహిస్తే పోలీసులు వేలాది మందిపైన లాఠీచార్జీ చేశారని, కాల్పులు జరిపారని ఈ కాల్పులలో ముగ్గురు అమరులైనారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి చేస్తున్న దుర్మార్గమైన పాలనను వ్యతిరేకించకుండా వైసిపి, బిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయని, బిజెపి దేశ ద్రోహం చేస్తుంటే అందులో ఈ రెండు పార్టీలు పాలుపంచుకుంటున్నాయని ఆరోపించారు. చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రపంచబ్యాంకు పెట్టుబడి దారి విధానాలను అమలు చేస్తూ విద్యుత్ సవరణ బిల్లును తీసుకువచ్చిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ నీటి మోటర్లకు విద్యుత్ మీటర్లను బిగించిందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే కేంద్రం విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# హామీ ఇస్తే అమలు చేయడమే కాంగ్రెస్ విధానం

## టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి

**హైదరాబాద్, ఆగస్టు 28,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందంటే అది ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. డిక్లరేషన్ అన్ని పరిశీలించి తీసుకున్న నిర్ణయమే అని టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి తెలిపారు. గాంధీ భవన్‌లో ఆయన సోమవారం మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎందుకు మా డిక్లరేషన్‌ను వ్యతిరేకిస్తుందో వారికే తెలియాలి అని అన్నారు. బడ్జెట్‌లో అన్ని రకాల ఆర్థిక సౌలభ్యం వున్న అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ డిక్లరేషన్ ప్రకటించామని ఆయన అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చామని తెలంగాణలో కూడా నెరవేరుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మేం బీఆర్ఎస్ వలే దళితుడిని ముఖ్యమంత్రి చేయాలని, మూడెకరాలు ఇస్తామని చెప్పడంలేదని ఆయన తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి తప్పకుండా వస్తామని ఆయన తెలిపారు.

# వచ్చే నెలలోనూ వర్షాలు అంతంత మాత్రమే

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ నెలలో వర్షాభావ పరిస్థితులు ఎదురు కావడంతో రైతాంగం ఆశలన్నీ సెప్టెంబరుపైనే పెట్టుకున్నారు. కానీ వారికి వాతావరణ శాస్త్రవేత్తలు చేదు వార్త చెప్పారు. ప్రైవేటు వాతావరణ సంస్థలు స్కైమెట్, ఏషియన్ క్లైమేట్ సెంటర్లు వెల్లడించిన వివరాల ప్రకారం దక్షిణ, మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో కృష్ణా, గోదావరి బేసిన్లలో వర్షాలు తక్కువగా కురుస్తాయని స్పష్టం చేశాయి. పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడ్డ ఎల్ నినో ప్రభావంతో ఈ నెలలో తీవ్ర వర్షాభావం కొనసాగుతోంది. ఎల్ నీనో ప్రభావంతో పగటి పూట ఉష్ణగ్రతలు సాధారణం కంటే 1.5 నుండి 2.5 డిగ్రీల వరకూ అధికంగా నమోదవుతున్నాయి. రోజూ సాధారణం కంటే 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. వర్షా కాలంలో కూడా విద్యుత్ వినియోగం పెరిగి రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.

# ములుగు జిల్లాలో విచిత్రం బ్యాంకు ఖాతాల్లో రూ.లక్ష వరకూ జమ

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**ములుగు జిల్లాలో విచిత్రకరమైన సంఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని ఏటూరునాగారంలో స్థానికులు పలువురి బ్యాంకు ఖాతాల్లో 10వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకూ సొమ్ములు జమ అయ్యాయి. ఎస్‌బిఐతో పాటు, వివిధ బ్యాంకు ఖాతాల్లో ఈ విధంగా అకస్మాత్తుగా నగదు జమ కావడంతో స్థానికులు ఒక్కసారిగా విస్మయానికి గురయ్యారు. అసలు ఆ నగదు ఎక్కడి నుంచి, ఎవరు జమ చేశారనే విషయం ఎవరికీ అర్థం కాక అయోమయంలో పడ్డారు. కొంతమంది అయితే ఆ విధంగా ఖాతాల్లో జమ అయిన నగదును విత్ డ్రా కూడా చేసుకున్నారు. మరికొందరు తమ బ్యాంకు ఖాతాల్లో బ్యాలెన్సులను చెక్ చేసుకుంటున్నారు. దీంతో ఈ అంశం ప్రస్తుతం ములుగు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సంఘటనపై పోలీసులు సైతం వివరాలు సేకరిస్తున్నట్లు తెలియవచ్చింది.

# ఆర్టీసీ టీ-9 టికెట్ల తాత్కాలిక నిలిపివేత

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమికి ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీ-9 టికెట్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. ఈ నెల 29వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు ఈ టికెట్ల నిలుపుదల అమల్లో ఉంటుందని సోమవారం ఒక ప్రకటనలో సంస్థ తెలిపింది. సెప్టెంబరు 1వ తేదీ నుండి యదాతథంగా వీటిని అమలు చేయనుంది. రాఖీ కారణంగా బస్సుల్లో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనా వేసిన సంస్థ ఆ సమయంలో ప్రయాణీకుల వివరాలు టిమ్స్ మిషన్లలో నమోదు చేసి టీ-9 టికెట్లను ఇవ్వడం కండక్టర్లకు ఇబ్బందికరంగా ఉంటుందని భావిస్తోంది. కాగా పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణీకులకు టీ-9 పేరుతో 30, 60 కిలోమీటర్ల దూరానికిగాను రెండు రకాల టికెట్లను ఆర్టీసీ జారీ చేస్తోంది.

# వర్షాల కోసం ముస్లిం సోదరుల ప్రార్థనలు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం సాగు సీజను ప్రారంభమై మూడు నెలలు గడచినా వర్షాలు కురవక కరువు ఛాయలు అలముకున్నాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంట భూములు బీటలు వారుతున్నాయి. వాటిలో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. దీంతో ఏమి చేయాలో తోచక రైతులు ఆకాశం వైపు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వర్షాలు బాగా కురవాలని రాష్ట్రంలోని గద్వాల్ జిల్లా మానవపాడు మండలంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్రం మొత్తం వర్షం కురవాలని ముస్లింలు మండల కేంద్రంలోని జామియా మసీదు నుండి ఒక కిలోమీటరు దూరం నడుచుకుంటూ వెళ్లి సమీపంలోని పంట భూముల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సామూహికంగా ముస్లింలు అందరూ సలాతుల్ ఇస్తిస్కా నమాజ్ చేశారు.

# పొత్తున్నా ..హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పోటీ

## హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ అసమర్థుడు

## బోయినపల్లి వినోద్‌కుమార్ చర్చకు ముఖం చాటేసాడు

## మీడియా సమావేశంలో మండిపడ్డ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్,ఆగస్టు28,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వామపక్షాలతో కాంగ్రెస్ పార్టీకి పొత్తు కుదిరినా హుస్నాబాద్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ రంగంలో ఉంటుందని క్యాడర్ ఆందోళన చెందవద్దని మాజీ పార్లమెంట్‌సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్‌హాల్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ జాతీ నాయకులు వామపక్షాలతో చర్చలు చేసింది నిజమేనని, అయినా హుస్నాబాద్‌ను కాంగ్రెస్ వదులుకోదని చెపుతూ ఒకవేళ అటు ఇటు అయితే తాము కాంగ్రెస్ పార్టీ పక్షాన రాష్ట్రకమిటీ,జాతీయకమిటీ దృష్టికి తీసుకెళ్ళి అర్థం చేయిస్తామని ఎట్టి పరిస్థితిలోనూ హుస్నాబాద్‌లో మాత్రం కాంగ్రెస్ పార్టీ పోటీలోనే ఉంటుందని పొన్నం ప్రభాకర్‌గౌడ్ స్పష్టం చేశారు.ఈ విషయంతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోనిఅభివృద్ధి సంక్షేమంపై కూడా మాట్లాడుతూ ప్రధానంగా హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ అసమర్థుడని చేతకాని దద్దమ్మలా నియోజకవర్గంలో వ్యవహరించాడని పొన్నం ప్రభాకర్‌గౌడ్ మండిపడ్డారు. షాదీముబారక్,కళ్యాణలక్ష్మి లాంటి సంక్షేమపథకాలు మాత్రమే అభివృద్ధి కాకుండా ఇతరత్రా ఇంకా ఏమైనా అభివ ృద్ధిపనులు చేసాడా అని ప్రశ్నించారు. ఇక పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి విషయంపై తాను మాజీ పార్లమెంట్‌సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు లేఖలు రాసినా స్పందించలేదని ఇక బిజెపి బండి సంజయ్ కనీసం లేఖను అయినా తీసుకున్నాడని పొన్నం ప్రభాకర్‌గౌడ్ వివరించారు.హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో విలీనం చేసినపుడు సైతం నోరుమెదపకుండా చూస్తూ ఊరుకున్నాడని ఇపుడు సిద్దిపేట తరహాలోనే హుస్నాబాద్ అభివృద్ధిలో పరుగులు పెడుతుందా అని ప్రశ్నిస్తూ సతీష్‌కుమార్ చెప్పాలన్నారు..ఇక రైతాంగం విషయానికొస్తే గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో కుర్చీవేసుకుని కూర్చుంటా అన్న ముఖ్యమంత్రి కెసిఆర్ పదేళ్ళయినా ఇంతవరకు ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం సతీష్‌కుమార్ చేతకానితనానికి నిదర్శనమని పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. తనకు 30ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని తన మాటలను కార్యకర్తలు విశ్వషించాలని ధైర్యం నూరిపోసారు.ఎట్టి పరిస్థితిలోనూ హుస్నాబాద్‌లో కాంగ్రెస్‌పార్టీ రంగంలో ఉంటుందని పొన్నం ప్రభాకర్‌గౌడ్ ధీమాగా చెప్పారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి,సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య,మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మరవిందర్,సిద్దిపేట జిల్లా ప్రధాన



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

కార్యదర్శి చిత్తారి రవిందర్,కరీంనగర్ ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవిందర్,కరీంగనర్ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్‌నేత, హుస్నాబాద్,అక్కన్నపేట,కోహెడ,చిగురుమామిడి మండలాల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య,మంద ధర్మయ్య,కంది తిరుపతిరెడ్డి,హుస్నాబాద్ మున్సిపల్‌కౌన్సిలర్లు వల్లపు రాజు,పున్న సదిలావణ్య,యూత్ అధ్యక్షులు విద్యాసాగర్,వెన్న రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి నర్సాగౌడ్, పూదరి వేణుగోపాల్‌గౌడ్, బొడిగె పర్శరాములు, బూరుగు కిష్టస్వామి, గట్టు ప్రశాంత్ తదితరులున్నారు.

# సాయిచంద్ కుటుంబానికి సిఎం కెసిఆర్ అండ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## పార్టీ తరపున రూ.50లక్షల చెక్కులు పంపిణీ



సాయిచంద్ తండ్రి, చెల్లెలుకి రూ.25లక్షల చొప్పున చెక్కులను అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, విప్ బాల్కసుమన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ప్రముఖ గాయకుడు, కవి, ఉద్యమకారుడు సాయిచంద్ మరణం తెలంగాణకు తీరని లోటని, సాయిచంద్ కుటుంబానికి సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా అమరచింతలోని దివంగత సాయిచంద్ ఇంటికి వెళ్లి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ తరఫున ఆయన తండ్రి వెంకట్రాములుకు రూ.25లక్షలు, సోదరి ఉజ్వలకు రూ.25లక్షల చెక్కులను విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభీ వాణీదేవికి అందజేశారు.

ఈసందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యం చేయడంతో సాయిచంద్ ఎంతో గొప్ప పాత్ర పోషించాడని, రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంలోనూ సాయి తనదైన ముద్ర వేశాడని గుర్తుచేశారు. ఆయన మన మధ్య లేకున్నా పాట రూపంలో చిరకాలం గుర్తుండిపోతారని పేర్కొన్నారు. సాయిచంద్ అకాల మరణం చెందిన ఆయన కుటుంబానికి సర్కారు అండగా ఉందని, సాయిచంద్ భార్యకు కార్పొరేషన్ పదవి ఇచ్చారని, అంతేకాకుండా పిల్లలకు రూ.కోటి సాయం అందించారని చెప్పారు. సాయి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

# హంతకుడే సంతాపసభ పెట్టినట్లు ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్

## వంద సీట్లు గెలుస్తాం, కామారెడ్డిలో మాట్లాడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, ఆగస్టు28,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ దళితులను మరోసారి మోసం చేసేసే ప్రయత్నం చేస్తున్నది ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. సోమవారం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ దేశాన్ని రాష్ట్రాన్నిఎక్కువ రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ భావదారిద్ర్యంతో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించినదని విమర్శించారు. దేశంలో దళితుల సంక్షేమం కోసం పనిచేసేది ఒక్క తెలంగాణ మాత్రమే రాజస్థాన్ కర్నాటకలో ఇలాంటటి పథకాలు లేకపోయినా ఏదో గొప్పలకు పోతున్నారని ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేశారని ఆమె ఎద్దేవా చేశారు. ఏఐసిసి మల్లికార్జునఖర్గే తెలంగాణకు వచ్చి ఎస్సీ డిక్లరేషన్ చేయడం అర్రాస్ పాట పాడినట్లు వుందని ఎగతాళి చేశారు. ఎస్సీలను ఎన్నో ఏండ్లుగా పేదరికంలో ఉంచిన చరిత్ర కాంగ్రెస్‌ది అని మండిపడ్డారు. ఆపార్టీ రాజకీయ లబ్ధికోసం చేసే ఎత్తుగడలు తప్పా దళితుల కోసం చేసేదేమీ లేదని ఆమె ఆవేదనతో అన్నారు,ఇన్నిరోజులు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ దళితులకు ఏంచేసిందని నిలదీశారు. రైతులకోసం బిజెపి మీటింగ్ పెట్టడం దానికి అమిత్‌షా రావడం హంతకుడే సంతాపసభ పెట్టినట్లు ఉందని ఆమె అన్నారు,.తెలంగాణలో ప్రారంభించిన రైతుబంధు పథకం కాపి




సోమవారం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న కవిత

కోట్టి కేంద్రంలో 13కోట్ల మందికి రైతు బంధు పథకం ప్రారంభించి చివరికి 2.5కోట్ల మందిరైతులకుపరిమితంచేశారని ఆమె అన్నారు. బిఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నదని చెప్పారు. కాంగ్రెస్ బిజెపికి అభ్యర్థులు అన్ని నియోజకవర్గాలలో లేరని ఆమె తెలిపారు.

# ఓడినోళ్లకు మంత్రి పదవులు, గెలిచినోళ్లకు పెదవి విరుపులు

## బిసి మహిళాసంఘ రాష్ట్ర సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 28 ప్రభాతవార్త :** ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన అగ్రవర్ణాలకు భయపడి వారికి మంత్రి పదవులు ఇస్తున్నారని, గెలిచిన బిసి ఎమ్మెల్యేలపట్ల వివక్ష చూపుతూ విస్మరించి, రాజకీయ బ్లాక్‌మెయిలింగ్ చేసిన వారికి మంత్రి పదవులు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తుతూ ఓడినోళ్లకు మంత్రి పదవులు, గెలిచినోళ్లకు పెదవి విరుపులా బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఎద్దేవా చేశారు. సోమవారం సాయంత్రం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణిమంజరి సాగర్ సభాధ్యక్షతన జరిగిన బిసి మహిళా



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, మణిమంజరి, విక్రమ్‌గౌడ్, శ్యామ్ తదితర బిసి మహిళా నాయకులు

సంఘం రాష్ట్ర సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాజుల బిఆర్ఎస్ రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ప్రకటించిన 115మంది అభ్యర్థుల జాబితాలో జనాభాలో సగభాగమున్న మహిళలకు 7సీట్లు ఇచ్చారని, రాష్ట్రంలో 80లక్షలమంది బిసి మహిళలుంటే ఒక్కస్థానంలో కూడా అవకాశం కల్పించకుండా మొండిచెయ్యి చూపారని ఆవేదన వ్యక్తపరిచారు. బిసి మంత్రి ఈటల రాజేందర్ స్థానంలో ఇప్పటికే క్యాబినెట్‌లో 8మంది రెడ్డిలుంటే ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన మహేందర్‌రెడ్డికి మంత్రి పదవిచ్చి రాష్ట్ర క్యాబినెటంతా రెడ్డి, రావులమయం చేశారని ఆరోపించారు. బిసిలకు, బిసి మహిళలకు న్యాయం చేసిన బిఆర్ఎస్‌పై తిరుగుబాబు బావుటా ఎగురవేయాలని, కాంగ్రెస్, బిజెపిలు బిసిలకు జనాభా ప్రాతిపదికన టిక్కెట్లు కేటాయించాలని జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షుడు టి.విక్రమ్‌గౌడ్, యువజన సంఘం రాష్ట్రాధ్యక్షుడు కె.శ్యామ్ కురుమ, మహిళాసంఘ రాష్ట్ర కార్యదర్శి సమతాయాదవ్, స్వర్ణగౌడ్, మాధవి, శైలజ తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సర్వీసెస్ జీవో 21 సాధన కోసం ఉద్యమిస్తాం: సిఐటియు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 28 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రైవేటీ సెక్యూరిటీ సర్వీసెస్, పరిశ్రమలలో వేలాది మంది ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికులకు సంబంధించి కార్మిక శాఖ జారీ చేసిన సెక్యూరిటీ సర్వీసెస్' కీ జీవో 21 వెంటనే గెజిట్ చేయాలని, ప్రైవేటీ సెక్యూరిటీ గార్డ్స్, అనుబంధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, అలైడ్ వర్కర్స్ యూనియన్స్ (సిఐటియు అనుబంధం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేసింది. అదే విధంగా సెక్యూరిటీ గార్డ్స్, అనుబంధ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, కె.ఈశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్, కమిటీ సభ్యులు యాటల సోమన్న డిమాండ్ చేశారు. జీవో సాధన కోసం సెక్యూరిటీ గార్డ్స్ అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో అపోలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్. దామోదర్, బుద్ధపూర్ణిమా సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.ఆరోగ్యమ్మ, మేడ్చల్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు రామకృష్ణ, నాయకులు హెచ్.శోభ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ రవాణా వ్యవస్థమెరుగుకు బిట్స్ పిలానిలో వర్క్‌షాప్

## ముఖ్య అతిథిగా పాల్గొన్న డిజిపి అంజనీ కుమార్



శివార్లలోని బిట్స్ పిలాని క్యాంపస్‌లో పట్టణ రవాణా మెరుగు పరిచే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో మెట్రో రైల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి తదితరులున్నారు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో మెరుగైన, రక్షణపరంగా పటిష్టంగా వుండే రవాణా వ్యవస్థను రూపొందించే అంశంపై హైద రా బాద్‌లోని బిట్స్ పిలానిలో సోమవారం నాడు ఒక వర్క్ షాప్ జరిగింది. టుటెం పేరిట జరిగిన ఈ వర్క్‌షాప్‌కు డిజిపి అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. మెట్రో రైల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి, సిఐడి చీఫ్ మహేష్ భగవత్ సహా బిట్స్ పిలాని సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్న ఈ వర్క్‌షాప్‌లో డిజిపి మాట్లాడుతూ పట్ట ణ ప్రాంతాలో మెరుగైన, సురక్షితమైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి రావాల్సి న అవసరం వుందని అన్నారు. ఆయా ప్రాంతాల ప్రజల రోజువారి వాడకం కోసం ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, సీనియర్ సిటిజెన్లకు ఇది ఉపయోగకరంగా వుండాలని ఆయన తెలిపారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు దీనికి నిధులు సమకూర్చుతు న్న విషయాన్ని డిజిపి ఉదహరించారు. కొత్త రవాణా వ్యవస్థను వాడే వారు మొదటి, చివరి ట్రిప్పుల విషయంలోనూ సంతృప్తిగా వుండాలని డిజిపి కోరారు. ఇందుకు అం దుబాటులో వున్న టెక్నాలజిని వాడుకోవాలని ఆయన కోరారు. అభివృద్ధిలో ముంబాయి ఐఐటి, ఐఐటి ఖరగ్‌పూర్ అధ్యాపకులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ వర్క్‌షాప్‌లో బిట్స్ పిలాని డైరెక్టర్ ప్రొఫెసర్ సుధీర్, పరిపాలనా విభాగం డీన్ ప్రొఫెసర్ యోగేశ్వరి, ముంబాయి ఐఐటికి చెందిన ప్రొఫెసర్ అవిజిత్ మజి, ఖరగ్‌పూర్ ఐఐటికి చెందిని ప్రశాంత సాహు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్ష, లౌకిక వాదులు ఐక్య ఉద్యమాలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర నాయకుడు: చుక్క రాములు



రాజకీయ శిక్షణ తరగతుల సమావేశంలో మాట్లాడుతున్న చుక్క రాములు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్షవాదులు, లౌకిక వాదులు ఐక్య ఉద్యమాలు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల సమావేశం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అయన శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం మతం పేరుతో మరోసారి అధికారంలోకి రావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. మతాలపై అధిపత్యం చేస్తూ ప్రజల మధ్య చీలికలు తెస్తుందన్నారు. మణిపూర్‌లో మైథిలకు నాగాలకు మధ్య వైరుధ్యం సృష్టించి హింసలను చెలరేపిందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని బొందపెట్టాలన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పోరేట్ శక్తులకు దారదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తూన్న ప్రజా కార్మిక మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో వామపక్షలు, ప్రజాస్వామిక, లౌకికవాదులు ఐక్యంగా పోరాటం చేద్దామన్నారు. మొదటిరోజు శిక్షణ తరగతులకు పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా అంతర్జాతీయ-జాతీయ పరిణా మాలపై సీసీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎం.డి.అబా బ్బస్ క్లాసు బోధించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గోపాలస్వామి, కళావతి, సత్తిరెడ్డి, భాస్కర్, వెంకట్, కృష్ణారెడ్డి, యాదగిరి, రవికుమార్, భాస్కర్, శ్రీనివాసు, ప్రశాంత్, రమణారెడ్డి, రవీందర్, ఎంపిటిసి మంజులత, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.కాగా విద్యుత్ పోరాట అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# రెండు బైకులను ఢీ కొట్టిన కారు భార్యభర్తలు మృతి: ఒకరికి తీవ్రగాయాలు

**నర్సాపూర్, ఆగస్టు 28 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి చెందగా మరోక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం చోటు చేసుకుంది.ఈ సంఘటనకు సంబందించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం...సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం నిజాంపేట గ్రామానికి చెందిన భార్యభర్తలు నవీన్‌కమార్ సుజాత లు బైక్ పై మెదక్ వైపు నుండి నర్సాపూర్ వైపు వస్తున్నారు.ఈ క్రమంలో పెద్దచింతకుంట గ్రామానికి చెందిన కరుణాకర్ కూడ బైక్ పై వస్తున్నాడు. అయితే హైద్రాబాద్ నుంచి మెదక్ వైపు వెళ్తున్నకారు మార్గమధ్యలో షుగర్ ఫ్యాక్టరీ వద్దకు రాగానే కారు రెండు బైకులను ఢీ కొట్టింది.దీంతో బైకుల పై ఉన్న సంగారెడ్డి జిల్లా నిజాజంపేట కు చెందిన భార్య భర్తలు నవీన్‌కుమార్ సుజాతలు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి పెద్దచింతకుంట గ్రామానికి చెందిన కరుణాకర్ కు తీవ్ర గాయాలయ్యాయి.నర్సాపూర్ ప్రభుత్వసు ఆసుపత్రిలో పరీక్షించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో కరుణాకర్ కు మెరుగైన చికిత్సకోసం హైద్రాబాద్ కు తరిలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

# అసెంబ్లీ ఎన్నికల సమాయత్తంపై సిటీ పోలీసు అధికారులతో కొత్వాల్ భేటీ

# సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించాలి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మరో నాలుగు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం బందోబస్తు ఏర్పాట్ల కోసం సిటీ కొత్వాల్ ఆనంద్ నగర పోలీసు అధి కారులతో సోమవారం భేటీ అయ్యారు. ఎసిపి అంతకు పైస్థాయి అధికారులతో జరిగిన ఈ భేటీ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఎన్నికల నాటికి అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా వుండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో సమస్యాత్మక, అతి సమస్మాత్మక ప్రాంతాలను ముం దుగానే గుర్తించాలని, ఈ ప్రాంతాలలో ఆయా ప్రాంతాల అధికారులు పర్యటించి బందోబస్తును పటిష్టంగా వుండేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల వేళ అవ సరమయ్యే ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో పాటు ఇతర పోలీసు బృందాల మొహరింపునకు ముందుగానే సన్నాహాలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. సమస్యాత్మకంగా వుండే పోలింగ్ కేంద్రాలను ఇన్‌స్పెక్టర్లతో పాటు ఎసిపిలు ముందుగానే తనిఖీ చేసి, అక్కడ ఏర్పాట్లు ఎలా వుండాలనే దానిపై అంచనాకు రావాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల సమయంలో హింసాత్మక ఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, గత ఎన్నికల సమయంలో హింసకు పాల్పడిన నేరగాళ్ల వివరాలు సేకరించాలని, దీంతో పాటు నేరగాళ్ళ, రౌడీలపై నిఘా వుంచాలని కమిషనర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో నియమించబడే అధికారులు తమ సమాచర శ్రేణులతో సమన్వయంగా పనిచేయాలని ఆయన కోరారు. ఎన్నికల బందోబస్తు కోసం వచ్చే పారా మిలటరీ బలగాలు, ఇతర ప్రాంతాల పోలీసులకు వసతి సౌకర్యం విషయంలో ముందుగానే తగి న ప్రాంతాలను ఎంపిక చేయాలని ఆయా జోన్ల డిసిపిలకు కమిషనర్ ఆదేశించారు. దీంతో పాటు ఎన్నికల సమయంలో జప్తు చేసే వాటిని భద్ర పరిచేందుకు కూడా త గిన ప్రాంతాలను ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు సిపి విక్రం సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచి అదనపు కొత్వాల్ విశ్వప్రసా ద్, సిసిఎస్ జాయంట్ సిపి గజారావు భూపాల్, పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్, సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాస్ సహా అ న్ని జోన్ల డిసిపిలు పాల్గొన్నారు.



సోమవారం సిటీ పోలీసు అధికారులతో భేటీ అయిన కొత్వాల్ ఆనంద్

# బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెంచే దిశగా కోల్ ఇండియా

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే దిశగా కోల్ ఇండియా ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తోంది. ఇందుకుగాను ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు కొత్త గనుల అభివృద్ధి, పాత గనుల విస్తరణతో సహా వివిధ రకాల మార్గాలను అన్వేషిస్తోంది. ఇప్పటికే దేశంలో తగినంత బొగ్గు నిల్వలు ఉండగా, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వాటికి గిరాకీ పెరిగినా అందుకు తగినట్లుగా సరఫరా చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు కోల్ ఇండియా అధికారులు వెల్లడించారు. కాగా గత ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియా రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని సాధించడం విశేషం. గత సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 186.95 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. జూన్ త్రైమాసికంలో కార్యకలాపాల ఆదాయం 35,983 కోట్ల రూపాయలుగా నమోదైనట్లు కోల్ ఇండియా అధికారులు తెలిపారు.



ఉత్తమ జాతీయ నటుడు అవార్డు సాధించిన అల్లు అర్జున్‌ను సోమవారం అభినందించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

# దిశ కేసులో కీలక పరిణామం

# విఆర్ఎస్ కోరిన విచారణాధికారి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన దిశ హత్యాచార ఘటన, తదనంతరం జరిగిన నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్‌పై విచారణాధికారిగా వున్న నాటి షాద్‌నగర్ ఏసిపి ప్రస్తుతం సైబరాబాద్ సైబర్ క్రైం ఎసిపిగా వున్న సురేంద్ర స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆ య న డిజిపి అంజనీ కుమార్‌కు లేఖ రాశారు. గత కొంత కాలంగా తనను తరచూ బదిలీ చేస్తుండంపై ఆయన అసంతృప్తితో వున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆయన విఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. దీనిపై డిజిపి అంజనీ కుమార్ ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. 2019 డిసెంబర్ నెల లో శివార్లలోని శంషాబాద్ సమీపంలో గల ఓఆర్ఆర్ పక్కన వెటర్నరీ వైద్యురాలైన దిశపై జొల్లు శివ, జొల్లు నవీన్, మహమ్మద్ ఆరిఫ్, చింతకుంట చెన్నకేశవులు అనే నలుగురు నిందితులు హత్యాచారం చేసి ఆమె శవాన్ని లారీలో అక్కడి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో గల చటాన్‌పల్లికి తరలించి రోడ్డు కింది భాగంలో గల బ్రిడ్జి వద్ద కాల్చి వేయడం తెలిసిందే. ఈ ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘాతుకానికి పాల్పడ్డ నలుగురు నిందితులను రెండు రోజుల్లోనే పోలీసులు అరెస్టు చేయడం విదితమే. దీని తరువాత వారం రోజులకు వీరిని జైలు నుంచి విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకుని ఘటనా స్థలికి తరలించే క్రమంలో జరిగిన ఘర్షణ లో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు హతమయ్యారు. ఈ ఘటనపై విచారణాధికారిగా అప్పట్లో షాద్‌నగర్ ఎసిపిగా వున్న సురేంద్రను సర్కారు నియమించింది. దీని తరువాత ఈ కేసు పరిణామాలు వేగంగా మారాయి. నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ బూటకమని మానవ హక్కుల సంఘాలు సుప్రీం కోర్టును ఆశ్రయించడం, దీని పై స్పందించిన సుప్రీం కోర్టు విశ్రాంత జడ్జిచేత విచారణ కమిషన్‌ను నియమించడం జరిగింది. ఈ కమిషన్ రెండేళ్ల పాటు విచారణ చేసి, దీనిపై సుప్రీం కోర్టుకు తన నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో దిశ కేసులో నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ బూటకమని, ఇందుకు కారకులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అందులో వుంది. అయితే కమిషన్ నివేదికను సర్కారు హైకోర్టులో సవాల్ చేయగా దీనిపై విచారణ సాగుతోంది. ఈ క్రమంలో ఈ కేసులో విచారణాధికారిగా వున్న సురేంద్ర వి ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవడం సంచలనం రేపింది.

## తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులకు పిఆర్సీ

### పేస్కేలుపై 30 శాతం వేతనాలు పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు28:** తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులకు పిఆర్సీ అమల్లోకి వచ్చింది. ఈ మేరకు సాంస్కృతిక,యువజన సర్వీసులు,పర్యాటక శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. టిఎస్ఎస్ ఉద్యోగుల పీఆర్సీకి ఆర్థిక శాఖ మూడు నెలల క్రితమే క్లీయరెన్స్ ఇచ్చింది. దీనికి సిఎం కెసిఆర్ ఆమోదం తెలపడంతో తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. పిఆర్సీ 2020 ప్రకారం టిఎస్ఎస్ ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. పెరగనున్న పిఆర్సీ 2021 జూన్ 1వ తేదీ నుంచి వర్తించనుంది. తెలంగాణ సాంస్కృతిక సారథిలో మొత్తం 583 మంది ఉద్యోగులు ఉన్నారు. ప్రస్తుతం పే స్కేలు మీద 30శాతం పిఆర్సీని అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల ప్రస్తుత పేస్కేలు రూ.24,514 ఉండగా, నూతన పిఆర్సీ ప్రకారంజీతభత్యాలు ఒక్కొక్కరికీరూ,7,300 మేర పెరగనున్నాయి.

## ముధ్ఖేడ్-మేడ్చల్..- మహబూబ్‌నగర్-డోన్ డబ్లింగ్ రైలు మార్గానికి..

## రూ.4,686.09 కోట్లు మంజూరు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28 ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో ప్రజల సరుకు రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలోని ముధ్ఖేడ్-మెడ్చేల్-మహబూబ్ నగర్-డోన్‌ల మధ్య చేపట్టనున్న డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు రైల్వే బోర్డు రూ.4,686.09 కోట్లరూపాయలను మంజూరు చేసింది. తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్ల సంఖ్య ఏటా పెరుగుతున్నందున ఈ మార్గాలలో 417.88 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు పనులను చేపట్టేందుకు సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి రూ.3,242.34 కోట్ల రూపాయలు, సిగ్నల్, టెలికాం విభాగానికి రూ.607.46 కోట్లరూపాయలు, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగానికిగాను రూ.836.29 కోట్ల రూపాయలు వెరసి మొత్తం 417.88 కిలోమీటర్లు డబ్లింగ్ రైలు మార్గం పనులకై మొత్తం రూ.4,686.09 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ రైల్వే బోర్డు గతిశక్తి సివిల్-1 సంచాలకులు దీపక్ సింగ్ ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు తెలిపారు.

## ఎన్నికల డబ్బు కోసమే కెసిఆర్ ప్రభుత్వం బియ్యం అమ్ముకుంటామని కేంద్రానికి లేఖ రాసింది

### బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్

**హైదరాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త:** ఎన్నికల్లో డబ్బు కోసమే కెసిఆర్ ప్రభుత్వం బియ్యం అమ్ముకుంటామని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నిధుల కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం బియ్యం అమ్మకానికి పెట్టి, కస్టమ్స్ మిల్లర్ల నోట్లో మట్టి కొట్టే పనిచేశారన్నారు. పెద్దపెద్ద కార్పోరేట్ కంపెనీలకు కిలో రూ.4,5 రూపాయలకు తక్కువకి అమ్మాలని సిఎం కెసిఆర్ డిసైడ్ అయ్యారన్నారు. ఈ బియ్యం అమ్మకం ద్వారా రూ.4000కోట్ల రూపాయల కమిషన్ దండుకోవాలని కెసిఆర్ ప్లాన్‌చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎంఆర్ కోసం ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని వేలం వేసేందుకు రూ.1000కోట్ల రూపాయల టర్నోవర్ ఉండాలని, రూ100కోట్ల రూపాయల లాభం ఉండాలన్న నిబంధన పెట్టిందన్నారు. మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వేలం వేయాలని నిర్ణయించిందన్నారు. అయితే టెండర్‌లో పాల్గొనేందుకు పౌరసరఫరాల శాఖ నిర్ణయించిన విధివిధానాలతో రైస్ మిల్లర్లకు అన్యాయం చేస్తున్నారన్నారు. టెండర్ల ద్వారా తమ మిల్లు సామర్థ్యం మేరకు ధాన్యం దక్కించుకుందామన్న మధ్యతరగతి మిల్లర్లకు అసలు అందులో పాల్గొనే అవకాశం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో రైస్ మిల్లర్లకు బియ్యం ఆక్షన్‌లో కొనలేదన్నారు. వడ్ల అమ్మకాన్ని నిర్వహించి వేలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.4000కోట్ల రూపాయల అవినీతి పాల్పడుతుందన్నారు. ఈ అవినీతి సొమ్ముతో 100 నియోజకవర్గాల్లో సుమారు రూ.40కోట్ల రూపాయలు ఖర్చు చేసి వచ్చే ఎన్నికల్లో గెలవాలని కెసిఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రి కెటిఆర్ డైరక్షన్‌లో బ్లాక్ మార్కెట్ దందాను పెంచుకోవడానికి కుట్ర చేస్తున్నారన్నారు. మరోసారి కెసిఆర్ గెలిస్తే వ్యవసాయం బంద్ పెట్టుకోవాల్సిందేనని, అందుకే మన రైస్ మిల్లర్లను, వ్యవసాయాన్ని, రైతులను కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా.ప్రకాష్‌రెడ్డి, అధికారప్రతినిధులు ఎన్‌వి సుభాష్, సంగప్పలు పాల్గొన్నారు.

## బిజెపి ఐటి, సోషల్ మీడియా టీంను నియమించిన కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త:** ఐటి, సోషల్ మీడియా బలోపేతానికి ప్రత్యేక టీంను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి నియమించారు. కీలక నేతలుగా ఎంపి ధర్మపురి అరవింద్, మాజీ ఎంపి బూరనర్సయ్య, శ్రీరామ్, కిషోర్‌రెడ్డి, జి.యోగానంద్‌ను నియమించారు.

**ఐటి విభాగంలో...** ఐటి టీంలో కన్వీనర్‌గా ప్రకాష్ బాబు, జాయింట్ కన్వీనర్లుగా రాహుల్ నేతికర్, సందీప్ మిశ్రలు నియమించారు. సభ్యులుగా రామకృష్ణ, సైద్ అనిశెట్టి, సాయినాథ్‌రెడ్డి, రాజశేఖర్, రాంప్రసాద్, విష్ణువర్ధన్‌రెడ్డిలు నియమాకం అయ్యారు.

**సోషల్ మీడియా టీంలో....** సోషల్ మీడియాలో టీంలో కన్వీనర్‌గా సుమిరాన్ కొమ్మరాజు, జాయింట్ కన్వీనర్ మాయునాత్, సాగర్‌గౌడ్, గిరీష్ దరమోని, సభ్యులుగా రాకేష్, ప్రఫుల్, సందీప్‌ఠాకూర్, నిరంజన్‌గౌడ్, సాయిమెట్‌పల్లి, శషాంక్ శర్మలు నియమితులయ్యారు.

**డాటా సెల్...** డాటా సెల్ సెంటర్‌టీంలో కన్వీనర్‌గా భరత్‌రెడ్డి, రాజశేఖర్, అయోధ్యరామ్, తరుణ్‌సింగ్, అనిల్, అజయ్‌కుమార్ అశ్విన్‌చంద్రలను నియమించారు. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ప్రకటన విడుదల చేశారు.

## దేవుళ్లకు పవిత్రాల సమర్పణ



**తిరుమల, ఆగస్టు 28, ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి జరిపించే పవిత్రోత్సవాల్లో రెండవరోజు సోమవారం ఆలయంలోని మూలవిరాట్‌తోబాటు ఉత్సవమూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, విమానవేంకటేశ్వర్లుకు, ధ్వజస్తంభానికి, ఇతర ఉప ఆలయాల్లోని దేవుళ్ళకు పవిత్రాలు సమర్పించారు. శాస్త్రోక్తంగా జరిపించిన ఈ వేదోక్తంలో సంపంగిప్రాకారంలో వేడుకగా ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరిజలం తదితర సుగంధద్రవ్యాలతో స్నపనతిరుమంజనం విశేషంగా జరిపించారు. సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు ఉయదేవేరులతో కలసి మలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

# నడకమార్గంలో మరోచిరుత 'బందీ'!

### వారంరోజులు శ్రమించిన అటవీశాఖ

**తిరుమల,ఆగస్టు 28ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండకు చేరుకునే కాలినడకమార్గాల్లో భక్తులను భయపెట్టి, అదనుచూసి భక్తులపై దాడిచేసి చంపి భక్షిస్తున్న చిరుతపులులను పట్టివేయడానికి చేపట్టిన ఆపరేషన్ చిరుత కొనసాగుతోంది. అలిపిరి కాలినడక మార్గంలో 7వమైలు సమీపంలోని అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న ఐదు చిరుతల్లో ఆదివారంరాత్రి ఒక చిరుతను బంధించారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన ట్రాఫ్ సిసి కెమెరాలద్వారా చిరుత కదలికలను గమనిస్తూ బోన్లు ఉంచారు. వారంరోజులుగా ఓ చిరుత బోను వరకు రావడం, తిరిగి వెనుదిరగడం జరుగుతోంది. బోనులో చిక్కాల్సిన చిరుత తప్పించుకుంటుండటంతో అటవీ అధికారులు మరింతగా గట్టి చర్యలు తీసుకున్నారు. ట్రాఫ్ కెమెరాల ద్వారా ఒక చిరుత 7వమైలు నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు సంచరిస్తుండటంతో 7వమైలు వద్ద బోనును అన్ని విధాలుగా అమర్చారు. ఈ బోనులోకి రాకుండా తప్పించుకుంటున్న చిరుతను ఎట్టకేలకు ఆదివారం రాత్రి బంధించారు. దీంతో ఇప్పటివరకు నడకమార్గంలో 4చిరుతలను బంధించి ఎస్వీ జూకు తరలించారు. ఈ చిరుత పట్టుబడటంతో నడకదారిలో భక్తులు ప్రశాంతంగా,పూర్తి భద్రత నడుమ తిరుమలకు రావచ్చని అటవీశాఖ అధికారులు సూచించారు. చిరుత పట్టుబడిన ప్రాంతాన్ని సిపిఎఫ్ నాగేశ్వరరావు, టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాసులు సందర్శించారు. భక్తులకు పూర్తి భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు.



# ఇసి ఎదుటకు దొంగ ఓట్ల పంచాయితీ



న్యూఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

## విపక్షాల ఓట్లు యధేచ్ఛగా తొలగింపు

### ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘాని ఫిర్యాదు చేసిన చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అసాధారణమైన పరిస్థితుల దృష్ట్యా భారత ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసేందుకు తీవ్ర పరిస్థితులను అంచనా వేయటానికి స్వయంగా సందర్శించాల్సిన అవసరం ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రం ఎన్నికల పనుల్లో నిమగ్నమైన పరిపాలనా యంత్రాంగమంతా అధికార పార్టీ కబంధ హస్తాల్లో చిక్కుకుందన్నారు.అతిపెద్ద ప్రజాస్వామ్యం యొక్క ఎన్నికల ప్రక్రియ సమగ్రతను రక్షించే స్వతంత్ర రాజ్యాంగ సంస్థగా ప్రజల హక్కులను కాపాడేందుకు ఇసిఐ తక్షణ చర్యలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం రాష్ట్రంలో ఓటర్ల తొలగింపు, ఇస్టానుసారంగా మార్పులు జరిగాయంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేశారు. ఈమేరక లేఖ రాశారు.1950 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం ఎపిలో నిష్పక్షపాత ఎన్నికల నిర్వహరణకు ఇసిఐ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే ప్రక్రియలో ఢిల్లీకి రావటం జరిగిందన్నారు. 45 ఏళ్లుగా రాజకీయంగా దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషిచేశామన్నారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో వింత సమస్య, విచిత్ర మైన సమస్య ఏర్పడిందన్నారు. ఎపుడూ కూడ ఒక పార్టీ ఓట్లను తీసేసే ఆలోచన ఇంతవరకు చరిత్రలో ఎవరికీ రాలేదన్నారు. అలాంటిది ఓటర్లను తీసేసిన సందర్భంగా సాక్ష్యాధారాలతో సహా ఇప్పటికే చాలా సార్లు పోరాడామని అన్నారు. చాలా దారుణమైన కార్యక్రమాలు చేశారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగున్నర సంవత్సరాలుగా చూస్తే నాలుగైదు ఎన్నికలు జరిగాయన్నారు. ఒకటి పార్లమెంట్ బైఎలక్షన్‌లో బోగస్ కార్డులను ముద్రించారని వాటిని మీడియా ఎదుట చూపించారు. బోగస్ ఎపిక్ కార్డులను ముద్రించారని ఎక్కడా కూడ నెంబరు కూడ లేకుండా ఇష్టానుసారంగా ప్రింట్ చేశారన్నారు. ఎక్కడికక్కడ ఓట్లేస్తే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని వీటిని ఎస్టాబ్లిష్ చేసిన తర్వాత కూడ చర్యలు తీసుకోలేకపోయారన్నారు. ఎన్నికల కమిషన్ యాక్షన్‌కు ఇన్‌ష్యియేట్‌చేసినా రాష్ట్రప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్వీర్యం చేసే పరిస్థితికి వచ్చారన్నారు. దీనిపై తాము కోర్టుకు కూడ వెళ్లటం జరిగిందన్నారు. మరోకటి స్థానిక సంస్థల ఎన్నికల విషయానికొస్తే.. 80శాతం నయానోభయానో, బెదిరించి ఏకగ్రీవం చేసుకున్నారని అన్నారు. మరోవైపు నామినేషన్ వేయనీయకుండా చేయటానికి ఎన్నిప్రయత్నాలు చేయాలో అన్నీ చేసి, ఒకవేళ నామినేషన్ వేస్తే బెదిరించి, భయపెట్టి మళ్లా తీసుకెళ్లి విత్‌డ్రా చేయించారన్నారు. దీనికి పోలీసు వ్యవస్థ అదేమాదిరిగా రౌడీయిజం, అధికార వ్యవస్థ మొత్తం వీరికి సహకరించిందన్నారు. సాక్షాత్తూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాకే రక్షణ లేదనే పరిస్థితికొచ్చారన్నారు. ఆ పరిస్థితులను వీళ్ల ఇష్టప్రకారం చేసేలా వచ్చారన్నారు. మొన్న గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాల్లో మూడు చోట్ల ఎన్నికలు జరిగాయని, ఆ మూడు ఎన్నికల్లో డాక్యుమెంట్స్‌లో డిగ్రీ సర్టిఫికెట్లును ఫోర్జరీ చేసిన దొంగ ఓట్లు వేయించే పరిస్థితికి వచ్చారన్నారు. వాటన్నింటినీ సాక్ష్యాధారాలతో చెప్పామని, ఆ మూడుఎన్నికల్లో మేమే గెలిచామన్నారు. వారు ఎన్ని తప్పుడు పనిచేసినా చివరికి ప్రజలకు నిర్ణయిస్తారన్నారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలన్నింటినీ కూడ నిర్వీర్యం చేసే పద్ధతి పెట్టుకున్నారని అన్నారు. కార్యకర్తలు బయటికి వస్తే కేసులు పెట్టటం, సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెడితే కేసులు పెట్టటం, ఎవరైనాగానీ తనకు అన్యాయం జరుగుతూ ఉంది అని అంటే ఇళ్లమీద పడిపోవటం. డాక్టర్ సుధాకర్ ఉదంతమే ఒక ఉదాహరణ అన్నారు. ఆయన ఒక మాస్క్ ఇవ్వాలని అడిగారని, అదీ కోవిడ్ టైంలో అనిచెప్పారు. మమ్మల్నే అడిగేంత ధైర్యమా అంటూ ఆయన్ని పిచ్చివాడిగా ముద్రవేసి వేధించి వేధించి చంపేశారని అన్నారు. ఇలాంటివి కొన్ని వందల సంఘటనలు జరిగాయన్నారు. అడ్మినిస్ట్రేషన్ అంతా భయభ్రాంతులను చేసే పనిగా ఉందన్నారు. ఎవరైనా మాట్లాడితే వారిని విఆర్‌లో పెట్టటం, ఎవరైనా ఎదురుతిరిగితే ఎసిబి దాడులు చేయించటం చూస్తున్నామన్నారు. ఈ విధంగా ఒక ఎన్జీఓ నాయకుడిని కూడ పాత కేసులు పెట్టి జైల్లో పెట్టేయటం చేస్తున్నారని అన్నారు. దీంతో ఒకవిధంగా భయభ్రాంతులకు గురై ఎవ్వరూ మాట్లాడలేని పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. ఇటీవల ఇరిగేషన్‌కు సంబంధించి పర్యటనలో తనపై చాలా కేసులు పెట్టారన్నారు. నా 45 ఏళ్ల రాజకీయజీవితంలో నాపై ఎవరూ కేసులు పెట్టలేదన్నారు. రౌడీయిజం నాకు తెలియదన్నారు. ముఠానాయకులను అణచివేశాను గానీ ఇలాంటి చెత్తపనులను నేనెప్పుడూ చేయలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తే జరిగిన అవినీతిని ప్రజలకు చెబుతూ ఉంటే నాపై దాడిచేసి నాపైనే 307 కేసులు పెట్టారన్నారు. అంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం అయిపోతుందో అందరూ అర్థం చేసుకోవాలన్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల కమిషన్‌కు సంబంధించి ఎన్నో సంవత్సరాలుగా టెస్ట్ మెథర్డ్స్‌తో అందరూ ముందుకు పోతున్నారని, టీచర్లను ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్స్‌గా, బిఎల్‌ఓలుగా నియామకం చేస్తుంటారని, కానీ ఇవాళ వీళ్లు చేసే పనిచూస్తుంటే కొత్తగా ఈ ప్రభుత్వ హయాంలో పంచాయతీ సెక్రటరీలు, వీటన్నింటిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. విశాఖలో 40వేల ఓట్లను తీసేశారని అన్నారు. మచిలీపట్నంలో 5వేల పైచిలుకు ఓట్లను తీసేశారన్నారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించినా పట్టించుకోలేదన్నారు. 15లక్షల మంది దొంగ ఓట్లు చేర్చటం, ఉండేవాళ్లని తీసేయటం, వాటన్నింటినీ ఒక సిడి రూపంలో తీసుకొచ్చి సాక్ష్యాధారాలతో మాట్లాడుతున్నానని అన్నారు. కనిగిరిలో కూడ ఇష్టానుసారంగా దొంగ ఓట్లను చేర్చారన్నారు. అదేవిధంగా ఓటర్ల డేటాను వలంటీర్లు తీసుకుని ప్రైవేటు వ్యక్తులకు పంపుతున్నారన్నారు. వీటన్నింటినీ సాక్ష్యాధారాలతో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. ఎన్నికలకు ముందే అన్నీ సరిచేయాలని, ఎపిలో ఓట్ల అక్రమాలను సరిదిద్దాలని కోరారు. ఓటర్ల వ్యక్తిగత డేటా వలంటీర్లకు ఎందుకు?అని అన్నారు. ఓటర్ల వ్యక్తిగత డేటాను ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారని, ఎపిలో జరుగుతున్న ఓట్ల అక్రమాలు దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. ఎన్నికల కమిషన్ ఆధికారులు ఎపికి వచ్చి పరిశీలించి, పూర్తిస్థాయిలో కమిటీ వేసి ఎపిలో ఓట్ల అక్రమాలపై దర్యాప్తు చేయాలని కోరారు.



న్యూఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్సీ ఎంపీ విజయసాయి

# నకిలీ ఓట్ల పోటీలో చంద్రబాబుదే పైచేయి

## కేంద్ర ఎనికల సంఘానికి ఫిర్యాదుచేసిన వైఎస్సార్సీ బృందం

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఒలింపిక్స్‌లో దొంగ ఓట్ల పోటీ పెడితే చంద్రబాబు కచ్చితంగా విజయం సాధిస్తారని వైఎస్సార్సీ పార్ల మెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన అధికార పార్టీ ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీలో కేంద్ర ఎన్ని కల సంఘంను కలిసారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీ హయాం నుంచి ఆ పార్టీ ఆధ్వ ర్యంలో సాగుతున్న దొంగ ఓట్లచేర్పింపు తంతుపై ఫిర్యాదు చేసారు.అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ ఆధార్ కార్డుకు ఓటర్ కార్డు లింక్ చేస్తున్నారనేదే చంద్రబాబు బాధ అని ఆరోపించారు.ఒక వ్యక్తికి ఒక దగ్గరే ఓటు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఓటు విషయంలో పారదర్శకంగా ఉండాలనేదే వైకాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.చం ద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు తమ ఓట్లను ఎలా తొలిగించారో, అలాగే మోసపూరిత ఓట్లను ఎలా ఎన్‌రోల్ చేసారో కేంద్ర ఎన్నికల సంఘానికి చెప్పామన్నారు.2015 నుండి చంద్రబాబు దొంగ ఓట్లును చేర్చారన్నారు. ఇసి రూల్స్‌ను తుంగలో తొక్కారన్నారు.ఇంటి నెంబర్లు,పేర్లను టిడిపి హయంలో ఎలా మేనేజ్ చేసారో చెప్పామన్నారు. సేవా మిత్ర, మైటిడిపి యాప్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ఈసీకి ఇచ్చామనా న్నరు.ఓటర్ ప్రొఫైలింగ్‌కు పాల్పడ్డారన్నారు.ఇది నేరపూరిత చర్య అన్నారు.టిడిపి అభ్యంతరకర సమాచారాన్ని సేకరిస్తోందన్నారు. ఓటరు నుంచి పొలిటికల్ ప్రిఫరెన్స్,పార్టీ ఛాయిస్ అడుగుతున్నారన్నారు.

ఇది ఎందుకో చెప్పాలన్నారు. ఎవరైనా ఓటర్ క్యాస్ట్ గురించి అడుగుతారా?అని ప్రశ్నించారు.ఈ విషయాలన్నింటిని ఇసి దృష్టికి తీసుకు వెళ్లామన్నారు.ఈ విషయాలను టిడిపి అనుకూల మాధ్యమాలు తెలుసుకోవాలన్నారు.చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు భారీ స్థాయిలో ఓట్ల అవకతవకలకు పాల్పడి దొంగ ఓట్లతో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కుట్ర చేసారు..ఇప్పుడు మేము అవకతవకలకు పాల్పడుతున్నామని ఆయన అంటుంటే దొంగే దొంగ అన్న చందాన ఉందన్నారు. ఎలక్షన్ కమిషన్ చేసిన ఫిర్యాదులో 2014 నుంచి నమోదైన దొంగ ఓట్లుపై విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు.2014-19 వరక బాబు పెద్ద ఎత్తున దొంగ ఓట్లు చేర్పించారని, ఆ లెక్క సంగతి తేల్చాలని డిమాండ్ చేస్తూనే దొంగ ఓట్ల ఏరివేత బాధ్యత పూర్తిగా ఇసిదేనన్నారు.వెంటనే ఓటరు కార్డులను ఆధార్‌కార్డుతో లింక్ చేయాలన్నారు. ఒకరికి ఒక్క ఓటు మాత్రమే ఉండాలన్నారు. రాబోయే ఎన్నికలు స్వేచ్ఛగా ,పారదర్శకతో జరిపించాలని ఇసిని కోరినట్లు స్పష్టం చేసారు.ఈ దఫా అత్యంత పారదర్శకతతో ఓట్లు నమోదు జరిగిందని 2019లో 3,98,34776 ఓట్లు ఉంటే ఇప్పుడు 3,97,96,678 ఓట్లు ఉన్నాయన్నారు.ఏపీలో ఎక్కడా దొంగ ఓట్ల నమోదు జరగలేదన్నారు.నిజమైన ఓట్లు ఉండాలన్నదే తమ ఉద్దేశమన్నారు.

# దళపతి విజయ్ తనయుడు జానన్ సంజయ్ విజయ్ దర్శకుడిగా

ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్, స్టార్ హీరోలు, దర్శకులతోపాటు యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ వరుస సినిమాలను రూపొందిస్తోంది.. డిఫరెంట్ సినిమాలను అందించాలనుకునే యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంలో సుభాస్కరన్ ఎపుడు ముందుంటారు.. ఈ క్రమంలో లైకా ప్రొడక్షన్స్ సంస్థ కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జానన్ సంజయ్ విజయ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ కొత్త సినిమాను చేయబోతున్నట్టు అధికారిక ప్రకటన



చేసింది.. ఈసందర్భంగా లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ మాట్లాడుతూ సరికొత్త ఆలోచనలతో ఉన్న యంగ్ టాలెంటెడ్ పర్సన్స్, ఎపుడూ గేమ్ చేంజర్స్‌గా ఉంటారని తమ సంస్థ నమ్ముతుందన్నారు.. మా బ్యానర్‌లో నెక్స్ట్ ప్రాజెక్టును జాసన్ సంజయ్ విజయ్ డైరెక్టు చేయబోతున్నారనే విషయాన్ని తెలియజేయటానికి సంతోషంగా ఉందన్నారు. తను చెప్పిన యూనిక్ పాయింట్ నచ్చిందన్నారు. అలాగే సంజయ్ లండన్‌లోని స్క్రీన్ రైటింగ్‌లో బిఎ హానర్స్ పూర్తిచేశారన్నారు. అలాగే టొరంటోలో ఫిల్మ్‌స్కూల్‌లో ఫిల్మ్ ప్రొడక్షన్ డిప్లొమో ను కంప్లీట్ చేశారన్నారు. తను మా టీంకు స్క్రిప్ట్ వివరించినపుడు మాకెంతో సంతృప్తికరంగా ఉందనానరు. తనకు సినిమా నిర్మాణంపై పూర్తి అవగాహన ఉందన్నారు.ప్రతిఫిల్మ్ మేకర్‌కు ఇది ఉండాల్సి న లక్షణం అన్నారు. జాసన్ సంజయ్ విజయ్ మాట్లాడుతూ, లైకా ప్రొడక్షన్స్ వంటి అగ్రనిర్మాణ సంస్థలో నేడు తొలిసినిమా చేయనుండటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. కొత్త టాలెంట్ ఉన్నఫిల్మ్ మేకర్స్ ఎంకేజ్ చేసే ఓ కేంద్రంగా ఈనిర్మాణ సంస్థ ఉందన్నారు. నా స్క్రిప్టు వీరికి నచ్చటం ఎంతో సంతోషాన్ని కల్గించే విషయం అన్నారు. ప్రముఖ స్టార్స్, సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేయబోతున్నారని తెలిపారు. ఇంత మంచి అవకాశం ఇచ్చిన సుభాస్కరన్ గారికి థాంక్స్ అన్నారు.

# నారా రోహిత్ 'ప్రతినిధి-2'

హీరో నారా రోహిత్ పొలిటికల్ థ్రిల్లర్ 'ప్రతినిధి 2' గ్రాండ్‌గా కమ్‌బ్యాక్ ఇస్తున్నారు.. వానర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. సక్సెస్ ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ ప్రతినిధి సిరీస్ నుంచి రెండో ఫ్రాంచైజీగా వస్తోంది. సోమవారం ఈచిత్రం షూటింగ్ హైదరాబాద్‌లోప్రారంభమైంది.. హీరో నారా రోహిత్




పై కీలక సన్నివేశాలన చిత్రీకరిస్తున్నారు. ప్రతినిధి2 కోసం బిగ్ స్పాన్ ఉన్న కథను ఎంచుకున్నారు నారా రోహిత్.. ఈసినిమా ఫస్ట్‌లుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది.. కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీతోట, కొండకళ్ల రాజేందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం వచ్చేఏడాది జనవరి25న రిపబ్లిక్‌డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'తిరగబడరసామీ' టీజర్ రిలీజ్

యంగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా ప్రముఖ దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం తిరగబడరసామీ... సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇదివరకు విడుదలచేసిన ఈసినిమా ఫస్ట్‌లుక్ పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేసింది.. సోమవారంస్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు ఈచిత్రం టీజర్‌ను లాంచ్ చేశారు.. హీరో రాజ్‌తరుణ్ ఇందులో వైలెన్స్‌కు వ్యతిరేకంగా ఉండే అమాయకమైన కుర్రాడు పాత్రలో కన్పించనున్నారు. అయితే అతను ప్రేమించే అమ్మాయికి వైలెన్స్ అంటే ఇష్టం.. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. వీరిద్దరూ బాలకృష్ణ అభిమానులే..పరిస్థితులు అతని ట్రాక్ మార్చటానికి, హింసాత్మక మార్గాన్ని తీసుకోవాలని ప్రేరేపిస్తాయి.. దర్శకుడు



అన్నివర్గాలప్రేక్షకులన ఆకట్టుకునే కథను ఎంచుకున్నారు.. అందమైనప్రేమకథతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్స్, ఫన్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి.. హీరోయిన్‌గా నటించిన మాల్వీ మల్హోత్రా అందంగా కన్పించిది.. తనుకొన్ని స్టంట్స్ కూడ చేసింది. మకరంద్ దేశ్‌పాండే విలన్ పాత్రలో కన్పించటం ఆసక్తికరం.. మన్నారా చోప్రా కీలకపాత్రలో నటించింది. జెబి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. టీజర్ లాంచ్‌లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు మాట్లాడారు. టీజర్‌ను చూస్తుంటే ఫుల్‌మాస్ సినిమాగా అన్పిస్తోందన్నారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో హీరో రాజ్‌తరుణ్, ఎఎస్ రవికుమార్ చౌదరి, నిర్మాత మల్కాపురం శివకుమార్, మన్నారా చోప్రా, బెక్కం వేణుగోపాల్, దర్శకుడు సముద్ర, తాగుబోతు రమేష్ తదితరులు మాట్లాడారు.

# ఈ బర్త్‌డే నాకెంతో స్పెషల్: విశాల్

టాలీవుడ్, కోలీవుడన ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానం దక్కించుకున్న హీరో విశాల్..మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన త్వరలోనే 'మార్క్ ఆంటోని ' అనే చిత్రంతో సందడిచేయబోతున్నారు.. ఈసందర్భంగా ఆయన రాబోతున్న తన కొత్త సినిమా గురించి సంగతులను ప్రత్యేకంగా ప్రస్తావించారు.. ఈ బర్త్‌డే నాకెంతో స్పెషల్ అని అన్నారు. ఎందుకంటే రానున్న సెప్టెంబర్ 15న మార్క్ ఆంటోని అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నానని అన్నారు. ఇప్పటి వరకు నేనెన్నో వైవిధ్యమైన పాత్రలు,సినిమాల్లో నటించానని, ఆడియెన్స్



నన్ను ఎప్పటికీ ఆదరిస్తూనే వచ్చారన్నారు. వారు అందించిన ఆదరాభిమానాలతోనే నేను ఈ స్థాయికి వచ్చానన్నారు. నాపై ఇంత అభిమానం చూపిస్తున్న ప్రేక్షకులకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. మార్క్ అంటోని విషయానికొస్తే.. నా కెరీర్‌లో ఇదెంతో ముఖ్యమైన సినిమా అన్నారు. పీరియాడిక్ మూవీ అని తెలిపారు. ఇందులో రెండు విభిన్నమైన పాత్రల్లో నటించానని అన్నారు. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ సినిమాలో ఉంటాయన్నారు. తప్పకుండా ఆడియెన్స్‌కు ఓ డిఫరెంట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను మార్క్‌అంటోని మూవీఇస్తుందన్నారు.




# 'రాక్షస కావ్యం' విలన్స్ అంథెమ్

నవీన్న బేతిగంటి, అన్వేష్ మైఖేల్,పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం రాక్షస కావ్యం.. ఈ చిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్ , పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్లలో దాముర్రెడ్డి,శింగనమల కల్యాణి నిర్మిస్తున్నారు. నవీన్‌రెడ్డి వసుంధర దేవి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తు న్నారు.. ఈచిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొంది స్తున్నారు. సోమవారం ఈసినిమా నుంచి విలన్స అంథెమ్‌ను రిలీజ్ చేశారు.. కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించిన ఈ ప్రమోషనల్ సాంగ్‌కు ఆర్‌ఆర్ ధ్రువన్ ట్యూన్ కంపోజ్ చేశారు.. ముగ్గురు టాప్ సింగర్స్ రాహుల్ సిప్లిగంజ్, రామ్ మిర్యాల, మంగ్లీ ఈ పాటను పాడారు.



మనుషుల వ్యక్తిత్వాలను ప్రశ్నిస్తూ అర్థవంతమైన లిరిక్స్‌తో సాగుతుంది.. విలన్స్ గురించి ప్రత్యేకంగా ఈ పాటను డిజైన్ చేయటం విశేషం. మైథా లజీని నేటి సామాజిక పరిస్థితులను అన్వయించి తెరకెక్కించిన ఒక కొత్త తరహా సినిమాగా రాక్షస రాజ్యం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. త్వరలో ఈసినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్‌చేయనున్నారు.

# 'టైగర్ నాగేశ్వరరావు' నూపుర్ సనన్ ఫస్ట్‌లుక్

ఇటీవల గ్లింప్స్ విడుదలైన తర్వాత ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం టైగర్ నాగేశ్వరారవు.. బజ్ మరింతగా పెరిగింది.. మాస్ మహారాజా రవితేజ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వర రావు. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం టైగర్ దండయాత్ర అనే టీజర్ వైరల్‌గా మారింది.. వరుసగా పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్స్ ది కశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 చిత్రాలను రూపొందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన నూపుర్ సనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సోమవారం ఈ చిత్రం



నుంచి నూపుర్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. రైలు విండో సీట్లో కూర్చున్న నూపుర్ తన లవర్‌ను కలుసుకోవటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు ఫస్ట్‌లుక్‌లో కన్పిస్తోంది.. ఈఫొటో చాలా బ్యూటిఫుల్‌గా ఉంది.. టాలీవుడ్ నటి కృతిసనన్ చెల్లెలు నుపుర్ సనన్ అన్న సంగతి తెలిసిందే.. ఈ చిత్రంలో గాయత్రి భరద్వాజ్ మరో హీరోయిన్. రవితేజ కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిం చిన చిత్రమిది.. కథకు యూనివర్సల్ అప్పీల్ ఉన్నందున మేకర్స్ దీన్ని పాన్‌ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.. దసరా కానుకగా ఈచిత్రాన్ని అక్టోబర్ 20న విడుదల చేస్తున్నారు.

# లెజెండ్‌తో తెరపై నా మొదటి పెర్ఫామెన్స్

## మెగాస్టార్‌కు యువహీరో తేజసజ్జ కృతజ్ఞతలు



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 25ఏళ్లు పూర్తిచేసుకున్న మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ 'చూడాలని ఉంది' మేకర్స్‌కు యువ హీరో తేజ సజ్జ కృతజ్ఞతలు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ మూవీ చూడాలని ఉంది. మూవీ. .అశ్వనీ దత్ నిర్మించారు. ఈసినిమా బాక్సాఫీసువద్ద రికార్డులు సృష్టించింది.. ఈచిత్రంతోనే బాలనటుడిగా ప్రవేశించిన హీరో తేజ సజ్జ ఈసినిమా విడుదలైన నేటితో 25ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు గుణశేఖర్, నిర్మాతకు కృతజ్ఞతలు తెలుపుతూ తేజసజ్జ ఓ ప్రకటన చేశారు. 25ఏళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున, ఏమి జరుగుతుందనే అవగాహన లేకుండా పరిశ్రమలో అడుగుపెట్టాను. నా జీవితం మారిపోయింది.. ఎంతో దయకలిగిన లెజెండ్‌తో తెరపై నా మొదటి పెర్ఫామెన్స్ మొదలైంది.. ఇపుడు హనుమాన్ కోసం ఎదురుచూస్తున్నాను. ఇదంతా కలలా అన్పి స్తోంది.. ఈ కల మీ అందరివలనే జీవం పోసుకుంది.. మీరంతా నా కుటుంబం.. ఈ రోజు నేను ఈస్థాయిలో ఉండటానికి కారణం మీ ప్రేమ, ఆదరణ..' అంటూ పేర్కొన్నారు.

# 'రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి'

తన్విక అండ్ మొక్షిక క్రియేషన్స్ పతాకంపై నూతన తారాగణం రవితేజ నున్న హీరోగా, నేహ జురెల్ హీరోయిన్‌గా రూపొందుతున్నచిత్రం రాజుగారి అమ్మాయి- నాయుడు గారి అబ్బాయి'.. సత్యరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి రామిశెట్టి సుబ్బారావు, ముత్యాల రామదాసు నిర్మాతలు.. యువప్రతిభావంతులు కలిసి రూపొందిస్తున్నారు.. ఈచిత్రం నుంచి యువత ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐలవ్‌యు ..లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈపాట



మధురమైన సంగీతం, చక్కటి సాహిత్యంతో హృదయాలను ఆకర్షిస్తోంది.. రెహమాన్ రచించిన ఈచిత్ర గీతాన్ని యాజిన్‌నిజర్, నూతన్ మోహన్ ఆలపించారు. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి తనయుడు రోషన్ సాలూరి సంగీతం అందించారు.. హీరోహీరోయిన్లపై చిత్రీకరించిన ఈ సాంగ్ యువతరం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా ఈచిత్రం ఈ తరం సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతి నిస్తుందని మేకర్స్ తెలిపారు. టీజర్ ఈచిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. త్వరలో ట్రైలర్ విడుదల కానుంది..అతిత్వరలో ఈచిత్రం ప్రేక్షకులకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# మాగిన అరటి మంచిది!



అరటిపండ్లంటే ఇష్టమున్నా.. వాటికి కొద్దిగా మచ్చ వచ్చినా, మిగల పండినా తినకుండా పక్కన పెట్టేస్తాం. కానీ వీటిలో చాలా ఆరోగ్యప్రయోజనాలు ఉన్నాయట. అవేంటో తెలుసుకుందాం..

- కండరాల నొప్పులను తగ్గించడంలో మాగిన అరటిపండు చాలా సహాయపడుతుంది. దీనిలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
- బాగాపండిన అరటిపండుని తినడం వల్ల గ్యాస్ట్రిక్, ఛాతిలో మంట తగ్గుతాయి. దీనిలోని యాంటాసిడ్‌లు పేగు పొరకు హాని కలిగించే యాసిడ్ల నుంచి రక్షణ కల్పిస్తాయి.
- అరటిపండులోని పోషకాలు ఒంటికి తగినంత, తక్షణ శక్తిని అందించి ఉల్లాసంగా ఉండేలా చేస్తాయి.
- ఎక్కువగా పండిన అరటిపండ్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలోని పొటాషియం, మెగ్నీషియం రక్తంలోని చెడు కొవ్వులను తగ్గించి రక్తప్రసరణను మెరుగు పరిచి రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.
- వీటిలో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి నిండైన ఆరోగ్యాన్ని అందిస్తాయి. ❑

# పదివేల లీటర్ల తల్లిపాలను దానమిచ్చి రికార్డు ..



తల్లిపాలు శిశువుల్లో ఎన్నో అనారోగ్యాల్ని దూరం చేస్తాయి. నెలలు నిండకుండా పుట్టిన చిన్నారులు ఆరోగ్యంగా బరువు పెరగడానికి, ఇతర ఇన్ఫెక్షన్లు వారిపై దాడి చేయకుండా ఇవి రక్షణ కల్పిస్తాయి. అయితే ఇలాంటి అమృత ధారలు కొంతమంది తల్లుల్లో పాపాయికి సరిపడా ఉత్పత్తి కావు. మరికొందరిలో తల్లిపాల ఉత్పత్తి అసలే ఉండదు. అలా తల్లిపాలకు నోచుకోని ఎంతోమంది నవజాత శిశువుల ఆకలి తీర్చుతోంది అమెరికన్ మామ్ ఎలిసాబెత్ యాండర్సన్. గత తొమ్మిదేళ్లుగా పది వేల లీటర్లకు పైగా తల్లిపాలను దానం చేసి ఎందరో చిన్నారుల కడుపునింపింది. తనలోని ఈ సేవా గుణమే తాజాగా ఆమెకు 'గిన్నిస్ రికార్డు'ను తెచ్చిపెట్టింది. ప్రత్యేకించి 2015-18 మధ్య 'ఎక్కువ మొత్తంలో తల్లిపాలు దానం చేసిన మహిళ'గా ఎలిసా ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ మూడేళ్ల వ్యవధిలో 1599.68 లీటర్ల చనుబాలతో ఎంతోమంది పసి పిల్లల ఆకలి తీర్చింది ఎలిసా. మహా అయితే బిడ్డ పుట్టాక ఒకట్రెండేళ్ల వరకు చనుబాలు ఉత్పత్తవుతాయి. అలా ఇది. ఎలిసా ఏళ్లకేళ్లు లీటర్ల కొద్దీ తలిపాలను ఎలా దానం చేయగలుగుతోంది? తెలుసుకోవాలంటే ఆమె కథ తెలుసుకుందాం…

ఎలిసాబెత్‌ది అమెరికా బరెగాన్ నగరంలోని అలోహ అనే ప్రాంతం. ప్రస్తుతం 35 ఏళ్ల వయసున్న ఆమె ముగ్గురు పిల్లల తల్లి. సాధారణంగా పిల్లలు పుట్టాక చనుబాల ఉత్పత్తి మొదలవుతుంది. కానీ గర్భం ధరించిన కొన్ని వారాల తర్వాత నుంచే తనలో పాల ఉత్పత్తి మొదలైందనిచెబుతోందామె.

**ఆ బిడ్డ ఆకలి చూడలేక… !** తనలో ఉన్న అధిక పాల ఉత్పత్తిని సమాజం కోసం వినియోగించాలని నిర్ణయించుకున్న ఎలిసా.. తన మొదటి బిడ్డ పుట్టాక వారానికే ఇంటి బయట ఓ ఫ్రీజర్ ఏర్పాటుచేసి.. అందులో పాలు నిల్వ చేయడం మొదలుపెట్టింది. ఆపై తనలో పాల ఉత్పత్తి పెరిగే కొద్దీ ఫ్రీజర్ల సంఖ్యను పెంచుతూ పోయానంటోందామె. 'ఓసారి నా భర్తతో కలిసి ప్యూర్టోరికో వెళ్లా. వారం రోజుల పాటు అక్కడే ఉన్నాం. ఈ క్రమంలోనే ఓ మూడు నెలల నవజాత శిశువు తల్లిపాలు సరపడా అందక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకునా న్న. ఆరా తీస్తే ప్రసవ సమయంలో తలెత్తిన సమస్యల కారణంగా ఆబిడ్డ తల్లి చనిపోయినట్లు తెలిసి నా మనసు తరుక్కుపోయింది. ఇక అప్పట్నుంచి ఆ చిన్నారి తండ్రి డబ్బు ఖర్చుపెట్టి మరీ.. తల్లిపాలు కొనుగోలు చేస్తున్న విషయం తెలిసింది. దాంతో నేను అక్కడున్న వారం రోజులు ఆ చిన్నారికి ఉచితంగా పాలు అందించా. తిరిగొచ్చాక కూడా దాదాపు ఏడాది పాటు ఆ చిన్నారికి నిత్యం పాలు పంపించేలా ఏర్పాటు చేసుకున్నా. నాలో ఉన్న అరుదైన సమస్యే.. నెలలు నిండకుండా జన్మించిన ఇలాంటి ఎంతోమంది చిన్నారుల ఆకలి తీర్చేవరంగా పరిణమిస్తుందని నేను ఊహించలేదు. నిజంగా ఇదో మధురానుభూతి! అంటోంది ఎలిసా.

**సేవకు 'గిన్నిస్' రికార్డు !…..** తన వక్షోజాల్లో ఉత్పత్తవుతోన్న పాలు సేకరించడానికి బ్రెస్ట్ పంప్స్ ఉపయోగిస్తోన్న ఈ సూపర్ మామ్. వీటి సేకరణ, నిల్వ, ఆయా చిన్నారులకుతాజాగా అందేలా చూసే విషయాల్లో తగిన పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాల్ని పాటిస్తున్నానని చెబుతోంది. ఇలా తొమ్మిదేళ్లుగా పది వేల లీటర్లకు పైగా తల్లిపాలను దానం చేసిన ఆమె.. 2015-18 వరకు 1599.68 లీటర్ల చనుబాలతో ఎందరో చిన్నారుల కడుపు నింపింది. తనలోని ఈ సేవా గుణమే తాజాగా ఆమెకు 'గిన్నిస్ రికార్డు'ను తెచ్చిపెట్టింది. ఈ మూడేళ్ల వ్యవధిలో' ఎక్కువ మొత్తంలో తలిపాలు దానం చేసిన మహిళ'గా ఎలిసాబెత్‌కు గిన్నిస్ రికార్డు దక్కింది.

'పాల సేకరణ, వీటిని చిన్నారులకు అందించే విషయంలో మావారు, నా పిల్లలు ఇతర కుటుంబ సభ్యులు ఎంతగానో సహకరిస్తున్నారు. ఆకలితో ఉన్న చిన్నారులకు పాలు అందేలా చూడడం సాటి తల్లిగా నా బాధ్యత. ఈ క్రమంలోనే గిన్నిస్ రికార్డు దక్కడం సంతోషంగా ఉంది. అయితే ఈ సమాజంలో తల్లి పాల పంపిణీ సర్వసాధారణమైతే మరింత ఆనంద పడతా. అంటోన్న ఎలిసా.. బహిరంగ ప్రదేశాల్లో సైతం తన పిల్లలకు పాలిస్తూ ఎంతోమంది అమ్మల్ని ఈ దిశగా ప్రోత్సహిస్తోంది కూడా.





**మెనోపాజ్ రాకముందే….** ప్రస్తుతం ఎలిసాబెత్ మూడో బిడ్డ వయసు ఐదు నెలలు. ఇలా ఓవైపు తన ముగ్గురు చిన్నారుల ఆలనా పాలన చూస్తూనే.. మరోవైపు పాల సేకరణ నిర్విరామంగా కొనసాగిస్తోందీ అమెరికన్ మామ్. ఈ క్రమంలో కార్లో ప్రయాణించేటప్పుడు, పిల్లల్ని స్కూల్ నుంచి తీసుకొచ్చేటప్పుడు, భోజనం చేసేటప్పుడు, ఇంటి పనుల్లో నిమగ్నమైనప్పుడూ.. పాలు సేకరిస్తున్నానంటోందామె. నాకున్న హైపర్‌లాక్టేషన్ సిండ్రోమ్ వల్ల కొన్నిసార్లు డీహైడ్రేషన్, పోషకాహార లేమి.. తదితర సమస్యలూ ఎదురవుతుంటాయి. ఒక్కోసారి ఆస్పత్రుల్లోనూ చేరాల్సి వస్తుంటుంది. ఇలాంటప్పుడూ పాలు సేకరించడం ఆగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నా. అలాగే చనుబాల ద్వారా పిల్లలకు పోషకాలన్నీ అందేలా నిపుణుల సలహా మేరకు ఆరోగ్యకరమైన ఆహార నియమాలు కూడా పాటిస్తున్నా. అయితే జీవితాంతం నేను ఇలా చనుబాలు దానం చేయలను. ప్రస్తుతం 35 ఏళ్లున్న నేను మరో ఐదు నుంచి పదేళ్లపాటు దీన్ని కొనసాగించగలుగుతానేమో.. ఇక ఆ తర్వాత మెనోపాజ్ దశలోకి ప్రవేశిస్తే..తల్లిపాల ఉత్పత్తి పూర్తిగా ఆగిపోతుంది. అందుకే ఆ సమయం రాకముందే బ్రెస్ట్‌ఫీడింగ్, బహిరంగ ప్రదేశాల్లో పాలివ్వడం, చనుబాలు దానమివ్వడం.. వంటి అంశాల పైన పలువురిలోనూ అవగాహన పెంపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా అంటూ తన మంచి మనసును చాటుకుంటోంది మాతృమూర్తి. ❑

# వంట నూనెను తగ్గిద్దాం..

వంటకానికి మంచి రుచి కావాలంటే గిన్నెలో ఆయిల్ పడాల్సిందే. అయితే నూనెను ఎలా పడితే అలా నీళ్లలా వాడితే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మనం వినియోగించే అన్ని రకాల నూనెల్లోనూ ఎసెన్షియల్ ఫ్యాట్స్ ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వుల శాతం పెరిగిపో తుంది. ఇవి ధమనుల్లోని రక్త ప్రవా హానికి అడ్డుపడతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్, గుండెపోటు, బ్రెస్ట్, ఒవేరియన్ క్యాన్సర్, డయాబె టిస్, హైపర్‌టెన్షన్, ఊబకాయం, కీళ్ల నొప్పులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.

**నూనెను తగ్గిద్దామిలా ..** ◆ వేపుళ్ల బదులు తాలింపు, బేకింగ్, గ్రిల్లింగ్, స్టీమింగ్‌కు ప్రాధాన్యమివ్వండి. దీంతో ఎ,డి,కె-విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి.

◆ ఫ్రైడ్ స్నాక్స్‌కి బదులు రోస్ట్ చేసిన, లేదా స్టీమ్ చేసిన స్నాక్స్‌ను తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది.



◆ నూనెలు కాస్త తక్కువగా వాడేవారు. వంటలో పొరపాటున కాస్త ఎక్కువైతే తినడానికి ఇబ్బంది పడతారు. ఇలాంటప్పుడు నూనెను కొలత ప్రకారం వాడుకోవడమే అందుకు సరైన పరిష్కారం. ఇందులో భాగంగా డైరెక్ట్‌గా బాటిల్‌లో నుంచి నూనెను పోసే బదులు టీస్పూన్ లాంటి వాటితో ఆయిల్ వేయండి. అప్పుడు ఎంత నూనె వాడుతున్నారో మీకు తెలుస్తుంది.

◆ ఎల్లప్పుడూ ఒకే నూనెనుకాకుండా కాంబినేషన్ ఆయిల్స్‌ను వాడితే మంచిది. సన్‌ఫ్లవర్, రైస్ బ్రాన్, నువ్వులు, వేరుశెనగ, కొబ్బరి నూనెల్లో ఉండే మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, పాలీ అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ మన బాడీకి చాలా అవసరం. మన శరీరం వాటిని స్వయంగా తయారుచేసుకోవలేదు. వంట నూనె ద్వారానే అవి శరీరానికి అందుతాయి. అందుకే వేరువేరు నూనెలను కలిపి వాడుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి.

◆ అప్పడాలంటే అందరికీ ఇష్టమే. కానీ ఇవి వేయించాలంటే చాలా నూనె కావాలి. దీని కారణంగా అందులో ఉండే ఆరోగ్య ప్రయోజనాలన్నీ కూడా ఆవిరైపోతాయి. కాబట్టి అప్పడాలని సన్నటి మంటపైన కాల్చుకుంటే ఆయిల్ వాడాల్సిన అవసరమే ఉండదు.

◆ నూనె వినియోగానికి సంబంధించి నెలకు ఎంత వాడుతున్నామో ఒక లెక్క వేసి చూసుకోండి. అప్పుడు మీకు కూడా ఒక అగాహన వస్తుంది. దీన్ని బట్టి అవసరం అనుకుంటే ఈ టిప్స్ ద్వారా నూనె వాడకాన్ని తగ్గించ వచ్చు.

**ఇవి కూడా పాటిం చండి ..** ◆ వంట నూనెను ఎక్కువ సేపు వేడి చేస్తే అందులో ఉండే విటమిన్లు శరీరానికి అందవు. అంతేకాదు. ఏ నూనెనైనా నాలుగుసార్ల కంటే ఎక్కువ మేడిచేసి వాడకూడదు.

◆ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇప్పటికే వాడిన నూనెతో తాజా నూనెను కలపకండి.

◆ నూనెను వేడి చేసినప్పుడు వాటి టెంపరేచర్ కూడా మారుతుంది. ఏ టెంపరేచర్ వద్ద నూనె పొగ రావడం మొదలు పెడుతుందో దానిని 'స్మోకింగ్ పాయింట్' అంటారు. దీనిపై కొంచెమైనా అవగాహన కలిగి ఉండాలి.

◆ ఒకసారి వాడిన నూనెను మరోసారి వాడే ముందు పాత్రలో అడుగున ఉన్న ఆయిల్‌ను వదిలేస్తే మంచిది లేదంటే వడగట్టుకుని వాడాలి.

◆ వంట నూనెపై సూర్యరశ్మి పడకుండా చూడాలి. నేరుగా ఎండ పడడం వల్ల నూనెలో కొన్ని రసాయనిక మార్పులు జరిగే అవకాశం ఉంది

◆ వేపుళ్లకి వాడిన నూనెని మళ్లీ వేయించడానికి ఉపయోగించకండి. ఇందువల్ల శరీరంలోకి ట్యాక్సిన్స్ చేరే ప్రమాదం ఉంది.

◆ వంట నూనె కొనే ముందు అందులో ఉన్న కొవ్వు శాతం చూసి మరీ కొనాలి. వంటకు వాడే నూనెలో 8 నుంచి 10 శాతం శ్యాచురేటెడ్ కొవ్వు ఉండాలి. అంతకన్నా ఎక్కువ ఉంటే ఆరోగ్యానికి ప్రమాదకరం. ❑

**చెలి చిట్కా**

తీపి వంటకాల్లో ఉపయోగించడానికి ఎండు ద్రాక్షలను తరగాలంటే వాటిపై కొద్దిగా బియ్యపు పిండిచల్లండి. కత్తిరించడం సులభమవుతుంది. ❑

# మష్రూమ్స్ ఆమ్లెట్..



**కావలసినవి** : పుట్టగొడుగులు-5 (నచ్చిన షేప్‌లో కట్ చేసుకోవచ్చు. అయితే ముక్కల్ని పలుచగా తరగాలి), గుడ్లు-3, చిన్నటిపాలు-2 టేబుల్ స్పూన్లు, మిరియాపొడి- కొద్దిగా, బటర్-టీ స్పూన్, చీజ్ తురుము-1 టేబుల్ స్పూన్ కంటే ఎక్కువ చీజ్ తురుము-1 టేబుల్ స్పూన్ కంటే ఎక్కువ, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా. కొత్తిమీర తురుము-గార్నిష్‌కి కొద్దిగా.

**తయారీ** : ముందుగా ఒక బౌల్లో గుడ్లు, ఉప్పు, పాలు, మిరియాల పొడి వేసుకుని బాగా కలుపుకోవాలి. అనంతరం పెనంలో రెండు లేదా మూడు టేబుల్ స్పూన్ల నూనె వేసుకుని.. వేడి కాగానే పుట్టగొడుగు ముక్కలు కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి వేసుకుని గరిటెతో తిప్పుతూ వేయించుకోవాలి. ముక్క బాగా మగ్గిన తర్వాత ఒక బౌల్లోకి తీసి పక్కన పెట్టుకుని అదే పెనంలో కొద్దిగా నేనె, బటర్ వేసుకుని, బటర్ కరిగిన తర్వాత ఎగ్స్ మిశ్రమాన్ని ఆమ్లెట్‌లా వేసుకోవాలి. పైన చీజ్ తురుము వేసుకుని.. చిన్న మంట మీద ఉడకనివ్వాలి. అనంతరం పుట్టుగొడుగుల మిశ్రమాన్ని ఆమ్లెట్‌కి మధ్యలో నిలువుగా పరచి.. ఆమ్లెట్‌ని ఇటువైపు నుంచి అటు వైపు నుంచి ఫోల్డ్ చేసుకోవాలి. పైన కొత్తిమీర తురుముతో గార్నిష్ చేసుని సర్వ్ చేసుకుంటే సరి. ❑

# దుస్తులు త్వరగా ఆరాలా?

వర్షకాలం ఎడతెరిపి లేకుండా వానలు పడుతుట్టాయి. దీని కారణంగా మనకు పోగుపడే పనుల్లో దుస్తులొకటి! రోజూ ఉతకలేం. ఉతికినా త్వరగా ఆరవు. ఆరకపోతే వాసన అదనం. మరెలా గంటారా? వీటిని ప్రయత్నించేయండి.

- దుస్తులు ఉతికాక పిండినా కొన్నిసార్లు నీళ్లు కారుతుంటాయి. అలాంటప్పుడు తొందరపడి ఆరేయొద్దు. పూర్తిగా నీరంతా పోయేదాకా బకెట్‌పై అలాగే వేసుంచండి. నీరు కారడం ఆగిన తర్వాత ఆరేస్తే త్వరగా ఎండుతాయి.
- తాడుమీద వేస్తే పెవైపు ఆరడం. తీరగపై వేసినచోట పచ్చిగా ఉండటం మనకు అనుభవమే! ఒకపక్క ఆరి, మరోపక్క తడిగాఉన్నా సూక్ష్మజీవులకు నెలవుగా మారతాయి. కాబట్టి, హ్యాంగర్లకు తగిలించి వాటిని తాడుకు వేలాడదీస్తే ఈ సమస్య ఉండదు. వాటిని వరుసగా ఫ్యాన్ లేదా హీటర్ ఉన్న గదిలో ఉంచినా త్వరగా ఆరతాయి.
- వాషింగ్ మెషిన్‌లో సాధారణంగానే డ్రై అవుతాయి. ఓసారి వాటిని బయటకు తీసి, మళ్లీ డ్రైయర్‌లో వేయండి. తేమ చాలావరకూ తొలగి పోతుంది.

4. హెయిర్ డ్రైయర్ ఉందా? దాంతో ప్రయత్నించి చూడండి. కూల్ సెట్టింగ్స్‌లో ఉంచి, అరచేతి దూరంలో పెట్టి ఆరబెడితే సరి.



అత్యవసరం అనుకున్న డ్రస్‌ను ఇస్త్రీపెట్టెతో రుద్దితే తడి పోతుంది. ఐరన్ కూడా పూర్తవుతుంది. వాతావరణంలోని అధిక తేమ కూడా దుస్తులు త్వరగా ఆరకుండా చేయగలదు. డీహ్యూమిడిఫయర్లని మార్కెట్‌లో దొరుకు తున్నాయి. వాటిని దుస్తులు వేలాడేసిన గదిలో ఉంచినా ఫలితం ఉంటుంది. ❑

# నలభైల్లో పొట్ట పెరుగుతోందా..

అప్పటిదాకా నాజూగ్గా, సన్నబాజి తీగలా ఉన్న నడుము కొలతలు పిల్లలు పుట్టాక, వయసు పెరుగతున్న కొద్దీ మారిపోతుంటాయి. పొట్ట పెరగడం, నడుం చుట్టూ కొవ్వు పేరుకుపోవడంతో అక్కడి చర్మం వేలాడినట్లుగా కనిపిస్తుంటుంది. ఇక మెనోపాజ్ తర్వాత చాలామంది మహిళల్లో ఈ మార్పు కనిపించడం చూస్తుంటాం . దీన్ని మహిళలు జీర్ణించుకోలేరు. తిరిగి పూర్వ స్థితికి రావడానికి ప్రత్యామ్నాయ మార్గాల కోసం అన్వేషిస్తుంటారు. అయితే అందం విషయం కాసేపు పక్కన పెడితే.. ఇలా పెరిగే పొట్ట ఇతర అనారోగ్యాలకూ దారి తీస్తుందంటున్నారు నిపుణులు.

**హార్మోన్ల ప్రభావమే….** హార్మోన్ల ప్రభావం కారణంగా మన శరీరంలో వివిధ మార్పులు చోటుచేసుకుంటాయి. మెనోపాజ్ దశలో పొట్ట పెరగడానికీ ఇవే కారణమంటున్నారు నిపుణులు. ఈ దశలో ఈస్ట్రోజెన్





వంట హార్మోన్లు తక్కువగా ఉత్పత్తవడం వల్ల వాటి స్థాయుల్లో సమతుల్యత లోపిస్తుంది. ఇది పొట్ట చుట్టూ, పొత్తి కడుపు దగ్గర కొవ్వులు పేరుకుపోయేందుకు ప్రేరేపిస్తుంది. కొంతమందిలో శరీర బరువు పెరగకపోయినా ఇలా పొట్ట పెరిగే సరికి అసౌకర్యానికి గురవుతుంటారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. క్రమంగా బరువు పెరిగి శ్వాస సంబంధిత సమస్యలు, గుండె సమస్యలు టైప్-2 మధుమేహం.. వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అందుకే ముందే జాగ్రత్త పడి.. కొన్ని ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు.

**ఈ ఆహారంతో…** ◗ అవిసె గింజలు ఆరోగ్యానికే కాదు.. అధిక బరువు తగ్గించడానికి దోహద చేస్తాయి. వీటిలో ఉండే మోనోఅన్‌శ్యాచురేటెడ్ కొవ్వులే ఇందుకు కారణం. ఇవి శరీరంలో అధిక నీరు చేరకుండా చేయడంతో పాటు ఈస్ట్రోజెన్ స్థాయుల్నీ క్రమబద్ధీకరిస్తాయి.

◗ మన శరీరంలో విడుదలయ్యే కార్టిసాల్ హార్మోన్ ఒత్తిడికి కారణమవుతుంది. ఇదీ పొట్టభాగంలో కొవ్వు పేరుకుపోయేందుకు కారణమవుతుంది. కాబట్టి ఈ హార్మోన్ స్థాయుల్ని తగ్గించడంలో దాల్చిన చెక్క సమర్థంగా పనిచేస్తుంది. సంబంధిత సమస్యల్ని దూరం చేస్తుంది.

◗ సబ్జా గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కదలికల్ని ప్రేరేపించి వివిధ జీర్ణ సంబంధిత సమస్యల్ని దూరం చేస్తుంది. అంతేకాదు. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరుగుతుందని పలు అధ్యయనాలు కూడా రుజువు చేశాయి.

◗ చెడు కొవ్వుల్ని కరిగించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ సమర్థంగా పనిచేస్తుంది. పైగా ఇందులో క్యాలరీలు కూడా తక్కువే కాబట్టి పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించాలంటే ఇది చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఈ ఫలితం పొందాలంటే.. గ్లాసు నీటిలో టేబుల్‌స్పూన్ యాపిల్ సైడర్ వేసుకొని పరగడుపున తీసుకోవాలి.

◗ పప్పులు, కాయధాన్యాల్లో ఫోలికామ్లం, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ 'బి', ఫైబర్, ప్రొటీన్.. వంటి పోషకాలుంటాయి. ఇవి పొట్ట చుట్టూ పేరుకున్న కావ్వుల్ని కరిగించడానికి దోహదం చేస్తాయి. ❑

# మీ విలువ గుర్తిస్తున్నారా ?

ఇల్లు, పిల్లల పని అంతా ఒక్కదాన్నే చూసుకుంటున్నా.. ఆయనకు నేనెప్పుడూ చులకనే ఈ భావన కలుగుతోందా? దాన్ని మౌనంగా భరించొద్దు అంటున్నారు నిపుణులు. అవతలి వారికి విలువ తెలిసేలా చేయమంటున్నారు.

**గృహిణులైతే..** ❖ఎక్కడికైనా అత్యవసరంగా వెళ్లాల్సొస్తే మొదటి ఆలోచన ఏం వస్తుంది? అమ్మో ఆయనకు, పిల్లలకు ఇబ్బంది అవుతుంది. అనే కదా!కంటికి మరీ దగ్గరగా ఏదైనా వస్తువు పెట్టుకొని చూడండి. స్పష్టంగా కనిపించదు. అవునా! ఇంట్లో భార్య తరచూ పక్కనే ఉన్నా మగవారికి అలాంటి భావనే కలుగుతుందట. కాబట్టి.. ఇబ్బంది పడ్డా పర్లేదు. అప్పుడప్పుడూ అయినా ఎక్కడికైనా వెళుతూ ఉండండి. మీకూ మనసుకు ప్రశాంతత, వాళ్లకీ మీరు పడే శ్రమ తెలుస్తుంది.

❖ అనవసర గొడవలు ఎందుకులే' అనో.. నువ్వే సర్దుకోవాలమ్మా అని చెప్పే మాటల ప్రభావమో కానీ.. చాలావరకూ మనసుకు బాధ కలిగినా మౌనంగా భరించేవారే ఎక్కువ. కానీ ఇది మానసిక సమస్యలకు దారి తీయగలదు కాబట్టి. ఆ మాటలు మిమ్మల్ని ఎలా బాధ పెడుతున్నాయో చెప్పేయండి. అవసరమైతే కొద్దిరోజులు వారితో అంటీమట్టనట్టుగా ఉండండి. చాలాసార్లు వాళ్లూ కావాలనే అనకపోయుండొచ్చు. ఆ మాటలు మిమ్మల్ని బాదపెడుతున్నాయనీ తెలియకపోవచ్చు. ఈ చర్యలతో వాళ్లకీ అవగాహన వస్తుంది. తీరు మార్చుకోవడానికీ ఆస్కారం ఉంటుంది.

❖ ఇంటికీ, పిల్లల కోసమంటే క్షణం ఆలోచించడం కానీ.. మనకోసం మనం ఏదైనా కొనుక్కోవాలన్నా.. చేసుకోవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తుంటాం. మిమ్మల్ని మీరే ప్రేమించుకోకపోతే ఎలా? నా వాళ్ల కోసమేగా అంటూ ఒళ్లు హూనం చేసుకోవద్దు. తనకు సంబంధించిన పనులనైనా తనే చేసుకునేలా చూడండి.



**ఎక్కడికీ వెళ్లలేదు..**నేను తప్పు దిక్కులేదు అన్న భావనా చులకనకు కారణం అవొచ్చు. సొంతంగా ఏదైనా చేయగలరా ఆలోచించండి. వీలు కుదుర్చుకొని ఏదైనా నేర్చుకోవడమో, ప్రయత్నించడమో చేయండి. మీకూ కొత్తదనం.. తనపై ఆధారపడాల్సిన అవసరం మీకు లేదన్న విషయమూ అర్థమవుతుంది.❑

# 'అపరా ప్రకృతి'

**భూమిరాపోనలో వాయుః ఖం**
**మనోబుద్ధిరేవ చ!**
**అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతి రష్టధా!!**

ఇది భగవద్గీత ఏడవ అధ్యాయములోని నాలుగవ శ్లోకం.

దీని అర్థం భూమి నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము అని నా ప్రకృతి ఎనిమిది విధములుగా కలదు. దీన్ని 'అపరా ప్రకృతి' అని లేక జడ ప్రకృతి అని అంటారు. ఇదికాక ఈ సంపూర్ణ జగత్తును ధరించునట్టి మరొక ప్రకృతి కలదు అదియే నా జీవరూ 'పరాప్రకృతి' లేక 'చేతన ప్రకృతి' అని తెలిసికో అని శ్రీ కృష్ణుడు తదుపరి శ్లోకంలో అర్జునకు చెబుతాడు. అంటే దేవుడిని ఒక నాణెంగా భావిస్తే దాని ఒక వైను అపరాప్రకృతి, మరొక్కవైపు పురా ప్రకృతి అపరాప్రకృతిలో భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు బుద్ధి, అహంకారము ఉన్నాయి. అవి ఉన్నట్టు అందరూ అంగీకరిస్తారు. అంటే దైవం ఉన్నట్టు అందరూ అంగీకరిస్తున్నట్లే కదా? ఇక రెండవ వైపు దైవం కున్న పరాప్రకృతిని కొందరు అంగీకరింపకపోవచ్చు. అంత మాత్రాన వారు నాస్తికులవుతారా? తమకు తాము నాస్తికులుగా వారు పేర్కొనవచ్చు, కానీ దైవానికి ఉండే రెండు వైపులనూ చూసినవారు వారిని నాస్తికులుగా పేర్కొని, వారిని అవహేళన చేయవచ్చా? దైవానికున్న మరోవైపుని కూడా వారు గ్రహించే విధంగా కృషి చేయాలి భగవద్గీతా సారాన్ని గ్రోలిన వారంతా ప్రతి దాన్ని గుడ్డిగా నమ్మటం కన్నా నాస్తికులుగా ఉండటమే మంచిదంటాడు ప్రపంచ ప్రఖ్యాత హిందూ ప్రబోధకుడు స్వామి వివేకానంద. నాస్తికులపట్ల ఎంతో ఉదారంగా వ్యవహరించి ప్రేమను పంచాడు భగవాన్ సత్యసాయి. దేవుడున్నాడని నమ్మే వారిలో ఎందరో మోసగాళ్ళున్నారు. దేవుడు లేడనే నాస్తికుల్లో ఎందరో పరోపకార పరాయణులున్నారు. హేతువందులు, నాస్తికులు, ఆస్తికలు - ఎవరైతేనేమి? అందరూ భగవంతుని పిల్లలే మేము ఆస్తికులం అంటూ ఇతరులను మోసగిస్తున్న వారిని ఆయన ప్రేమంచడు. మేము నాస్తికులం ఉంటూ పరోపకారం చేస్తున్న వారిని ఆయన శిక్షంచడు. ఎవరి కర్మకు తగిన ఫలం వాడకిస్తాడు.

- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# వరల్డ్ అథ్లెటిక్స్‌లో భారత్ తొలి పసిడి పతకం

**బుడాపెస్ట్, ఆగస్టు 28:** వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో భారత ఆశాకిరణం నీరజ్‌చోప్రా స్వర్ణచరిత్ర సృష్టించాడు. ఈ మెగా ఈవెంట్‌లో దేశానికి తొలి బంగారు పతకాన్ని అందించాడు. పోటీలకు చివరిరోజైన ఆదివారం రాత్రి జరిగిన జావెలిన్‌త్రో ఫైనల్‌లో నీరజ్ రెండు ప్రయత్నంలోనే గరిష్ఠంగా 88.17 మీటర్ల దూరం విసిరి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. తొలి ప్రయత్నం ఫౌల్ అయినా ఏమాత్రం తడబడకుండా మరో భారీ త్రోతో ప్రత్యర్థులకు సవాల్ విసిరాడు. మూడో త్రోలో 86.32 మీ విసిరిన నీరజ్.. నాలుగో ప్రయత్నంలో 84.64 మీ. దూరానికి పడిపోయాడు. 2022లో జరిగిన చాంపియన్‌షిప్స్‌లో రజతం సాధించిన చోప్రా.. ఈసారి మెరుగైన ప్రదర్శనతో గోల్డ్ కొల్లగొట్టాడు. కాగా, ఫైనల్స్‌కు అర్హత సాధించిన మరో ఇద్దరు భారత అథెట్లు కిషోర్‌జనా గరిష్ఠంగా 84.77 మీటర్లు విసిరి ఐదో స్థానంలో, డిపి మను అత్యధికంగా 84.17 మీటర్లు విసిరి ఆరో స్థానంలో నిలిచారు. పాకిస్థాన్ త్రోయర్ అర్షద్ నదీమ్ 87.82 మీటర్లతో రజతం, చెక్ అథ్లెట్ జాకబ్ వాడ్లెజ్ 86.67 మీటర్లతో కాంస్యం దక్కించుకున్నారు. 2005లో లాంగ్‌జంప్‌లో అంజూబాబీ జార్జ్ కంచు పతకం సాధించింది.



**వాహ్‌వా.. పారుల్**

మహిళల 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ ఫైనల్‌లో పారుల్‌చౌదరి జాతీయ రికార్డు టైమింగ్ (9:15.31 సెకన్ల)తో 11వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో ఒలింపిక్ అర్హతటైమింగ్ 9:23.00 సె.టైమింగ్‌తో స్వర్ణంనెగ్గగా.. కెన్యారన్నర్లు బిట్రైస్‌చెప్ కోచ్, పెయిత్ చిరోటిచ్ రజత, కాంస్యాలు సాధించారు. పురుషుల 5000 మీటర్ల రేసులో జాకబ్ ఇంజ్‌బ్రిక్‌స్టన్ (నార్వే) 13.11.30 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం నెగ్గగా.. మహ్మద్ ఖతిర్ (స్పెయిన్), జాకబ్ క్రోప్ (కెన్యా) రజత, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. మహిళల 800 మీటర్లలో కెన్యా రన్నర్‌మేరీ మోరా 1:15.03 సెకన్ల టైమింగ్‌తో పసిడిని సొంతం చేసుకుంది. కీలీ హడ్జింగ్‌సన్ (బ్రిటన్)రజతం, అథింగ్‌ము (అమెరికా) కాంస్యం దక్కించుకున్నారు. పురుషుల 4 ఇంటు 400 రిలేలో సంచలన రీతిలో తొలిసారి ఫైనల్‌కు అర్హత సాధించిన భారత బృందం.. తుది పోరులో తీవ్రంగా నిరాశపరిచింది. మహ్మద్ అనాస్, అమోజ్, అజ్మల్, రాజేశ్ రమేశ్‌ల బృందం 2:59.92 సెకన్ల టైమింగ్‌తో ఐదో స్థానంలో నిలిచింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్‌లు టాప్-3లో నిలిచి పతకాలు సొంతం చేసుకున్నాయి. కాగా, ఈ ప్రపంచ చాంపియన్‌షిప్‌కు చివరి ఈవెంట్ అయిన మహిళల 4ఇంటు400 రిలేలో నెదర్లాండ్స్ స్వర్ణం గెలవంగా, జమైకా, బ్రిటన్ రజత కాంస్యాలు సాధించాయి.

# టెన్నిస్‌లో సత్తా చాటిన శ్రీకాళహస్తి క్రీడాకారులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 28 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి ధార్మికంగానే కాకుండా క్రీడాపరంగా రాణిస్తున్నారు.గతంలో రిపబ్లిక్‌క్లబ్ సారథ్యంలో 35 సంవత్సరాల పాటు జాతీయ అంతర్జాతీయస్థాయిలో టెన్నిస్ పోటీలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆదివారం గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన క్రీడాకారులు తమ సత్తా చాటి పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేసారు.టెన్నిస్‌పోటీల్లో అన్నదమ్ములు విజేతలుగా నిలిచారు.టెన్నిస్ అంటే శ్రీకాళహస్తిలోని రిపబ్లిక్‌క్లబ్ గుర్తుకు వస్తుంది.ప్రతిఏడాది పది రోజుల పాటు ఇక్కడ ఓ సంబరంగా నిర్వహించే వారు. అయితే ప్రస్తుతం ప్రైవేటు టెన్నిస్ అకాడమిలు టెన్నిస్ క్రీడాకారులను తీర్చి దిద్దుతున్నారు.ప్రతి రోజూ వేకువ జాము నుంచి క్రీడాకారులు అకాడమిలో శిక్షణ పొందుతున్నారు. వారికి కోచ్‌లు శిక్షణ ఇస్తున్నారు.

**గుంటూరులో ప్రతిభ కనబరచిన అన్నదమ్ములు**

గుంటూరులో ఆదివారం 12,14,16 సంవత్సరాల లోపు బాలుర పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు శ్రీకాళహస్తి అకాడమి నుంచి హాజరైన విద్యార్థుల్లో అన్నదమ్ములు తమ సత్తా చాటి విజేతలుగా నిలిచి శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను మిక్కిలి ఇనుమడింపజేసారు. గుంటూరులోని ఎన్‌టిఆర్‌స్టేడియంలోని టెన్నిస్ మైదానంలో ఆంధ్ర ప్రదేశ్ ఓపెన్‌టెన్నిస్ పోటీలు నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌లో శ్రీకాళహస్తి నుంచి హాజరైన అన్నదమ్ములు బి.కరుణాకుమార్, బి.జయసాయికుమార్‌లతో పాటు సిహెచ్‌చైతన్యలు పాల్గొన్నారు.ఈ పోటీల్లో 16సంవత్సరాల లోపు పోటీల్లో కరుణకుమార్ ఉత్తమ ప్రతిభ కనబరచి విజేతగా నిలిచాడు. ఆతని తమ్ముడు జయసాయికుమార్ 14 సంవత్సరాల లోపు విభాగంలో తన ప్రతిభతో విజయకేతం ఎగురవేసి అభినందనలు అందుకున్నారు.అలాగే బాలికల విభాగంలో 16 సంవత్సరాల లోపు పోటీల్లో సిహెచ్ చైతన్య రన్నర్‌గా నిలిచారు.శ్రీకాళహస్తికి సమీపంలోని శుకబ్రహ్మాశ్రమం వద్ద క్లాసిక్ టెన్నిస్ అకాడమిలో కోచ్ మునికృష్ణారెడ్డి వద్ద శిక్షణ తీసుకున్నారు. కరుణ్‌కుమార్ స్థానిక విక్రమ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.జయసాయి ప్రభుత్వ బాలుర ఉననత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతుండగా చైతన్య శ్రీరత్నం పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలల్లో సోమవారం సత్కరించారు.వారికి శిక్షణ ఇచ్చిన కోచ్ మునికృష్ణారెడ్డిని కూడా సత్కరించారు.



గుంటూరు ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో విజయం సాధించిన టెన్నిస్ క్రీడాకారులు



## వరల్డ్‌కప్ చెస్‌లో అదరగొట్టిన ప్రజ్ఞానంద

### ఆనంద్ మహీంద్రా బంపర్ ఆఫర్

**హైదరాబాద్, ఆగస్టు 28:** ప్రపంచకప్ చెస్ టోర్నీలో రాణించిన ప్రజ్ఞానందకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా జంపర్ ఆఫర్ ప్రకటించారు.అతడి తల్లిదండ్రులకు ఎలక్ట్రిక్ కారును బహుమతిగా ఇస్తానని తెలిపారు. పిల్లలకు చెస్‌పై ఆసక్తి పెంచేలా పేరెంట్స్ అందరూ ప్రోత్సహించాలని.. విద్యుత్ వాహనాల మాదిరిగానే ఇది కూడా పిల్లల భవిష్యత్‌కు మంచి పెట్టుబడి అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఆనంద్ మహీంద్రా సైతం ప్రజ్ఞానందను కొనియాడారు. అతడికి ఈ ఓటమి ఓ గుణపాఠం మాత్రమే అని తెలిపారు. తన దృష్టిలో ప్రజ్ఞానంద రన్నరప్ కాదని.. అతడు భవిష్యత్‌లో సాధించే గోల్డ్‌మెడల్, మరిన్ని విజయాలకు ఫైనల్‌లో ఎదురైన ఓటమి కావాల్సిన గుణపాఠాన్ని నేర్పుతుందని ఆయన అన్నారు.

# క్రీడా మాంత్రికుడు 'ధ్యాన్‌చంద్'

## హిట్లర్ ముందు రెపరెపలాడిన మువ్వన్నెల జెండా!

## నేడు జాతీయ క్రీడా దినోత్సవం

**తొట్టంబేడు, ఆగస్టు 28 ప్రభాతవార్త:** భారతదేశ క్రీడా చరిత్రలోనే కాకుండా ప్రపంచ క్రీడాచరిత్రలో నేడు భారతదేశానికి ఒక ప్రత్యేకమైన క్రీడా స్వర్ణయుగం. ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడాపోటీ ఒలింపిక్‌లో భారత దేశ జాతీయపతాకాన్ని ఎగురవేన ఎందరో మహనీయులు క్రీడాస్ఫూర్తి, దేశభక్తి చాటిన వారిలో ముఖ్యులుగా 'మేజర్‌ధ్యాన్‌చంద్'ను చెప్పుకోవచ్చును. భారతజాతీయక్రీడ ఏది అనగానే వెంటనే మనకు గుర్తొచ్చేది 'హాకీ'. అలాగే 'హాకీ క్రీడామాంత్రికుడు' వెరు? అని అడిగిన వెంటనే గుర్తుకు వచ్చే వ్యక్తి 'ధ్యాన్‌చంద్'. వృత్తిపరంగా సిపాయిగా అయినా ప్రవృత్తిరీత్యా మంచి హాకీ క్రీడాకారుడుగా కీర్తికెక్కిన ఆయన అసలుపేరు 'ధ్యాన్‌సింగ్'. అయితే ఆర్మీలో సిపాయిగా పనిచేస్తున్న రోజుల్లో పగటిపూట హాకీ ప్రాక్టీసు చేసేందుకు సమయం దొరికేదికాదు. దానితో రాత్రివేళల్లో ఆయన హాకీని ప్రాక్టీసు చేస్తుండేవాడు. అది చూసిన ఆయన కోచ్ 'బొలెతివారి', బ్రిటీష్ అధికారులు ఆయనకు ముద్దుగా 'ధ్యాన్‌చంద్' అన్నారు. హిందీలో చంద్ అనగా చందమామ అని అర్థం. అలా రాత్రి చంద్ వెన్నెలల్లో ప్రాక్టీసు చేస్తు అతని ఆత్మవిశ్వాసాన్ని చాటుకున్నాడు. మేజర్ ధ్యాన్‌చంద్ 1905వ సంవత్సరం ఆగస్టు 29వ తేదీన రాజపుత్రుల వంశంలో అలహాబాద్‌లో జన్మించాడు. ఇతని తండ్రి సోమేశ్వర్‌దత్‌సింగ్‌లకు ముగ్గురు కుమారుల్లో ధ్యాన్‌చంద్ రెండవకుమారుడు. తండ్రి వృత్తి రీత్యా భారతదేశాన్ని పాలించే బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో సుభేదారునిగా పనిచేసేవాడు. ధ్యాన్‌సింగ్ ప్రాథమిక విద్యను పూర్తిచేసిన తర్వాత కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల వల్ల తన తండ్రి ఆర్మీలో సిపాయిగా చేరమని ప్రోత్సహించాడు. 1922సంవత్సరం ఆర్మీలో సిపాయిగా చేరి 1926సంవత్సరం వరకు ధ్యాన్‌చంద్ తన రేజిమెంట్ తరపున హాకీని ఆడి విశేష ప్రతిభను కనపరచాడు. 1925 జీలంలో జరుగుతన్న పంజాబ్ ఇండియన్ ఇన్‌ఫాన్‌ట్రీ హాకీటోర్నమెంట్‌లో చివరి నాలుగు నిమిషాల్లో ఓడిపోయే పరిస్థితిలో ఉండగా నాలుగునిమిషాల్లో మూడు అద్భుతమైన గోల్స్‌చేశాడు. క్రీడామైదానంలో ఉన్న ప్రేక్షకులు, ప్రత్యర్థులు, అధికారులు ధ్యాన్‌చంద్ అద్భుత ఆటతీరును, క్రీడానైపుణ్యానికి, ఎంతగానో మెచ్చుకుంటూ 'హాకీ క్రీడామాంత్రికుడు'గా పొగిడారు. 1936లో బెర్లిన్ ఒలింపిక్స్‌కు భారతహాకీ టీం కెప్టెన్‌గా తొలిసారిగా హంగేరితో ఆడి భారత్ 4-0గోల్స్, అమెరికాతో 7-0 గోల్స్‌తో, జపాన్‌పై 9-0గోల్స్‌తో సెమీఫైనల్స్‌లో ఫ్రాన్స్‌తో 10-0గోల్స్‌తో ఫైనల్లో జర్మనీలో 8-1గోల్స్‌తో స్వర్ణపతకం సాధించి వరుసగా భారత్ మూడుసార్లు ఒలింపిక్‌లో స్వర్ణం సాధించారు. భారతీయ జెండా విజయగర్వంతో జర్మన్ నియంతహిట్లర్ ముందు రెపరెపలాడింది. జర్మన్ నియంత ఆడాల్ఫ్ హిట్లర్‌తో కూడా రియల్లీయుఆర్ గ్రేట్ ప్లేయర్ మిస్టర్ ధ్యాన్‌చంద్ అని ప్రశంసలు అందుకున్నారు. హిట్లర్ మాజర్మనీ ఆర్మీతో పనిచేయండి మీకు అత్యున్నత పదవి, అధికారం ఇస్తా నీవు మాదేశం తరపున ఆడు మీకు మంచి జీతం అందిస్తాను అంటూ హిట్లర్ స్వయంగా కాఫీకప్పును ధ్యాన్‌చంద్‌చేతికి అందించాడు. దానికి ధ్యాన్‌చంద్ సార్ నాకు నా భారతదేశం తరపున ఆడడం గర్వకారణంగా ఉంటుంది. దయచేసి నన్ను మన్నించండి. అంటూ వినయంగా హిట్లర్ ప్రతిపాదనను తిరస్కరించాడు. దానికి హిట్లర్ నీకు దేశభక్తి చాలా ఎక్కువ అనుకుంటా. అని హిట్లర్ ధ్యాన్‌చంద్‌తో హృదయ పూర్వకంగా అభినందన తెలిపాడు. ఈవిధంగా తన దేశభక్తిని కూడా చాటిన క్రీడాకారుడుగా క్రీడా చరిత్రలో నిలచిపోయాడు. 1956లో ఆర్మీటో మేజర్ హోదాను పొంది అదే సంవత్సంలో విరమణ తర్వాత ధ్యాన్‌చంద్ పాటియాలో హాకీ ఛీఫ్‌కోచ్‌గా పనిచేశాడు. ధ్యాన్‌చంద్ తన 22ఏళ్ల క్రీడాజీవితంలో ప్రపంచంలోనే ఏక్రీడాకారుడు చెయ్యలేనంతగా వెయ్యిగోల్స్ చేసి రికార్డు సృష్టించాడు. భారత ప్రభుత్వం 1956లో పద్మభూషణ్ అవార్డుతో సత్కరించారు. 1979 డిసెంబర్ 3వతేదీన డిల్లీలో మరణించాడు. 19870 డిసెంబర్ 4న తొలి వర్ధంతి సందర్భంగా భారతీయ తపాలాశాఖ ధ్యాన్‌చంద్ స్మృతికి చిహ్నంగా తపాల బిళ్లను విడుదలచేశారు. 1994 ఆగస్టు 29న భారత ప్రభుత్వం ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయక్రీడాదినోత్సవంగా ప్రతి ఆగస్టు 29న జరుపుకోవాలని నిర్ణయించింది. 2002 నుంచి భారతప్రభుత్వం క్రీడాకారులకు ధ్యాన్‌చంద్ క్రీడాఅవార్డులు ప్రధానం చేయడం ప్రారంభించారు. ముఖ్యంగా 2013న భారతప్రభుత్వం పద్మభూషణ్ మేజర్ ధ్యాన్‌చంద్‌కు భారత అత్యున్నత పురస్కారం 'భారతరత్న'కు ఎన్నిక చేయడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది క్రీడాచరిత్రకే ఒక మైలురాయిగా చరిత్రలో నిలచి దేశక్రీడాకారుల ఆత్మవిశ్వాసానికి, దేశభక్తికి, నిరంతరకృషి, పట్టుదల ప్రేరణగా జాతీయ పతాకానికి శిరసు వంచి నమస్కరించాల్సినరోజు కావడం విశేషం. ఈసందర్భంగా క్రీడాకారులందరికీ ప్రభాతవార్త శుభాకాంక్షలు తెలుపుతోంది.





# జన్‌ధన్ యోజనకు తొమ్మిదేళ్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ప్రతి పౌరుడిని బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించడానికి ప్రధాని మోడీ జన్‌ధన్ యోజనను ప్రారంభించింది కేంద్రం ప్రభుత్వం. ఈపథకం ద్వారాజీరో బ్యాలెన్స్ ఖాతా తెరవొచ్చు. తద్వారా కోట్లాది మంది ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందుతున్నారు. పథకం ప్రారంభించి 9 సంవత్సరాలు కావస్తున్నా, ఇప్పటికీ దాని లబ్ధిదారుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈపథకం కింద దేశవ్యాప్తంగా 3.59 కోట్ల మంది కొత్త పిఎంజెడివై ఖాతాలను తెరిచారు. 2023 ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో మొత్తం కోటికిపైగా జన్‌ధన్ ఖాతాలు తెరవబడ్డాయి. అయితే ప్రభుత్వ ఆర్థిక చేరిక కార్యక్రమం అయిన ప్రధాన్ మంత్రి జన్‌ధన్ యోజన (పిఎంజెడివై) కింద బ్యాంకు ఖాతాల సంఖ్య ఆగస్టులో 500 మిలియన్లకు చేరుకుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్కెరటలరీ-ఫైనాన్షియల్ సర్వీసెస్ వివేక్ జోషి తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిఎంజెడివైని ప్రారంభించారు. ఈ పథకం 28 ఆగస్టు 2023 నాటికి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుంది. ఆగస్టు 16 నాటికి మొత్తం పిఎంజెడివై ఖాతాల సంఖ్య 500 మిలియన్లకు చేరిందని, మార్చి 2015 చివరి నాటికి 147.2 మిలియన్ల నుంచి పెరిగాయని జోషి తెలిపారు. మార్చి 2023 చివరి నాటికి పిఎంజెడివై ఖాతాల మొత్తం సంఖ్య 486.5 మిలియన్లకు చేరుకుంది. ఇదిలా ఉండగా, ఈ ఖాతాల్లోని మొత్తం డిపాజిట్లు ఆగస్టు 16న రూ.2.03 లక్షల కోట్లుగా ఉన్నాయి. మార్చి 2015 చివరినాటికి రూ.15,670 కోట్లకు పెరిగాయి. మార్చి 2023 చివరి నాటికి పిఎంజెడివై కింద డిపాజిట్‌లు రూ.1.98లక్షల కోట్లుగా ఉన్నాయని జోషి తెలిపారు. జన్‌ధన్ ఖాతాల్లోని సగటు డిపాజిట్లు ఆగస్టు 16 నాటికి రూ.4,063కి పెరిగాయి.




# రిలయన్స్ బోర్డుకు నీతా అంబానీ రాజీనామా

**ముంబై, ఆగస్టు 28:** జియో వినియోగదారులకు రిలయన్స్ గుడ్‌న్యూస్ అందించింది. సెప్టెంబరు 19న ఎయిర్ ఫైబర్‌ను ప్రారంభించనున్నట్లు ఆ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ అధికారికంగా ప్రకటించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ 46వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా జియో ఎయిర్ ఫైబర్, జియో 5జి గురించి కీలక ప్రకటన చేశారు. జియో ఎయిర్‌ఫైబర్ డివైజ్ సాయంతో వైఫై తరహాలో ఎటువంటి వైర్లు లేకుండా ఇంట్లో 5జి ఇంటర్నెట్, హాట్‌స్పాట్ వినియోగించుకోవచ్చు. ఇందుకోసం ఎయిర్ ఫైబర్ డివైజ్‌ను ఆఫ్, ఆన్ చేస్తే సరిపోతుంది. సులభంగా, వేగంగా ఇంట్లో, ఆఫీసులో గిగాబైట్ స్పీడ్ ఇంటర్నెట్‌ను ఉపయోగించు కోవచ్చు. సాధారణంగా బ్రాండ్‌బ్యాండ్ సేవలు ఫైబర్ ఆప్టికల్ కేబుల్ ద్వారా అందిస్తారు. ఈ సేవలను పొందాలంటే వైర్‌తో పాటు, మోడెమ్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. జియో ఎయిర్‌ఫైబర్ విషయానికొస్తే దీనికి కేబుల్స్‌తో పని లేదు. ఇదో సింగిల్ డివైజ్. దగ్గర్లోని జియోటవర్స్ నుంచి వీటికి సిగ్నల్స్ అందుతాయి. గత యేడాది ఎయిర్ ఫైబర్ గురించి జియో విడియో ప్రజెంటేషన్ ఇచ్చింది. ఇందులో ఇంట్లో జియో ఫైబర్‌తో పిల్లలు వినియోదించే యాప్స్, వెబ్‌సైట్స్‌ను కుటుంబసభ్యులు కంట్రోల్ చేయొచ్చు. సంబంధిత వెబ్‌సైట్లను, యాప్స్‌ను ఎలాంటి టెక్నీషియన్ అవసరం లేకుండా బ్లాక్ చేసే సౌలభ్యం ఉన్నట్లు పేర్కొంది. 5జి నెట్‌వర్క్‌తో 1.5 జిబిపిఎస్ స్పీడ్ పొందవచ్చని తెలిపింది. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్, వాటాదారులను ఉద్దేశించి అంబానీ ప్రసంగించారు. ఈ క్రమంలో ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు నుంచి వైదొలగినట్లు కంపెనీ ఏజిఎంలో వెల్లడించారు. ఇదే సమయంలో వారసులు ఇషా అంబానీ, ఆకాష్ అంబానీ, అనంత్ అంబానీలు కొత్తగా రిలయన్స్ బోర్డులో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లుగా మారినట్లు వెల్లడైంది. హ్యూమన్ రిసోర్సెస్, నామినేషన్, రెమ్యూనరేషన్ కమిటీ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే నీతా అంబానీ ఇకపై రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా కొనసాగనున్నారు. రిలయన్స్ ఫౌండేషన్‌కు మార్గనిర్దేశం చేయడానికి, భారతదేశానికి మరింత గొప్ప ప్రభావాన్ని చూపడానికి తన శక్తియుక్తులు, సమయాన్ని వెచ్చించడానికి ఆమె రిలయన్స్ ఇండస్ట్రీస్ బోర్డు నుంచి రాజీనామా చేయాలనే నిర్ణయాన్ని వారు గౌరవిస్తున్నట్లు కంపెనీ పేర్కొంది.




# 80% క్షీణించిన ఎవర్‌గ్రాండ్

**చైనా, ఆగస్టు 28:** చైనా రియల్ ఎస్టేట్ దిగ్గజం ఎవర్‌గ్రాండ్ షేర్లు సోమవారం ఉదయం హాంకాంగ్ స్టాక్‌మార్కెట్లో భారీగా క్షీణించాయి. ప్రపంచంలోనే అత్యధిక అప్పులున్న రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన ఈ సంస్థ, ఆదివారం మరో 4.5 బిలియన్ డాలర్ల నష్టాన్ని ప్రకటించింది. ఈ యేడాది తొలి ఆరు నెలల్లో గతంతో పోలిస్తే 50శాతం నష్టాలు తగ్గాయని వెల్లడించింది. నగదు పెంచడానికి కంపెనీ డైరెక్టర్లు పలు చర్యలు తీసుకొన్నారని సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆదాయం 44శాతం పెరిగినట్లు వెల్లడించింది. కాకపోతే అదే సమయంలో నగదు నిల్వలు 6.3శాతం పడిపోవడం ఇన్వెస్టర్లను భయపెట్టింది. మరోవైపు దీని ఎలక్ట్రానిక్ వాహన విభాగం కూడా వేరుగా నష్టాలను ప్రకటించింది. ఫలితాల దెబ్బకు సోమవారం ఈ కంపెనీ షేర్లు హాంకాంగ్ స్టాక్ మార్కెట్లో 80శాతం నష్టాలతో ట్రేడింగ్‌ను మొదలు పెట్టాయి. గత మూడేళ్లతో పోలిస్తే తాజాగా ఆ కంపెనీ షేరు విలువలో 99శాతం కోల్పోయినట్లైంది. చైనాలో రియల్ ఎస్టేట్ సంక్షోభానికి ఎవర్‌గ్రాండ్ కేంద్రంగా నిలిచింది. గతేడాది మార్చి నుంచి ఈ కంపెనీ షేర్లను ట్రేడింగ్ నుంచి సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఇటీవలే కంపెనీ షేర్ల ట్రేడింగ్‌కు అనుమతి లభించింది. దీంతో 17 నెలల తర్వాత సోమవారం తిరిగి ట్రేడింగ్‌ను మొదలు పెట్టింది. గత మార్చిలో దీని విలువ 1.65 హాంకాంగ్ డాలర్లు ఉండగా, సోమవారం ట్రేడింగ్‌ను 0.22 డాలర్ల వద్ద మొదలుపెట్టింది. ఆ తర్వాత కొంచెం కోలుకొంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లో కాసేపటికే ఊగిసలాట ధోరణిలోకి జారుకున్నాయి. తర్వాత కొనుగోళ్ల మద్దతుతో కొంత పెరిగి లాభాల్లోకి మళ్లాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 110 పాయింట్లు పెరిగి 64,996 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40 పాయింట్లు పెరిగి 19,306 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టివ, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ జియోఫిన్, నెస్లే ఇండియా, ఐటిసి, టైటాన్ కంపెనీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.62 రూపాయల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 46వ వార్షిక సాధారణ సమావేశ ప్రకటనలు ఇన్వెస్టర్లను ఆకట్టుకోలేకపోయాయి. కంపెనీ షేరు సోమవారం 1.38శాతం క్షీణించి రూ.2,435.95 వద్ద నిలిచింది. మరోవైపు జియో ఫైనాన్షియల్ షేరు విలువ కూడా 0.97 శాతం క్షీణించి 210.20 రూపాయల వద్ద నిలిచింది. రాజస్థాన్‌లో చమురు-గ్యాస్ క్షేత్రాల నుంచి రూ.9,545 కోట్లు అదనంగా చెల్లించాలన్న ప్రభుత్వ డిమాండ్‌పై నడుస్తున్న మధ్యవర్తిత్వ కేసులో వేదాంత గెలిచిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు విలువ 2.01శాతం పెరిగి 238 రూపాయల వద్ద నిలిచింది.



## నెలాఖరు వరకు విమానాల రద్దు పొడిగింపు: గోఫస్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కార్యకలాపాల నిర్వహణలో సమస్యల కారణంగా ఆగస్టు 31 వరకు అన్ని విమాన సర్వీసుల రద్దును పొడిగించినట్లు గోఫస్ట్ విమానయాన సంస్థ వెల్లడించింది. ఈ సంస్థ మే నెలలో స్వచ్ఛందంగా దివాల పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. కార్యకలాపాల నిర్వహణలో సమస్యల కారణంగా గోఫస్ట్ విమానాలను ఆగస్టు 31 వరకు రద్దు చేశాము అని ట్విట్టర్‌లో పేర్కొంది. అంతేకాకుండా సత్వర పరిష్కార ప్రక్రియ, కార్యకలాపాల పునరుద్ధరణ కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే అని వెల్లడించింది. త్వరలోనే బుకింగ్స్ ప్రారంభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేసింది. మరోవైపు గోఫస్ట్‌పై ఐర్లాండ్‌కు చెందిన విమానాల లీజు సంస్థ ఎసిజి ఎయిర్ క్రాఫ్ట్ సంస్థ కోర్టులో తీవ్ర ఆరోపణలు చేసింది. తాము లీజుకు ఇచ్చిన విమానాల్లో విడిభాగాలు కనిపిం చడం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఇప్పటికే గోఫస్ట్‌కు విమానాలు లీజుకు ఇచ్చిన పలు సంస్థలు కోర్టులను ఆశ్రయించాయి. కానీ ఆ సంస్థ దివాల పిటి షన్‌ను స్వీకరించడంతో దాని ఆస్తులను ఫ్రీజ్‌చేశారు. దీంతో దాదాపు 50కిపైగా ఎయిర్ బస్ విమానాల కార్యకలాపాలు నిలిచిపోయాయి. కాకపోతే లీజుదారులు తమ విమానాలను తనిఖీ చేసుకొనే అవకాశంఇచ్చారు. ఈ క్రమంలోనే విమాన విడిభాగాల అదృశ్యం విషయం వెలుగులోకి వచ్చింది. తాజాగా ఎసిజి సంస్థ అదృశ్యమైన విడిభాగాల జాబితాను ఢిల్లీ న్యాయస్థానానికి అందించిందని కూడా ఒక నివేదిక వెల్లడించింది.




# వాణిజ్యం

## కృత్రిమ మేధని నిలువరించలేం: మైక్రోసాఫ్ట్ అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కృత్రిమ మేధ వినియోగంపై అంతర్జాతీయ స్థాయిలో విస్తృత చర్చ జరుగుతున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ అధ్యక్షుడు బ్రాడ్ స్మిత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ శక్తిమంతమైన సాంకేతికతలో వస్తున్న పురోగతిని నిలువరించడం సాధ్యంకాదని చెప్పారు. కృత్రిమ మేధ దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడానికి అంతర్జాతీయ, జాతీయస్థాయిలో నిబంధనలు రూపొందించడం ఒక్కటే మార్గమని సూచించింది. ఈ ప్రక్రియ వీలైనంత వేగంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. పిటిఐకి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ సహా యావత్ ప్రపంచానికి ఏఐ ఎంతో మేలు చేస్తుందని బ్రాండ్ స్మిత్ అన్నారు. అయితే దీన్ని బాధ్యతతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజువారీ కార్యకలాపాలపై ఏఐ వల్ల ఎంతో సానుకూల ప్రభావం ఉంటుందనితెలిపారు. ఇటీవల భారత పార్లమెంట్ ఆమోదం పొందిన 'సమాచార రక్షణ చట్టం' బాగుందని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే దేశంలో వస్తున్న డిజిటల్ మౌలికవసతులూ బాగున్నాయని తెలిపారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ మరిన్ని పెట్టుబడులకు కట్టుబడి ఉందని స్మిత్ ఉద్ఘాటించారు. అలాగే ఉద్యోగుల నియామకాలూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. తమ కంపెనీకి భారత్ అత్యంత ప్రాధాన్య దేశంగా మారిందని తెలిపారు. కేలవం వినియోగదారుల పరంగానేకాకుండా, ప్రతిభగల ఉద్యోగులకూ భారత్ అడ్డాగా మారిందన్నారు. 12నెలల క్రితంతోపోలిస్తే ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌లో భారత్‌కు చెందిన ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వెల్లడించారు. డిజిటల్ సాంకేతికత విషయంలో 2020 తర్వాత భారత్ చూపించిన పురోగతి మరే దేశమూ సాధించలేకపోయిందని స్మిత్ అభిప్రాయపడ్డారు. భారతడిజిటల్ మౌలిక వసతులు పురోగమించడమేకాకుండా ఇతర దేశాలనూ ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పలు దేశాలు భారత్ తరహా డిజిటల్ సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.